ఫిబ్రవరి - 2018 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



# విజయవంతమైన ఫ్యాప్టో ర్యాలీ - ధర్నాలు




రాష్ట్ర కార్యవర్గ సమావేశం



29న ధర్నా నోటీసు ఇస్తున్న ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు



గన్నవరంలో ఎస్‌ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, వై.శ్రీనివాసులురెడ్డి




తూర్పుగోదావరి జిల్లా టీచర్ ఒలింపిక్స్ - 2018



ఆటల పోటీలలో పాల్గొన్న వారిని అభినందిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ



ప్రకాశం జిల్లా ఇంకొల్లులో బాలోత్సవం-2018 సభలో రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు



బాలోత్సవం-2018 కార్యక్రమంలో ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థి, విద్యార్థునులు




తూర్పుగోదావరి జిల్లా చెన్నుపాటి వర్ధంతి సభలో ఏపిజెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వర రావు



నెల్లూరు జిల్లా చేజర్ల (మం) నాగులవెల్లటూరు కాలనీలో అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, యుటిఎఫ్ నాయకులు

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

ఫిబ్రవరి - 2018

సంపుటి- 44 సంచిక : 02



## సంపాదక వర్గం

టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వర రావు ప్రధాన సంపాదకులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

సిహెచ్.శ్రీహరి సంపాదకవర్గ సభ్యులు

కె.నాగమల్లేశ్వరరావు సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| పోరు కెరటం | -05 |
| మాతృభాషను రక్షించుకుందాం... | -06 |
| 2018 బడ్జెట్ | -07 |
| అసర్ రిపోర్టు | -08 |
| సమకాలీనం | -09 |
| నియమనిబంధనలు | -11 |
| రాజ్యాంగ వ్యతిరేక ప్రచారం | -12 |
| ఇదేం ఫ్రెండ్లీ | -13 |
| బాలోత్సవం | -14 |
| ఉపాధ్యాయుల ఆన్‌లైన్ కష్టాలు | -15 |
| నేర్చుకోవడంలో స్వేచ్ఛా స్నేహం | -17 |
| ప్రశ్నోత్తరాలు | -19 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -21 |
| ఉద్యమ వార్తలు | -24 |
| ప్రభుత్వఉత్తర్వులు | -42 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



ఐక్య ఉపాధ్యాయ

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
9494112533
Website: www.aputf.org
E-mail: ikyopadhyaya1975@gmail.com


# పాఠశాలలా? ప్రచార కేంద్రాలా?

భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన పాఠశాలలు నేడు పాలకులకు ప్రచార కేంద్రాలుగా మారటం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రచార సాధకులుగా మార్చబడటం శోచనీయం.

దోమలపై దండయాత్ర, జన్మభూమి ర్యాలీలు, ఏది జరిగినా ప్రభుత్వ పాఠశాలలే వేదికలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ప్రచార కార్యకర్తలు. రాజధాని ప్రాంతంలో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉంది. ఏ నాయకుడు సభలు పెట్టినా దానికి ప్రధాన ప్రేక్షకులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే. ఏ ప్రజాప్రతినిధికి స్వాగతం పలకాలన్నా ఎండలో నిలబడాల్సింది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే.

అశాస్త్రీయ విధానాలు, మూఢ విశ్వాసాలను పెంపొందించే సూర్యనమస్కారాలు తదితర కార్యక్రమాలు పాఠశాలలో చేయాలని ఆదేశిస్తూ రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తున్న వైనం గర్హనీయం. లౌకిక విధానాలను పెంపొందిచవలసిన పాఠశాలలు ప్రభుత్వ తీరుతో మతవిశ్వాసాలకు, మూఢ నమ్మకాలకు కేంద్రంగా మారిపోవడం దారుణం. మార్కుల ఆశ చూపి మరుగుదొడ్ల సర్వే పేరుతో ఉపాధ్యాయులను, విద్యార్ధులను రోడ్లమీదకు తిప్పిన ఘనత కూడా పాలకులదే. పాఠశాలలో నిత్యం ఏదో ఒక బోధనేతర కార్యక్రమం చేయడం, వాటిని అప్‌లోడ్ చేయడం ఇదే ఉపాధ్యాయుల ప్రధానకర్తవ్యంగా మారి పోయింది.

అమ్మకువందనం, బాలికా దినోత్సవం, ఓటర్ల దినోత్సవం, మొక్కలు నాటటం, వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలు నిత్యం హడావిడిగా వుంటున్నాయి. పరీక్షలను సకాలంలో నిర్వహించలేని అధికారులు బోధనేతర కార్యక్రమాలను మాత్రము తంచనుగా జరిపించడంలో సఫలీకృతులయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలకు, బోధనేతర పనులకు పాఠశాలలను వేదికలుగా చేసుకున్న అధికారులు, పాలకులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని, ఫలితాలు రావడం లేదని తెగ వాపోతున్నారు. అదేమంటే విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికే ఈ కార్యక్రమాలన్నీ అని సెలవిస్తున్నారు.

కాని ఈ దేశభక్తి కార్పొరేట్ పాఠశాలలకు అవసరము లేదో, లేక అవి ఇప్పటికే దేశభక్తిలో మునిగి తేలుతున్నాయని భావిస్తున్నారో పాలకులే చెప్పాలి. కార్పొరేట్ పాఠశాలలో ఒక్క బోధనేతర కార్యక్రమం జరిపించే సాహసం చేయగలరా? ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించే పరిస్థితిలో లేరనే ధైర్యం కూడా ఒక కారణం. కార్పొరేట్ జపం చేస్తున్న ప్రభుత్వం పథకం ప్రకారమే ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికగా సర్కారు పాఠశాలలను వినియోగించుకుంటోందనేది సత్యం.

ఉపాధ్యాయులు కూడా ఆలోచించాలి. సర్దుకుపోవటం, మనసులోనే కార్యక్రమాలను నిరసించటం, సంఘ నాయకుల వద్ద ఆక్రోశం వెలిబుచ్చడం సరిపోదు. సంఘాల పిలుపులను అందుకొని పోరాటాలలో పాల్గొనాలి. ప్రజలను, విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య వంతం చేస్తూ ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి. తద్వారా మన పాఠశాలలను కాపాడుకోవాలి.



# జాతీయం అంతర్జాతీయం

### నాశిరకం ప్రాథమిక విద్య!

### నైపుణ్యం లేని యువత!!

ప్రతి సంవత్సరంలాగానే అసర్ రిపోర్టు జనవరి 16న విడుదలైంది. ప్రాథమిక విద్యపై కాకుండా ఈసారి 14-18 మధ్య వయస్కులపై చేసిన సర్వే ఇది. 24 రాష్ట్రాలలోని 26 జిల్లాలలో 28,323మందిని కలిసి ఈ రిపోర్టు తయారుచేశారు. ఈ 14-18 టీనేజి పిల్లలు ఏం చేస్తున్నారు, ఎంత సామర్థ్యాలు కలిగివున్నారు, సామాజిక స్పృహ ఎంత, ఆకాంక్షలు ఏమిటి అనే వైపున పరిశీలన జరిపారు.

వీరిలో 86% పాఠశాలల్లో చదువుకొన్నారు. 6% మాత్రమే డిగ్రీ కోర్సుల్లో చేరివున్నారు. 10వ తరగతిలోపు చదివిన వారు 54%. ఏదో ఒక బ్రతుకుదెరువు సంబంధించిన పనిలో వున్నవారు 42%.

డబ్బు లెక్కించడం, తూనికలు, కొలతలు, కాలాన్ని కొలవడం, చిన్న చిన్న బడ్జెట్‌లో వేసుకోగలగడం, ORS ప్యాకెట్లపై సూచనలు చదివి అర్థం చెప్పడం, డిస్కౌంటు శాతాన్ని లెక్కించగలగడం, బ్యాంకు బకాయిలు లెక్కించగలగడం, మొబైల్ ఫోను వినియోగం, ఇంటర్నెట్ వాడకంవంటి జీవన నైపుణ్యాలపై పరిశీలన చేశారు. స్కూలు వైఫల్యం యువత జీవన నైపుణ్యాలలో ప్రతిఫలిస్తుంది. ప్రాథమిక విద్యలో వెనకబాటుతనం తదనంతర జీవితంలో కొనసాగుతోంది.

పునాది ప్రాథమిక విద్య అయినపుడు ఆ వ్యవస్థను పటిష్టపరిస్తే శక్తివంతమైన యువత తయారవుతుంది. దేశాభివృద్ధికి ఒక చోదక శక్తి అవుతుంది. ఆ వైపున మన పాలకులు ఏమైనా ఆలోచిస్తారా?

### కోటలో చదువులే చావులు

కోట నగరాన్ని రాజస్థాన్ కోచింగ్ రాజధానిగా పిలుస్తారు. భారత దేశంలో ఎక్కువమంది పిల్లలు ఆత్మహత్యలు చేసుకొంటున్న నగరం ఇదే. 2013 నుండి 2017 వరకు 58మంది పిల్లలు ఆత్మహత్య చేసుకొన్నారు. ఆత్మహత్యా ప్రయత్నం చేసుకొన్న వారి సంఖ్య లెక్కే లేదు. ఇంజనీరింగ్, యంబిబిఎస్ తదితర కోచింగ్‌ల కోసం ఏటా లక్షా యాభైవేలనుండి రెండు లక్షలవరకు పిల్లలు ఇక్కడకు వస్తుంటారు.

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ పిల్లల ఆత్మహత్యలపై ఒక సర్వే జరిపి కోట జిల్లా యంత్రాంగానికి రిపోర్టు అందించింది. ఇక్కడ పిల్లలకు రోజు ఎలా గడుస్తోంది? ఏం తింటున్నారు? ఎంత తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు? వీళ్ళను కోట ఎలా ట్రీట్ చేస్తోంది? తదితర అంశాలపై పరిశీలన చేసింది. ఉదయం 5.30 గంటల నుండి రాత్రి 1 గంట వరకు ఒకటే చదువులు. 49% మంది నూన్యతతో వుంటున్నారు, భయపడుతున్నారు. బాధపడుతున్నారు. 32%మంది రోజులో ఎక్కువ సమయం దిగులుగా వుంటున్నారు. 28%మంది తమకు సామర్థ్యం లేదని ఫీలవుతున్నారు. 3వ భాగం ఆడ పిల్లలు తమ ఋతుక్రమకాలపు సమస్యల గురించి చెప్పుకొచ్చారు.

ఈ రిపోర్టు అనేక సూచనలను చేస్తూ తల్లిదండ్రులకు ఇలా చెప్పింది. "మీకు అవకాశం వుంటే ముందు కోటకు వెళ్ళండి. అక్కడ పరిస్థితి తెలుసుకోండి. అప్పుడు మీ బిడ్డను చేర్చాలా, వద్దా నిర్ణయించు కోండి. కోట పిల్లలకు మంచి ప్రదేశం కాదు."

పిల్లల దుర్భర జీవితం కోటలో భరించలేనిదిగా వుంది. కాని విజయవాడలో అలాకాదు అని చెప్పగలమా?

### ఆధార్ డేటా అమిత చౌక!



ఆధార్ వుంటే తప్ప మనిషిగా గుర్తింపు లేదన్నట్లుగా వ్యవహారం సాగుతోంది. ప్రతి అంశానికి ఆధార్‌ను అనుసంధానం చేస్తున్నారు. విద్య, ఆరోగ్యం, బ్యాంకు, టెలిఫోన్, నెట్, వంటగ్యాస్, ప్రభుత్వ సేవల వినియోగం, ఆస్తులు... ఒకటేమిటి ప్రతిదానికీ ఆధార్ తప్పనిసరి.

ప్రతి మనిషి వ్యక్తిగత సమాచారం ఇందులో వుంటుంది. అయితే ఇది గోప్యంగా వుంచబడుతుందా? దా ట్రిబ్యున్ పత్రికా సీనియర్ జర్నలిస్టు ఖైరా అయితే "గోప్యం ఎక్కడుంది"? కేవలం 500 రూపాయలు చెల్లిస్తే కోట్లమంది వ్యక్తిగత సమాచారం పొందవచ్చు"ని సాహసోపేత కథనం రాసింది. దీంతో ఆమెపై కేసు నమోదయింది. అమెరికా విజిల్ బ్లోయర్ స్నోడెన్ "ఆధార్ గోప్యత సురక్షితం కాదని చెప్పిన ఆమెకు అవార్డు ఇచ్చి సరి చేసుకోవాల్సింది పోయి, కేసు నమోదు చేయడమేమిటి"ని ప్రశ్నించారు. ఖైరా బైట పెట్టిన అంశం భారత ఆర్థిక, సామాజిక వ్యవస్థల్లో ప్రకంపనలు పుట్టిస్తోంది.

రాజకీయ వ్యవస్థలను గజగజలాడించిన గొప్ప కథనాలు రాసిన రానా అయూబ్, తీస్తా సెతల్వాద్, చిత్రా సుబ్రమణ్యం, బర్ఖాదత్తా, మాలినీ అయ్యర్ తదితర వీర నారీమణుల కోవలోకి ఖైరా చేరింది.

### పెట్టుబడిదారుల సంత, దావోస్!

జనవరి 23 నుండి వరకు స్విడ్జర్లాండ్, దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థికవేదిక సమావేశాలు మీడియా ద్వారా పెద్దఎత్తున ప్రచారంలోకి వచ్చాయి. ఇదొక అధికారిక నిర్ణయాలు చేసే సమావేశంగానో, పెట్టుబడులు పంచే వేదికగానో భ్రమపడేటట్లు కథనాలు వచ్చాయి. 20 యేళ్ళ తర్వాత భారత ప్రధాన్ని పాల్గొన్నా డంటూ అదేదో గొప్ప అయినట్లు ఆకాశానికెత్తాశాయి.

వాస్తవానికి ఇదొక సంత. ఒక ప్రైవేటు సంస్థ నడిపే వ్యవహారం. పెట్టుబడిదారీ సంస్థల సిఇఓలంతా ఒక దగ్గరచేరి అధిక లాభాలగురించి, యాజ మాన్య పద్ధతుల గురించి, దోపిడి గురించి అభిప్రాయాలు మార్చు కొంటారు. ఇక్కడికెవ్వరికీ ఆహ్వానాలు వుండవు. వ్యక్తి అయితే 13 లక్షలు, సంస్థ అయితే కోటీ 85 లక్షలు అలా ఒక్కోదానికి ఒక్కో రేటు చొప్పున ఎంట్రీఫీజు కట్టి మరీ వెళ్ళాల్సివుంటుంది. ఇవి ప్రైవేటు చర్చావేదికలేగాని విధాన నిర్ణయాలు చేసే వేదికలు కావు.

ఆర్థిక సంక్షోభం ఇంకా ప్రపంచాన్ని చుట్టుముట్టి వున్న దశలో ఏ దేశానికాదేశం తమ ప్రజలనుంచి వస్తున్న అలజడి తప్పించుకొ నేందుకు అమెరికా ఫస్ట్ అని, మేకిన్ ఇండియా అని, వలస వ్యతిరేకత అని ఎక్కడికక్కడ ముక్కలైనట్లు కనిపిస్తోంది. ఈ స్థితి ప్రపంచీకరణకు ఆటంకంగా వుండి తద్వారా ఫైనాన్స్ కాపిటల్ లాభాలు తగ్గిపోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో "ముక్కలైన ప్రపంచంలో ఉమ్మడి భవిష్యత్ నిర్మాణం" అనే నినాదంతో ఇక్కడ వివిధ అంశాలపై 400 చర్చాగోష్టులు జరిగాయి. ఇందులో ప్రజలకు ఒరిగేదేమి లేదు.

# పోరు కెరటం - విఎస్ఆర్‌కు అరుణాంజలి



**అమరజీవి కా॥ వి.సూర్యనారాయణ రాజు 25వ వర్ధంతి – ఆయన రూపుదిద్దిన ఎంప్లాయీస్‌హోమ్ భవన పునర్నిర్మాణం – ప్రారంభం సందర్భంగా....**

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావానికి ముందు ఉమ్మడి ఫెడరేషన్ నాయకత్వంలో తూర్పుగోదావరి జిల్లాలో ఏవిఎస్‌తోపాటు వత్సవాయి సూర్యనారాయణరాజు ఎన్నదగిన పాత్ర నిర్వహించారు. 1964లో అమలాపురం మున్సిపాలిటీలో ఉపాధ్యాయుడుగా చేరిన విఎస్ ఉద్యోగానికి ముందే అభ్యుదయభావాలతో వివిధ ప్రజాసంఘాలకు తోడ్పాటు నందించారు. ఉమ్మడి ఫెడరేషన్ 1968లో చీల్చి ప్రాథమికోపాధ్యా య ఫెడరేషన్ (రిజిష్టర్డు) సంఘాన్ని కొందరు ఏర్పాటు చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో ఈ విచ్చినాన్ని ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారు. తదుపరి 1969–1973 మధ్య ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ నాయకత్వం తీసుకొన్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ధృడంగా నిలబడిన వారు విఎస్ఆర్. తదుపరి ఫెడరేషన్ నాయకత్వం క్రమ శిక్షణా చర్యల నేపథ్యంలో యుటియఫ్ ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించాడు.

ఫెడరేషన్ నాయకత్వం తూర్పుగోదావరి జిల్లా కమిటీని రద్దు చేస్తే జిల్లా ఉద్యమం మొత్తాన్ని యుటియఫ్‌వైపు నిలబెట్టిన ఘనత ఏవిఎస్, విఎస్ఆర్‌లది.

1974 ఆగష్టు 10న ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కాకినాడలోనే రిజిస్ట్రేషన్ కాబడింది. అనంతరం మొదటి రాష్ట్ర మహాసభలు రాజమండ్రిలో జయప్రదంగా నిర్వహించడంలో రాజు కీలకపాత్ర పోషించారు.



**ఐ.వెంకటేశ్వరరావు**
UTF రాష్ట్ర పూర్వ అధ్యక్షులు

మున్సిపల్ ఉపాధ్యాయునిగా ఉద్యమ బాధ్యతలు చేపట్టిన ఆయన ఏవిఎస్ రాష్ట్ర కేంద్రానికి వెళ్ళడంతో తూర్పుగోదావరి జిల్లా రథసారథిగా, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాడు. రాజమండ్రి ప్రథమ మహాసభ తర్వాత తూర్పుగోదావరి లోను రాష్ట్ర వ్యాపితంగా యుటియఫ్‌ను విస్తరించే దానికి వి.సూర్య నారాయణ రాజు ముఖ్యభూమిక పోషించాడు. జిల్లా ఉద్యమాన్ని తనదైన శైలిలో నిర్మించాడు. నడిపించాడు.

సమస్యల పరిష్కారానికి నిరంతర ప్రాతినిధ్యాలు చేశాడు. ప్రాతినిధ్యాలకు స్పందిచని అధికారులు, రాజకీయ పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టడంలోను, ఆ పోరాటాలను మిలిటెన్సీగా నడపడంలోను, సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగించడంలోను దిట్ట వి.సూర్యనారాయణరాజు. సంఘం అంటే, పోరాటాలు అంటే భయపడే వాళ్ళకు సంఘం ద్వారా గొప్ప గుండెధైర్యమిచ్చాడు. పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించి పోరాటాలపై నమ్మకం కలిగించాడు.

ప్రభుత్వ ఉత్తర్వుల సాధనకోసం చేసే పోరాటాలు ఒకవైపు, వాటి అమలుకోసం చేసే పోరాటాలు ఒకవైపు, అవినీతి, లంచ గొండిగాళ్ళకు వ్యతిరేకంగా జమిలిగా పోరాటాలు నిర్వహించాడు. కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై పక్కా ఆధారాలు పట్టుకెళ్ళి నిరూపించేవాడు. దళారులు వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇప్పించాడు.

ఎమెర్జెన్సీ సమయంలో ఒక ఉపాధ్యా యుని అక్రమ బదిలీపై ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించి నందుకు 1976 నవంబర్ 26 నుండి 1977 ఏప్రిల్ 1 వరకు రాజమండ్రి జైలులో కారాగారశిక్షకు గురైనాడు.

రాష్ట్ర పిలుపులన్నింటిని అమలు చేయడంలో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాడు. విజయవాడ, హైదరాబాద్ భవన నిర్మాణాలకు, రాష్ట్ర మహాసభలకు జిల్లానుండి పెద్ద మొత్తంలో విరాళాలు అందజేశారు.

సమాజమార్పుకు యుటియఫ్ ఒక్కటే కాదు ఇతర ప్రజాసంఘాలు (కార్మిక, వ్యవసాయకార్మిక, రైతు, విద్యార్థి, మహిళ, ఎన్‌జిఓ, బ్యాంకు, ఎల్ఐసి, పోస్టల్, అంగన్వాడీ) అభివృద్ధి చెందాలని వాటితో సంబంధాలు పెట్టుకోవడం, వాటి నిర్మాణానికి కృషి చేశాడు. ఆ సంఘాల సంఘీభావం తీసుకునేవాడు.

విజయవాడ, హైదరాబాద్ భవన నిర్మాణంతోబాటు అమలాపురం ఎంప్లాయీస్ హోమ్ నిర్మాణంలోనూ, కాకినాడ భవనం స్థలసేకరణ, భవన నిర్మాణానికి ఆర్థిక వనరులు సమీకరించారు. ఉపాధ్యాయులనుండే కాక తన కుటుంబ, స్నేహ సంబంధాల సహకారంతో పెద్దఎత్తున నిధులు సమీకరించాడు. ఖచ్చితమైన ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ పారదర్శకత పాటించారు.

ఉద్యమంలో పోరాటాలు, కార్యక్రమాలలో కదిలే వారిని ప్రోత్సహించి కార్యకర్తలుగా, నాయకులుగా ఎదిగేందుకు నిరంతర శిక్షణా తరగతులు నడిపాడు. సామాజిక సమస్యలపైనా స్పందించేవారు. ప్రకృతివైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు యుటియఫ్ ద్వారా విరాళాలు సేకరించి అందించేవాడు.

సంఘం అధికార పత్రిక ఐక్యఉపాధ్యాయ చందాలు చేర్పించటం తోపాటు, జిల్లా ఉద్యమవాణిగా 'వాయిస్ ఆఫ్ టీచర్సు' నడిపాడు. ఉద్యమవార్తలతోపాటు అవినీతి అధికారులపై అక్షరాయుధంతోను యుద్ధం ప్రకటించాడు.

ఊహ తెలిసిన నాటి నుండి ఉద్యమకారుడిగానే జీవించాడు. 20.08.1940లో జన్మించిన విఎస్ఆర్. 1964 నుండి 26.03.1993 వరకు యుటియఫ్‌కు, ఇతర ప్రజా ఉద్యమాలకు ఎనదగిన సేవలు అందించారు. యుటియఫ్ ఉద్యమాన్ని రాడికలైజ్ చేశారు. 1990 నుండి మధుమేహ వ్యాధి ఆయనను బాదించింది. అయినా మరణంతోనే విశ్రాంతి తీసుకొన్నారు.

ఆ మండే సూర్యునిలాగే ఉద్యమంలో ప్రకాశించాడు. అనేక మందిని ప్రకాశింపచేశాడు. అన్యాయం, అక్రమాలపై పోరును ఊదిఊది మండించాడు. ఉద్యమంలో అలిసిపోయి, డస్సిపోయి 52 1/2 సం॥ల వయస్సులోనే చనిపోయిన విఎస్ఆర్ యుటియఫ్ ఉద్యమంలో, ప్రజాతంత్ర ఉద్యమంలో వెంటాడే జ్ఞాపకంగా ఉంటూనే ఉంటాడు.

# మాతృభాషను రక్షించుకుందాం! సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుందాం!!



ఒక జాతి సంస్కృతిని, సంప్రదాయాలను, ఔన్నత్యాన్ని తర తరాలకు అందించేది భాష. తమ మాతృభాషను సుసంపన్నం చేసుకోవడంలోనే ఒక జాతి సంస్కృతి సజీవంగాను, సురక్షితంగాను వుంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక జాతి గుండె చప్పుడే భాష. భాషను నిర్లక్ష్యం చేసుకుంటే ఆ జాతి తన ఉనికినే కోల్పోయే ప్రమాదముంది.

బంగ్లాదేశ్ తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న రోజుల్లో పాలకులు తమపై బలవంతంగా రుద్దిన ఉర్దూభాషను బెంగాలీలు వ్యతిరేకించారు. వారికి వ్యతిరేకంగా చారిత్రాత్మకమైన సమరం చేశారు. ఈ పోరాటం తీవ్రమై పాకిస్తాన్ పాలకుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించింది. దాంతో ప్రభుత్వం పాశవిక దాడికి పూనుకుంది. నెత్తురు ఏరులైపారింది. ఆ పోరాటంలో ముగ్గురు యువకులు (అబ్దుల్ బర్కత్, రఫీహుద్దీన్ అహ్మద్, షాషియుర్ రహమాన్) అమరులయ్యారు. ఇంతటి మహత్తర చారిత్రాత్మక దినాన్ని "అంతర్జాతీయ మాతృభాషా దినం'గా గుర్తించ మని బంగ్లాదేశ్ ప్రభుత్వం 'యునెస్కో'ని కోరడం, పలు దేశాలు ముక్తకంఠంతో బలపర్చడంతో 'యునెస్కో' అంగీకరించింది. 1999 నవంబర్ 17న యునెస్కో చేసిన తీర్మానంతో 'ఫిబ్రవరి 21' అంతర్జాతీయ మాతృభాషా దినమైంది. ఈ రోజు వెనుక ఇంత చరిత్ర ఉంది. ఈ చరిత్ర వెనుక ఆవేశం ఉంది. ఆ ఆవేశానికి మాతృభాష ప్రేమించే హృదయం ఉంది.



**బద్దిపూడి శీనయ్య**
ప్రధానకార్యదర్శి, నెల్లూరు
తెలుగు భాషోద్యమ సమితి

ఇటీవల మాతృభాష ప్రాధాన్యత గురించి విస్తృతంగా పరిశోధనలు, పరిశీలనలు, ఉద్యమాలు జరుగుతున్నాయి. తల్లి ఒడి నుండి బడికి చేరిన చిన్నారికి అమ్మభాష, తన ఆటపాటల భాషతో చదువు నేర్పితేనే వారి మెదళ్ళు వికసిస్తాయని అనేక పరిశోధనలు ఋజువు చేశాయి. ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ విద్యా నిపుణులు ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో నాలుగేళ్ళపాటు తెలుగు, ఇంగ్లీషు మీడియం విద్యార్థుల మేధస్సుని పరిశీలించి తెలుగు మీడియం చదివిన విద్యార్థులలోనే అవగాహనా శక్తి, సృజనశీలత ఎక్కువగా ఉన్నట్లు నిగ్గు తేల్చారు. పరభాషల ఆధిపత్య ధోరణులవల్ల మాతృ భాషలు మృతభాషలుగా మారుతున్నాయని, ప్రపంచంలో 6వేల భాషలుండగా ఇప్పటికే 3వేల భాషలు మృతభాషలుగా మారాయని, ప్రతియేటా ఫిబ్రవరి 21 నాడు 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' ప్రపంచ ప్రజలంతా జరుపు కోవాలని యునెస్కో నొక్కి చెబుతున్నా మన పాలకులు ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికే 5సార్లు ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. జరిగిన ప్రతిసారీ శ్రీశ్రీ గారి మాటలే గుర్తుకు వస్తాయి.

మీ ప్రపంచ తెలుగు మహాసభలు
ఇదో మంచి అవకాశం
మించిన దొరకని తరుణం
అంచేత పొంచిన అవకాశ
వాదులకు సుఖదం
ఆ ప్రపంచ సదస్సులో ఆమూం
బాపతైనవాళ్ళు
ఓబ్బులను మోగిస్తూ పబ్బం సాగిస్తారు.
ఇస్తినమ్మ వాయనం పుచ్చుకోమ్మ వాయనం
ఇలగ ఒక వారం వ్యాపారం జరుగుతుంది

**(1975లో మొదటి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా - శ్రీశ్రీ)**

శ్రీశ్రీ గారు చెప్పినట్లు తెలుగు మహాసభలు జరిగినప్పుడల్లా వ్యాపారమే జరిగింది తప్ప తెలుగుభాషకు ఒరిగిందేమీ లేదు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో (డిసెంబర్ 15-29) కూడా పద్యం, కవిత చదవడం సన్మానాలు, సత్కారాలు చేయించుకోవడంతోనే సరిపోయింది. ఇలా ప్రపంచ తెలుగు మహాసభలు జరిగినప్పుడు, తెలుగు భాషా దినోత్సవం రోజు (గిడుగు జయంతి ఆగస్టు 29), అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం రోజు (ఫిబ్రవరి 21) తప్ప పాలకులకు మాతృభాష గుర్తుకురాదు. మన ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు మాతృభాషను కాపాడుకుందాం అంటూ ప్రకటిస్తుంటారు. అదీ ప్రభుత్వంలోని మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు చేశారు. పరాయి దేశాలమీద, పరాయి భాషల మీద ఉన్న మమకారం మన మాతృ భాష మీద వీరికి లేకపోవడం దురదృష్టకరం. పరాయి భాషలకు మనం వ్యతిరేకంకాదు. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలతో ఉత్తర ప్రత్యుత్తరాలకోసం ఇతర భాషలు అవసరమే. మన భాషను అభివృద్ధి చేసుకోవడం కూడా మనకెంతో అవసరం. యునెస్కో ప్రకటన ప్రకారం "ఏ భాషలోనైనా 30శాతం మంది పిల్లలు ప్రాథమిక విద్యను మాతృభాషలో అభ్యసించకుంటే, ఆ భాష క్రమేపీ మృతభాషగా మారే ప్రమాదం ఉంది". అలాగే గాంధీగారు కూడా "మాతృభాష తల్లిపాల లాంటివని, పరాయిభాష పోతపాలు లాంటి అని" మాతృభాష యొక్క ఆవశ్యకతను తెలియజేసి ఉన్నారు.

కావున ఇప్పటికైనా ప్రజలు ఉపాధ్యాయులు, మేధావులు మాతృభాష యొక్క ప్రాముఖ్యత గుర్తెరిగి ప్రజల భాషలో విద్య, పరిపాలన అమలు కొరకు జరిగే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను.

# సామాన్య, మధ్య తరగతికి ఏమీ ఒరగబెట్టని 2018 బడ్జెట్




భారత ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ వరుసగా ఐదోసారి పూర్తి స్థాయి చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రతిసారీ బడ్జెట్‌కు కొన్ని నెలల ముందునుంచీ వివిధరంగాలకు చెందినవారు. తమకు కావలసిన నిధులను ఆశించడం, మీడియా కూడా కొంతమేరకు దానిని ఫోకస్ చేయడం లాంటిది జరుగుతుంటుంది. ఎవరు ఏమి అనుకున్నా ప్రభుత్వం మాత్రం తాను చేయాలనుకున్నది చేస్తుంది. 2018-19 బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ కాబట్టి కనీసం కొన్ని వర్గాలకైనా ప్రయోజనం కలిగించే అవకాశం ఉండవచ్చు అని ఎదురుచూసిన వారికి నిరాశే మిగిలింది.

బడ్జెట్‌కు ముందు ఆర్థికసర్వేను ప్రవేశపెట్టడం సర్వసాధారణం. అందులో చెప్పబడిన ప్రాధాన్యతా రంగాలకైనా కేటాయింపులు జరిగితే భవిష్యత్తులో ఆయారంగాలు పటిష్టమవుతాయి. విద్య, వైద్యం, ఉపాధి కల్పన, వ్యవసాయం, గ్రామీణ రంగాలకు, ప్రాధాన్యత నివ్వాలని సర్వే చెప్పింది. కానీ 24.42లక్షల కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి విద్య తదితర రంగాలకు నిధులు కేటాయింపుకంటే కార్పొరేట్ భీమా కంపెనీలకు అప్పజెప్పేవిధంగా వుంది. నోట్లరద్దు, జిఎస్‌టి లాంటి భారీ ఆర్థిక సంస్కరణల దెబ్బకు చిన్నాభిన్నమైన భారత ఆర్థిక వ్యవస్థకు ఈ బడ్జెట్ మరింత నష్టాన్ని కలిగించే విధంగా ఉంది.


కె. నాగమల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

అంకెల్లో బడ్జెట్‌ను పరిశీలించేటట్లయితే మొత్తం రెవెన్యూ వసూళ్ళు 17,25,738 కోట్లు. ఇందులో పన్ను ఆదాయం 14,80,649 కోట్లు, పన్నేతర ఆదాయం 2,45,089 కోట్లు. మూలధన వసూళ్ళు 7,16,475 కోట్లు. ఇందులో ఋణవసూళ్ళు 12,199 కోట్లు, ఇతర వసూళ్ళు 80,000 కోట్లు, ఋణాలు 6,24,276 కోట్లు. మొత్తం వసూళ్ళు 24,42,213 కోట్లు.

రంగాలవారీగా ప్రధానరంగాలకు ప్రాధాన్యతలను పరిశీలిస్తే...

**వ్యవసాయరంగం :**

వ్యవసాయం, సహకారం, రైతుల సంక్షేమం కోసం 46,700 కోట్లు, వ్యవసాయ, విద్య, పరిశోధనకోసం 7800 కోట్లు, పశు సంవర్ధక, ఫిషరీస్‌కు 3100 కోట్లు వెరసి మొత్తం 57600 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో కంటే కొంత ఎక్కువ మొత్తం కేటాయించినట్లుగా కనిపించినా సంస్కరణల కారణంగా కుదేలైన వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో ఆదుకునే ప్రయత్నం లేకపోగా ఇ-నామ్, చిన్న మార్కెట్లలో, హోల్‌సేల్, మార్కెట్లకు అనుసంధానం కోసం పథకాలను బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం ద్వారా పంటల అమ్మకాల్లో కార్పొరేట్లు సమన్వయం చేసే విధంగా చేసి చేతులు దులుపుకుంది.

**వైద్య, ఆరోగ్యరంగం :**

మొత్తంగా ఈ రంగానికి 54,667 కోట్లు కేటాయించినట్లుగా చూపారు. జాతీయ ఆరోగ్య విధానం పేరుతో కుటుంబానికి 5 లక్షల భీమా, పదికోట్ల కుటుంబాలకు వర్తింపు చేసే విధంగా పథకం ప్రవేశ పెడుతున్నట్లు మొత్తం ఇవి 50 కోట్లమందికి ప్రయోజనం కలిగిస్తుందని చూపారు. అయితే అమెరికాలో 'ఒబామా కేర్' ఆరోగ్యం పథకం మాదిరి, ఇండియాలో 'మోడీకేర్' ఆరోగ్య పథకం పూర్తిగా భీమాపై ఆధారపడే విధంగా ఉంది. ప్రభుత్వరంగంలో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరిచే దానికి బదులు ప్రైవేటు భీమా కంపెనీల ద్వారా ప్రైవేటు వైద్యానికి లాభం కలిగించే విధంగా ఈ జాతీయ ఆరోగ్య పథకం ఉండే అవకాశం ఉంది.

**విద్యారంగం :**

మొత్తంగా విద్యారంగానికి 85010 కోట్లు కేటాయించారు. (గత సం॥ 79686) మొత్తం బడ్జెట్‌లో విద్యారంగం వాటా 3.48% (గత సం॥ 3.7%). పాఠశాల విద్యకు కేటాయించింది 50,000 కోట్లు (గత సం॥ 46,356), ఎండిఎం కేటాయింపులు 10500 కోట్లు (గత సం॥10,000 కోట్లు), జాతీయ విద్యా మిషన్ 32613 కోట్లు (గత సం॥ 29556 కోట్లు), మైనార్టీ బాలికల విద్య 860కోట్లు (687 కోట్లు), ఆర్ఎంఎస్ఏ 4213 కోట్లు, ఎస్ఎస్ఏ 26128, సాక్షర భారత్ 320 కోట్లు, ఎన్ఎంఎం 299 కోట్లు, బాలికల విద్య 255.9 కోట్లు, ఉపాధ్యాయ విద్య కోసం 550 కోట్లు, పాఠశాలల్లో ఐసిటి విద్య కోసం 1500 కోట్లు, కొత్తగా 600 ఏకలవ్య పాఠశాలల ఏర్పాటు. కొఠారి కమీషన్ 6% కేటాయిం చాలని సిఫార్సు చేస్తే ప్రభుత్వం 3.48% కేటాయించి చేతులు దులుపుకుంది.

**మార్పులేని ఆదాయపన్ను శ్లాబులు :**

మధ్య తరగతి ఉద్యోగులను ఈ బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసింది. ఆదాయ పన్ను శ్లాబుల్లో ఏ మాత్రం మార్పు చేయకుండా యధావిధిగా ఉంచారు. అదనంగా విద్యా సెస్సును 3% నుండి 4%కి పెంచడం ద్వారా పరోక్షంగా ఉద్యోగులపై భారం పడేటట్లు చేశారు. కార్పొరేట్ వ్యాపారులకు పన్ను మినహాయింపును 50 కోట్ల నుండి 250 కోట్లకు పెంచిన ప్రభుత్వం, ఉద్యోగుల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరించింది. కనీసం నిజాయితీగా పన్ను కట్టేవారుగా ఉన్న మధ్య తరగతి ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అభినందన పూర్వకంగా కూడా చిన్న మార్పు కూడా లేదు.

(తరువాయి 10వ పేజీలో)




# విద్యారంగస్థితిగతుల ఆవిష్కరణ అసర్-2017

ప్రతి సంవత్సరం జనవరిలో విడుదల చేసినట్లుగానే ఈ జనవరి 16న కూడ అసర్ – 2017 నివేదిక విడుదలైంది. వివిధ పత్రికల్లో ఎప్పటిలాగానే పునాదులు కుంగి పోయాయని, విద్యార్థుల అభ్యసనస్థాయి పడిపోయిందని, 14–18 సం॥ యువత మాతృభాషలో కూడ వాక్యాలు చదవలేకపోతున్నారని, దేశ రాజధాని పేరు, స్వంత రాష్ట్రం గుర్తించటం లేదని, గడియారం చూసి సమయం చెప్పలేకపోతున్నారని, మూడంకెలభాగహారాలు చేయలేకపోతున్నారని సమీక్షలు, వార్తలు వచ్చాయి. ఇదే పరిస్థితి దాదాపు 12 సం॥లుగా అసర్ నివేదికలు చెప్తున్నాయి. అయితే గత నివేదికలకు ఈ సంవత్సరం విడుదల చేసిన నివేదికకు తేడా సర్వే చేయబడ్డ పిల్లల వయస్సు. గతంలో "ప్రథమ్" సంస్థ 5–16 సం॥ వయసుగల బాల బాలికల విద్యాప్రమాణాల మీదా, పాఠశాలల స్థితి గతుల మీద సర్వేచేసింది. అసర్ – 2017 దేశంలోని 14–18 సం॥ వయసుగల యువతపై సర్వేనిర్వహించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో ప్రతి 10 మందిలో ఒకరు 14–18 సం॥ మధ్య వయసు గల యువత. అంటే దేశంలో 12.5 కోట్ల మంది 14–18 సం॥ మధ్య వయసు గల యువత ఉంది. ఇది దేశ భవిష్యత్తుకు గొప్ప మానవ వనరు. ఈ యువత ప్రాథమిక విద్యాస్థాయి దాటి సెకండరీ విద్య, ప్రీ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఉంటారు. దేశ ఉత్పత్తి రంగంలో ప్రవేశించే వయసు. వారి పరిస్థితిని "ప్రథమ్" సంస్థ అధ్యయనం చేసింది.



**ఎం.ఏ.కె.దత్తు**
UTF సీనియర్ నాయకులు

నివేదికలో 14–18 సం॥ యువత విద్యాస్థాయి ఎలా ఉందో చెప్తూ దానికి గల కారణాలను పేర్కొంది. ఆకోణంలో అసర్ – 2017 నివేదికలోని అంశాలను పరిశీలిద్దాం. సర్వే **Beyond Basics** పేరుతో 4 అంశాలపై నిర్వహించారు. అవి **(1) Activity (2) Ability (3) Awareness (4) Aspirations.** అంటే (1) 14–18 సం॥ వయసు గల యువత ఏం చేస్తున్నారు.? స్కూలు/ కళాశాలలో ఉన్నారా? స్కూలు బయట ఉన్నారా? ఉంటే ఏం చేస్తున్నారు? (2) వారి విద్యాస్థాయి ఏమిటి? (3) వారికి దైనందన జీవితంలో అవసరమైన అంశాలపై ఎంత పట్టు ఉంది? (4) భవిష్యత్తుపై వారి ఆకాంక్షలు ఏమిటి? ఎలా ఉన్నాయి?

ఈ సర్వే దేశ వ్యాప్తంగా 24 రాష్ట్రాలలోని 28 జిల్లాలలో 1641 గ్రామాల్లో 25,726 కుటుంబాలలోని 30,532 మంది 14–18 సం॥ యువతపై నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలో 60 గ్రామాల్లో 954 కుటుంబాల్లోని 1047 మందిపై సర్వే చేశారు. ఈ సర్వే దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో చదివేయువత, ఏ విద్యా సంస్థలోనూ నమోదు కాని బడి బయట ఉన్న యువతపై జరిగింది.

1. **Activity** : సర్వే చేయబడిన 2017 సం॥లో దేశ వ్యాప్తంగా 14–18 సం॥ వయసు గల యువతలో 85.6% మంది మాత్రమే ఏదో ఒక విద్యాసంస్థలో నమోదు అయి ఉన్నారు. అంటే 14.4% విద్యాలయాలకు దూరంగా ఉన్నారు. (శ్రీకాకుళంలో 7.2%) దీనిని మరింత నిశితంగా చూస్తే 14 సం॥ వారు 5.3%, 15 సం॥ వారు 8%, 16 సం॥ వారు 12.9%, 17 సం॥ వారు 20.7%, 18 సం॥ వారు 30.2%గా ఉన్నారు. అంటే 14 సం॥ పిల్లలు 94.7% బడిలో ఉంటే వారి వయసు పెరుగుతున్న కొద్దీ డ్రాపవుట్ అవుతున్నారు. ఇది తీవ్రంగా ఆలోచించవలసిన సమస్య " ఈ డ్రాపవుట్ అవుతున్న వారి సంఖ్య, వారి కుటుంబ సామాజిక ఆర్థిక పరిస్థితుల మధ్య, పరస్పర సంబంధం ఉంది." అని నివేదిక చెప్పింది. డ్రాపవుట్ అయిన యువత దానికి చెప్పిన కారణాలు మరింత ఆలోచింప చేస్తాయి. 25% మంది ఆర్థిక కారణాల వలన, 34% చదువుపై ఆసక్తి లేకపోవటం వలన, 16% పరీక్షలు ఫెయిల్ అవటం వలన డ్రాపవుట్ అయ్యారని చెప్పారు. బాలికలలో 32.5% కుటుంబ సమస్యల కారణంగాను, 11% పాఠశాల/కాలేజి ఇంటికి దూరంగా ఉండటం వలన అని చెప్పారు.

ASER–2017 మరో అంశాన్ని వెలికి తెచ్చింది. 14–18 సం॥ వయసు గల గ్రామీణ యువతలో 78% వ్యవసాయ పనులలోగాని, ఇతర పనులలోగాని, జీతానికో, స్వంత పనిలోనో ఉన్నారు. ఇది పాఠశాల బయట ఉన్న యువతలో 60.2% గా ఉంటే పాఠశాలలో చదువు కొనసాగిస్తూ పనికి వెళ్తున్నవారు 30.5% మంది. స్కూలుకు వెళ్తూ వేతనానికి పని చేసే వారు 10% ఉన్నారు. ఇక్కడ గమనించవలసినమరొక విషయం పాఠశాలలో చదువుతున్న యువతలో 38.5% సర్వే చేసిన నెల ముందు నెలలో 15 రోజులు లేదా అంతకన్న ఎక్కువ రోజులు ఇంటిలో పని కాకుండా బయట పనులకు వెళ్ళారు. 14–18 సం॥ యువతలో యువకులు 76.8%, యువతులు 89.4% ప్రతిరోజు ఇంటి పనుల్లో సహకరిస్తున్నారు. మొత్తం మీద నెలలో 15 రోజుల కన్నా ఎక్కువ రోజులు పనిలోకి వెళ్ళేవారు 14 సం॥ వయసు వారు 35.8% అయితే 18 సం॥ వయసు వారు 51.4% ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14–16 సం॥ వారు 37.6%, 17–18 సం॥ వారిలో 45.8% గా ఉంది. డ్రాపవుట్ అవుతున్న యువతలో ఎక్కువ మంది కుటుంబ ఆర్థికస్థితి

**(తరువాయి 10వ పేజీలో)**

సమకాలీనం

# ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం జాతీయ విద్యా సంస్థలు




కెఎస్ లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన కోసం చేసిన "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 జూన్ 2 నుండి అమలులోకి వచ్చి రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఈ విభజన చట్టంద్వారా ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 7 వెనుకబడిన జిల్లాలకు (4 రాయలసీమ, 3 ఉత్తరకోస్తా జిల్లాలు) ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేస్తామని, పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించి కేంద్రమే నిర్మిస్తుందని, రాజధాని నిర్మాణానికి నిధులు అందిస్తామని, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటును భర్తీ చేస్తామని, షెడ్యూల్ 9,10లో గల సంస్థల ఆస్తులను పంపిణీ చేస్తామనని మొదలగు హామీలు ఇచ్చారు. వీటితోపాటు కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం, నూతన రైల్వే జోన్, నెల్లూరులో దుగ్గరాజ పట్నం వద్ద ఓడరేవు, ఏపిలో గ్రీన్ ఫీల్డ్ ముడిచమురు శుద్ధికర్మాగారం, విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తామని కూడా చట్టంలో పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడి 4 సంవత్సరాలు అయినప్పటికి విభజన చట్టం హామీలు అమలులో పూర్తి వైఫల్యం కనబడు తున్నది.

ఈ నేపథ్యంలో జాతీయ విద్యా సంస్థల గురించి కూడ తెలుసుకోవలసిన అవసరమున్నది.

**జాతీయ విద్యా సంస్థలు**

ఉమ్మడి రాష్ట్రంలో జాతీయ విద్యా సంస్థలు కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఒక్కటి కూడ ఏర్పడలేదు. ఎన్.ఐ.టి. వరంగల్‌లో, ఐఐటి మెదక్ జిల్లాలో, సెంట్రల్ యూనివర్శిటీ హైదరాబాద్, మౌలానా అబుల్‌కలామ్ అజాద్ ఉర్దూ యూనివర్శిటీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. వీటితోపాటు జాతీయ ప్రసిద్ధి చెందిన CCMB, IICT, NIN, NIRD, ICRISAT, DRDL వంటి ఎన్నో పరిశోధనా సంస్థలు హైదరాబాద్ నగరంలో స్థాపించబడి విశేషమైన సేవలు అందిస్తున్నాయి.

విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లో ఆంధ్రప్రదేశ్‌లో 11 జాతీయ విద్యాసంస్థలను స్థాపించాలని ప్రతిపాదించారు. ఒక ఐఐటి, ఒక ఎన్ఐటి, ఒక ఐఐఎస్ఈఆర్, ఒక కేంద్రీయ విద్యాలయం, ఒక వ్యవసాయ విద్యాలయం, ఒక ట్రిపుల్ ఐటీ, గిరిజన విశ్వ విద్యాలయం, పెట్రోలియం యూనివర్శిటీ, ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ (జాతీయ విపత్తు నిర్వహణా సంస్థ), ఐఐఎంలను ఏపిలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.



**జాతీయ విద్యా సంస్థలు - నిర్మాణ వివరాలు**

| క్ర. సం. | సంస్థ పేరు | మొత్తం అంచన వ్యయం | కేంద్రం యిచ్చిన నిధులు |
|---|---|---|---|
| 1 | ఐఐటి - తిరుపతి | 1850 కోట్లు | 56.49 కోట్లు |
| 2 | ఐఐఎం - విశాఖపట్నం | 691 కోట్లు | 45.31 కోట్లు |
| 3 | ఎన్ఐటి - తాడేపల్లిగూడెం | 460 కోట్లు | 39.00 కోట్లు |
| 4 | ఐఐఎస్ఈఆర్ - చిత్తూరు జిల్లా | 1613 కోట్లు | 74 కోట్లు |
| 5 | సెంట్రల్ యూనివర్శిటీ - అనంతపురం | 1100 కోట్లు | |
| 6 | గిరిజన యూనివర్శిటీ - విజయనగరం | 400 కోట్లు | |
| 7 | వ్యవసాయ విశ్వ విద్యాలయం - గుంటూరు జిల్లా | 15011కోట్లు | 135 కోట్లు |
| 8 | ఎయిమ్స్ - మంగళగిరి, గుంటూరు జిల్లా | 1618 కోట్లు | |
| 9 | నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ | 70.87 కోట్లు | |
| 10 | ఐఐఐటి - కర్నూలు జిల్లా | 400 కోట్లు | 18.10 కోట్లు |
| 11 | పెట్రోలియం యూనివర్శిటీ - విశాఖపట్నం | 665 కోట్లు | 53.17 కోట్లు |
| | **మొత్తం** | **10372.95 కోట్లు** | **421.07 కోట్లు** |

**ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం**

జాతీయ విద్యాసంస్థలకు మొత్తం 10,372 కోట్లు వ్యయం చేయవలసి ఉండగా ఇప్పటివరకు కేవలం 421 కోట్లు మాత్రమే కేటాయించారు. దీనితో తిరుపతిలో ప్రారంభించిన ఐఐటి, తాడేపల్లిగూడెంలో ప్రారంభిం చిన ఎన్ఐటి, విశాఖపట్నంలో ప్రారంబించిన ఐఐఎం లు అద్దె భవనాలలో నడుస్తున్నాయి. ఎయిమ్స్, వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు శంకు స్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. అనంతపురంలో సెంట్రల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలంటే, కేంద్రం సెంట్రల్ యూనివర్శిటీ చట్టాని సవరించాలి. ఇంతవరకు ఆ పని చేయలేదు. అలాగే ఇంధిరాగాంధీ జాతీయ గిరిజన యూనివర్శిటీ చట్టంలో సవరణలు చేస్తేగానీ విజయనగరంలో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటుకు అవకాశం లేదు. కేంద్రం ఇప్పటివరకు ఆ చట్ట సవరణ గురించి పట్టించుకోలేదు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత**

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో హామీలను నెరవేర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. ఆ మేరకు కేంద్రంపై ఒత్తిడి తేవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. ఇతర విభజన హామీలతోపాటు, జాతీయ విద్యా సంస్థల విషయంలోకూడ రాష్ట్రానికి న్యాయం జరగలేదు. నాలుగేళ్ళకాలంలో కేవలం 421 కోట్లు కేటాయించటం దారుణమైన విషయం. ఈ డబ్బు ఆయా సంస్థల స్థల సేకరణకు, ప్రహరీగోడలకే సరిపోలేదు. ఈ పరిస్థితులలో రాష్ట్రంలోని మేధావులు, విద్యారంగ నిపుణులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధ్యాపక సంఘాలు, విద్యార్థులు ప్రజాభిప్రాయాన్ని కూడగట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలి.

(8వ పేజీ తరువాయి)

సరిగాలేదు, ఆ కుటుంబాలలో 70.7% తల్లులు, 46.2% తండ్రులు, 41.8% తల్లిదండ్రులు ఇద్దరూ స్కూలుకు వెళ్లినవారు కాదు. ఇది 14-18 సం॥ యువత ప్రస్తుత స్థితి.

2. **Ability** : సర్వే రిపోర్టు ప్రకారం 25% యువత మాతృభాషలో అంశాలు తడబడకుండా చదవలేకపోతున్నారు. 36% మందికి దేశ రాజధాని తెలియదు. 50% మూడంకెల భాగహారం చేయలేకపోతున్నారు. 58% దేశపటంలో స్వంత రాష్ట్రాన్ని గుర్తించలేకపోతున్నారు. 40% గడియారం చూసి సమయం చెప్పలేకపోతున్నారు. 14.4% యువత బడి బయట ఉన్నారు. బడిలో ఉన్నవారిలో 38.5% నెలలో 15, అంతకన్నా ఎక్కువ రోజులు పనిలోకి వెళ్తున్నారన్నది మరోనిజం. మరి కనీస పరిజ్ఞానం లేకపోవటానికి కారణం ఇది కాదా? డ్రాపవుట్ అయిన వారిలో 34% చదువుపై ఆసక్తిలేక, 16% పరీక్షలు ఫెయిల్ అయిన వారు. దీనికి ప్రధాన కారణం మన పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో మార్పులేకపోవటం, ఈ చదువులు తమ జీవితానికి ఉపయోగపడవన్న భావన. మన పాఠశాల వ్యవస్థలో వెనకబడిన విద్యార్థులపై కేంద్రీకరించి వారిని మిగిలిన వారితో సమానంగా తీసుకు వచ్చే వ్యవస్థలేదు. ఉపాధ్యాయులు తమ సిలబస్ ఇచ్చిన కాలంలో పూర్తి చేసుకోవాలి. డబ్బుగల తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రయివేటు ట్యూషన్లు చెప్పించటమో, చదువుకొన్న వారైతే వారే చెప్పుకోవటమో చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారు, తల్లిదండ్రులు చదవుకోని వారు వారి పిల్లల బాధ్యత తీసుకొనే యంత్రాంగం మన విద్యావస్థలో లేదని అసర్ నివేదిక చెప్తోంది. వీటి ఫలితమే విద్యాస్థాయిలో వెనుకపాటుకు కారణం.

3. Awareness : కాలం మారుతోంది. నిత్యజీవితంలో డిజిటల్ వ్యవస్థ వేగంగా భాగమైంది. ఇది మన 14-18 సం॥ యువత ఎలా ఉపయోగించుకొంటున్నారు? యువతలో 17.6% మొబైల్‌ను, 63.7% ఇంటర్‌నెట్‌ను, 59.3% కంప్యూటర్‌ను వినియోగించు కోవటం లేదు. 6.8% టెలివిజన్, 35% రేడియో, 29.1% వార్తాపత్రికలు చూడటంగాని, వినటం గాని, చదవటంగాని లేదు. యువకుల్లో 71.9% యువతుల్లో 76.4% బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయి. 21.8% యువకులు, 10.4% యువతులు ఎటియం ఉపయోగిస్తున్నారు. యువకుల్లో 7.3%, యువతుల్లో 2.3% ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ చేస్తున్నారు.

4. Aspirations : భవిష్యత్తుపై ఆశలు,ఆకాంక్షల విషయంలో గ్రామీణ యువకుల్లో 17.6% ఆర్మీ/పోలీస్ ఉద్యోగము, 11.6% ఇంజినీర్లుఅవ్వాలని కోరుకొంటున్నారు. యువతుల్లో 25.1% టీచర్లుగా, 18.1% డాక్టరు/ నర్సుగా కావాలని కోరుకొంటున్నారు. 1.2% గ్రామీణ యువత వ్యవసాయంపై ఆసక్తి చూపుతుంటే 40% యువత తాముఆశిస్తున్న వృత్తిలో "రోల్ మోడల్స్" లేరని వెల్లడించారు.

**ముగింపు :**

అసర్ - 2017 పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే 1. దేశంలో 14 సం॥ నుండి 18 సం॥ వచ్చేసరికి యువతలో డ్రాపౌట్ రేటు పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం వారి కుటుంబ సామాజిక, ఆర్థిక పరిస్థితులు. 2. చదువుతూ పనిలోకి వెళ్ళేవారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీని ప్రభావం విద్యాస్థాయి మీద స్పష్టంగా కనిపిస్తోంది. (నెలలో 15 రో॥ కన్నా ఎక్కువ పనిలోకి వెళ్తే చదువు సాధ్యంకాదు) ఈ రెండు అంశాలను సరిచేయవలసిన బాధ్యత ప్రభుత్వాలది. 3. 34% చదువుపై ఆసక్తి లేక మానివేయటం, 16% ఫెయిల్ అవటం వలన మానివేయటం అనేవి విద్యాశాఖ బాధ్యత తీసుకోవలసినవి (ఉపాధ్యాయులు కూడ విద్యాశాఖలోని వారే). ఆసక్తికలిగించేవి, జీవితానికి అవసరమయ్యే పాఠ్యాంశాల రూపకల్పన, బోధనా పద్ధతులలో మార్పు, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ (పేద, బలహీన వర్గాల పిల్లలే ఎక్కువ-వీరు డబ్బుచెల్లించి ట్యూషన్లు చెప్పించుకోలేరు), ఆహ్లాదకర వాతావరణం, సెమిరెసిడెన్షియల్ విధానం ప్రవేశ పెట్టవలసిన బాధ్యత విద్యాశాఖది. వీటిని గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచి, తగినంత మంది ఉపాధ్యాయుల్ని నియమిస్తే ఈ యువత దేశానికి మానవ వనరులుగా తయారౌతారు.

(7వ పేజీ తరువాయి)

**సామాన్య, మధ్య తరగతికి ఏమీ ఒరగబెట్టని 2018 బడ్జెట్**

వాస్తవానికి ఐటి పరిమితిని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని దీనివలన 3 కోట్లమందికి 24 కోట్లమేరకు లబ్ది చేకూరుతుందని, ఇది పెద్ద భారంకాదని ప్రస్తుత ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీగారే ప్రతి పక్షంలో ఉండగా 2014లో అన్నారు. అధికారంలోకి రాగానే ఆ నోటితోనే జాతి ప్రయోజనాలను కాపాడడానికి మరింతమందిని ఈ పన్ను పరిధిలోకి తేవాలంటున్నారు. ఏ జాతి ప్రయోజనాలో అర్థంకావడం లేదు.

**ఆంధ్రప్రదేశ్‌కు శూన్యహస్తం :**

విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చే ప్రయత్నం కేంద్రం చేయలేదు. ఇదే చివరి బడ్జెట్. హోదాపోయింది. ప్యాకేజీ పోయింది. రైల్వేజోన్ పోయింది. పోలవరం, రాజధానికి నిధులులేవు. బాగా అభివృద్ధి చెందిన ముంబాయి, బెంగళూరు నగరాలకు అడగక పోయినా నిధులు కేటాయించారు. కానీ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌కు ముందు నుంచి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళి అనేక పర్యాయాలు మొర పెట్టుకున్నా కనీసం పరిగణనలోకి తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం వైఖరి చాలా స్పష్టంగా ఉంది. కేంద్రం యొక్క ఈ రకమైన ధైర్యానికి కారకులు ఎవరో ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకు నిర్దిష్టంగా నిధులు కేటాయింపులులేవు.

ఈ బడ్జెట్‌ను స్థూలంగా పరిశీలన చేస్తే కార్పొరేట్ వ్యాపారుల ప్రయోజనాలకు పెద్ద పీట వేసేదిగా ఉంది. ఇటీవల విడుదలైన ఆక్స్‌ఫామ్ నివేదిక చాలా స్పష్టంగా చెప్పిందేమంటే 2017లో సృష్టించ బడిన సంపదలో 73% కేవలం 1%మంది వద్దకే చేరింది అని. ఇక ఈ బడ్జెట్‌లో ప్రత్యక్ష పన్నుల వాటా 51.6%నుంచి 50.6% తగ్గించారు. దీని అర్థం ధనవంతులపై వేసే ప్రత్యక్ష పన్నులను తగ్గించి పేదలపై పరోక్ష పన్నులద్వారా ఆదాయాన్ని సమకూర్చు కోవాలనే ఆలోచన స్పష్టమవుతూ వుంది. పెద్దఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగ సైన్యానికి ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ఒక దీర్ఘకాలిక కేటాయింపులు లేకపోవడం, సంక్షేమ రంగానికి కోతలు పెట్టడం, ప్రైవేటు బీమా కంపెనీలకు ఆరోగ్యాన్ని కట్టపెట్టడం, ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరించడంలాంటి చర్యలన్నీ ఆందోళన కలిగిస్తున్నాయి.

# సిపిఎస్ ఫండ్ పాక్షిక ఉపసంహరణ



ఎన్.కుమార్‌రాజా
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకంలో జమ అయిన ఉద్యోగుల పెన్షన్ ఫండ్ పాక్షిక ఉపసంహరణ (పార్షియల్ విత్‌డ్రాయల్) నిబంధనలను పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ (పిఎఫ్‌ఆర్‌డిఏ) సర్క్యులర్ నం.పిఎఫ్‌ఆర్‌డిఏ/2018/40/ఎగ్జిట్; తేది. 10.01.2018 ద్వారా జారీచేసింది.

ఈ సర్క్యులర్ మేరకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ (నేషనల్ పెన్షన్ సిస్టమ్ క్రింది మినహాయింపులు మరియు ఉపసంహరణ) (మొదటి సవరణ) రెగ్యులేషన్స్ 2017 www.egazette.nic.in వెబ్‌సైట్‌నందు పబ్లిష్ చేయబడింది. ది.21.03.2016లో పబ్లిష్ చేయబడిన సర్క్యులర్ సవరించబడి సిపిఎస్ ఫండ్ పాక్షిక ఉపసంహరణ నిబంధనలు సరళీకృతం అయ్యాయి. సవరించబడిన ఈ మొదటి సవరణ సర్క్యులర్ ది.10.08.2017 నుండి అమలులోకి వస్తుందని తెలియజేయబడింది.

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (నేషనల్ పెన్షన్ సిస్టమ్ క్రింద మినహాయింపులు మరియు ఉపసంహరణ) (మొదటి సవరణ) రెగ్యులేషన్స్ 2017లోని రెగ్యులేషన్ 8 ప్రకారం జాతీయ పెన్షన్ సిస్టం (ఎన్‌పిఎస్) క్రింద పాక్షిక ఉపసంహరణలు (Partial withdrawals)ఈ క్రింది నిబంధనల మేరకు అనుమతిస్తారు.

పాక్షిక ఉపసంహరణకు చందాదారుడు దరఖాస్తు చేసిన నాటికి చందాదారుడు చెల్లించిన మొత్తానికి 25% మించని మొత్తాన్ని మాత్రమే అనుమతిస్తారు. ప్రభుత్వ వాటాగా చెల్లించవలసిన 10% మొత్తం నుండి పాక్షిక ఉపసంహరణకు అనుమతించరు.

**A) పాక్షిక ఉపసంహరణకు షరతులు:**

ఎ) చందాదారుని పిల్లలు (లేదా) చట్టబద్ధంగా దత్తత పొందిన పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి

బి) చందాదారుని పిల్లలు లేదా చట్టబద్ధంగా దత్తత పొందిన పిల్లల వివాహం కొరకు

సి) చందాదారుడు సొంతంగా కాని లేదా జీవిత భాగస్వామితో గాని కలిసి నివాసగృహం లేదా ఫ్లాట్ కొనుగోలు లేదా నిర్మాణం కొరకు

(పూర్వీకుల ఆస్తి కాకుండా చందాదారుడు వ్యక్తిగతంగా కాని ఉమ్మడిగాని గృహం లేదా ఫ్లాట్ కలిగిఉంటే ఉపసంహరణకు అనుమతించరు)

డి) చందాదారుడు లేదా జీవిత భాగస్వామి, పిల్లలు, దత్తత పిల్లలు, ఆధారిత తల్లిదండ్రులు ఈ దిగువ వ్యాధులతో అనారోగ్యమునకు గురై చికిత్స పొందుచున్నప్పుడు వైద్య చికిత్సలకొరకు

(1) క్యాన్సర్ (2) కిడ్నీ ఫెల్యూర్ (3) ప్రైమరీ పల్మనరీ ఆర్టెరియల్ హైపర్ టెన్షన్ (4) మల్టిపుల్ స్క్లిరోసిస్ (5) మేజర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (6) కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్ట్ (7) ఆర్టోగ్రాఫ్ సర్జరీ (8) హార్ట్ వాల్వ్ సర్జరీ (9) స్ట్రోక్ (10) మయోకార్డియల్ ఇంఫోర్షన్ (11) కోమా (12) అంధత్వం (13) పక్షవాతం (14) యాక్సిడెంట్ (15) ప్రాణాపాయం కలిగించే ఇతర వ్యాధులు.

**B) పాక్షిక ఉపసంహరణకు పరిమితులు :**

పాక్షిక ఉపసంహరణ చందాదారుడు ఈ క్రింది పరిమితులకు లోబడి అనుమతిస్తారు.

ఎ) చందాదారుడు జాతీయ పెన్షన్ పథకంలో చేరిన తేదీ నుండి మూడు సంవత్సరములు పూర్తి అయి ఉండాలి.

బి) చందాదారుడు దరఖాస్తు చేసిన నాటికి చందాదారుడు చెల్లించిన మొత్తానికి 25% మించని మొత్తాన్ని మాత్రమే అనుమతిస్తారు.

**C) గరిష్ఠ కాలపరిమితి :**

జాతీయ పెన్షన్ పథకం కాలపరిమితి ముగిసేలోపు గరిష్టంగా మూడుసార్లు మాత్రమే పాక్షిక ఉపసంహరణకు అనుమతిస్తారు.

పాక్షిక ఉపసంహరణకై చందాదారుడు సెంట్రల్ రికార్డు కీపింగ్ ఏజెన్సీ (సిఆర్ఎ) లేదా నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్‌కు తగిన ధృవీకరణ పత్రాలతో నోడల్ అధికారి ద్వారా దరఖాస్తు చేయాలి. చందాదారుడు ఏదేని అనారోగ్యంతో బాధపడుచున్న సందర్భంలో వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేయవచ్చు.

**D) పాక్షిక ఉపసంహరణ విధానము :**

చందాదారులు తమ పాక్షిక ఉపసంహరణ (పార్షియల్ విత్ డ్రాయల్) కొరకు FORM 601PW ఉపయోగించాలి. గత సర్క్యులర్‌లో ఉపసంహరణ దరఖాస్తు పంపుటకు వర్తించు మార్గదర్శకాలే పాక్షిక ఉపసంహరణ దరఖాస్తు పంపుటకు వర్తిస్తాయి. (వివరాలకు ఏప్రిల్ 2014 లేదా సెప్టెంబర్ 2015 ఐక్యఉపాధ్యాయ సంచికలు చూడగలరు.)

సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాక్షిక ఉసంహరణ (పార్షియల్ విత్‌డ్రాయల్) నిబంధనలు అవగాహన చేసుకొని లబ్ది పొందగలరు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే రాజ్యాంగ వ్యతిరేక ప్రచారం

మనది ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, ప్రజలు తాము రాసుకున్న రాజ్యాంగానికి కట్టుబడి ఉంటాయి. కాని, బాధాకరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా నడుస్తున్నది. అదెట్లాగో పరిశీలిద్దాం.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) (హెచ్) ప్రకారం ప్రజలందరిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం పౌరులందరి బాధ్యత. పౌరులందరినీ రాజ్యాంగ బద్ధంగా నడిపించడం ప్రభుత్వ బాధ్యత. అంటే ప్రభుత్వాలు ఆర్టికల్ 51(ఎ) (హెచ్)ని తాము అనుసరిస్తూ, ప్రజలందరూ అనుసరించేట్లు చర్యలు తీసుకోవాలి. కాని 2014 నుండి మన కేంద్ర ప్రభుత్వం, తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయి. అశాస్త్రీయ భావాలు ప్రచారం చేస్తూ, రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ ఉల్లంఘనను గూర్చి చర్చించుకుందాం.

**కె.ఎల్.కాంతారావు**

ఆంధ్రప్రదేశ్‌లో 2015లో గోదావరి పుష్కరాలు, 2016లో కృష్ణా పుష్కరాలు వచ్చాయి. పుష్కరాల సమయాలలో ఆయా నదులలో స్నానం చేస్తే పాపాలన్నీ పోతాయనీ, పుణ్యం వస్తుందనీ మత నాయకులు చెబుతున్నారు. ఎందుకంటే అది వారి విశ్వాసం కనుక. కాని అది శాస్త్రీయ ఆలోచనకాదు. శాస్త్రీయ ఆలోచన అంటే ఏమిటి? ఋజువు చేయబడిన విషయాలను అంగీకరించే ఆలోచనా విధానం. రాజ్యాంగ పరిరక్షణకు నడుంకట్టిన ప్రభుత్వం ఏం చేయాలి? ఎవరి విశ్వాసాలను వారు అనుసరిస్తుంటే, దానిలో తాను జోక్యం చేసుకోకూడదు. అవి తమకు, ఇతరులకు హాని చేయనంతవరకు వాటిని పట్టించుకోకూడదు. కాని ప్రభుత్వం, రాజ్యాంగ విరుద్ధంగా, అశాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించకూడదు. అశాస్త్రీయ ఆలోచనలను ప్రచారం చేయకూడదు. కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గోదావరి, కృష్ణా పుష్కరాల సమయంలో పుష్కర సమయంలో నదీ స్నానం చేస్తే పుణ్యం వస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. చివరికి ఆర్‌టిసి టికెట్లపై కూడా "గోదావరి పుష్కరస్నానం, సకలాంధ్ర జనావళికి పుణ్య ద్వారం" అంటూ ప్రచారం చేసింది. అలాగే కృష్ణ పుష్కరాల సమయంలో కూడ. పుణ్యమనేది ఒక మత విశ్వాసం. శాస్త్రీయమైనది కాదు. అలాంటి అశాస్త్రీయమైన అంశాన్ని ప్రచారం చేయడం రాజ్యాంగంలోని 51 (ఎ)(హెచ్)కి విరుద్ధం కాదా?

అలాగే 2018 జనవరిలో 28వ తేదీన, అన్ని స్కూళ్ళలో, కాలేజీల్లో సూర్యారాధన చేయమని ముఖ్యమంత్రిగారే స్వయంగా ఆదేశించడం ఆశ్చర్యకరమైన విషయం. దానిని గూర్చి ఒక కలెక్టరు గారు వివరిస్తూ సూర్యారాధనలో భాగంగా సూర్య అష్టోత్తరం చదవాలనీ, సూర్య నమస్కారాల సమయంలో సూర్యుని ఇతర పేర్లు అయిన ఖగాయనః, ఆదిత్యాయనమః లాంటివి ఉచ్చరించాలనీ ఇంకా చాలా విషయాలు చెప్పారు. వాటిలో పైన చెప్పుకున్న రెండు పేర్లను ఉదాహరణకు పరిశీలిద్దాం. 'ఖగాయ' అంటే 'ఆకాశంలో సంచరించువాడా!' అని అర్థం. సైన్సు సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తుందనీ నిరూపించింది. అలాగే 'ఆదిత్యాయ' అంటే, 'అదితికుమారుడా!" అని అర్థం. సూర్యుడు అదితి అనే స్త్రీకి జన్మించాడని హిందూమతం వారి విశ్వాసం. అయితే సైన్సు, సూర్యుడు ఏ స్త్రీకీ జన్మించలేదనీ, అది ఒక మండే అగ్ని గోళమనీ నిరూపించింది. ఇలా ఎన్నో అశాస్త్రీయమైన అంశాలు కల్గిన మంత్రాలను ఉచ్చరించమనడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ)(హెచ్)ని ఉల్లంఘించడమే కదా? ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంకోసం సమాచార, పౌర సంబంధాల శాఖ కమీషనర్ మొదలుకొని, జిల్లాల కలెక్టర్లు, హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్ళదాకా ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తాన్ని సమీకరించడం గమనిస్తే రాజ్యాంగ ఉల్లంఘన ఏ స్థాయిలో జరు గుతోందో అర్థమవుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఇది "కంచే చేను మేయటం". దీని వలన ప్రమాదాన్ని ప్రజలందరూ గ్రహించాలి. మన లౌకిక రాజ్యాంగ మూలాలను ధ్వంసం చేయడంగా దీనిని అర్థం చేసుకోవాలి. మన రాజ్యాంగ మూల విలువలను ప్రభుత్వాలే ధ్వంసం చేయకుండా కాపాడుకోవాలి. ప్రజల, విద్యార్థుల ఆరోగ్య పరిక్షణ కోసం ఉదయం, సాయంత్రం సమయాలలో సూర్యుని కెదురుగా నిలబడి, మంత్రాలు లేకుండా, వివిధ భంగిమలతో కూడిన వ్యాయామాన్ని, ప్రభుత్వం వారిచే చేయించదలిస్తే, ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఆహ్వానించాలి. ☯

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"ఐక్యఉపాధ్యాయ" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియ జేయగలరు.

**ఉత్తరాల ద్వారా ...."ఐక్యఉపాధ్యాయ"**, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ–520002. **E-Mail : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# ఇదేం ఫ్రెండ్లీ !!



పి.బాబురెడ్డి
UTF రాష్ట్ర ప్రధానకార్యదర్శి

మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం, ఉద్యోగుల సంక్షేమమే తమ ధ్యేయం అని పదేపదే ప్రకటించిన ప్రభుత్వ పెద్దలు పిఆర్‌సి, బకాయిలు చెల్లింపులు దాటేస్తున్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ మూడున్నరేళ్ళుగా పిఆర్‌సి బకాయిలు చెల్లించక పోవడంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు అసంతృప్తికి గురవుతున్నారు.

మూడు డిఏలు చెల్లించాల్సి ఉన్నప్పటికి ఒక్క డిఏ ఇవ్వాలని కేబినెట్‌లో చర్చించినట్లు వార్తలొచ్చాయి. గతంలో 3 డిఏలు నిలుపుదల చేసిన చరిత్ర ఇప్పుడు గుర్తుకు తెచ్చుకొంటున్నారు.

10వ పిఆర్‌సి 2013 జులై నుండి అమలులోకి రావాల్సి ఉంది. అయితే కమిటీని 28.02.2013వ తేదీన కమిటీ వేశారు. ఆ కమిటీ 15 నెలలు సమయం తీసుకొని 29.05.2014వ తేదీన రిపోర్టు ఇచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత 2014 జూన్ 2వ తేదీ నుండి అమలులోకి వచ్చినప్పటికి 01.04. 2015 నుండి నూతన వేతనాలు చెల్లించారు. జూన్ 2014 నుండి మార్చి 2015 వరకు 10 నెలల బకాయిలు నేటికి చెల్లించలేదు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలిసి సుమారు 4 లక్షలు, పెన్షనర్లు 4 లక్షలమంది ఉన్నారు. పిఆర్‌సి అరియర్స్ ఒక్కొక్కరికి 40వేలమంది 1.5 లక్షల వరకు రావలసి ఉంది. సుమారు 5000 కోట్లు బకాయిలు ఉన్నట్లు ప్రభుత్వమే ప్రకటించింది.

11వ పిఆర్‌సి 2018 జులై నుండి అమలులోకి రావాల్సి వుంది. అయిన 10వ పిఆర్‌సి బకాయిలు చెల్లింపుకే ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

11వ పిఆర్‌సి కమిటీ నియమించాలనే డిమాండ్ పెరుగుతోంది. 5 నెలల్లో కమిటీ నియమించి, పిఆర్‌సి అమలు సాధ్యమేనా అనేది ఇప్పుడున్న ప్రశ్న. గత పిఆర్‌సిల చరిత్ర చూస్తే 1993కి ముందు పిఆర్‌సిల్లో ఆప్షన్ తేదీనుండే అమలు చేశారు. ఆ తర్వాత వచ్చిన 6వ పిఆర్‌సిలు (1993) 9 నెలలు, 7వ పిఆర్‌సి (1998)లో 9 నెలలు, 8వ పిఆర్‌సి (2008)లో 21 నెలలు, 9వ పిఆర్‌సి (2013)లో 11 నెలలు మొత్తం 69 నెలలు నోషనల్ పీరియడ్‌గా ప్రకటించడం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారు. మొత్తంగా ఒక పిఆర్‌సి కాలంపోయింది. ఈ లెక్కన 11వ వేతన సంఘం మదింపుకు ఎన్ని నెలలు సమయం పడుతుందో? అనే ఆందోళన అందరిలో వుంది.

11వ వేతన సంఘం వెంటనే నియమించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమించాయి.

కేంద్రం 3 డిఏలు ప్రకటించింది. ఒకవైపు ధరలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం అన్ని రంగాల్లో నిధులు ఖర్చు చేస్తోంది. ఉద్యోగుల బకాయిలు అడిగితే ఆర్థిక పరిస్థితి బాగోలేదని దాటేస్తోంది. ఈ కారణాలు విని విని ఉద్యోగులు విసిగి పోయారు. ప్రభుత్వ ఆర్భాటాలకు ఖర్చు చేస్తున్న పాలకులు తమ దగ్గరికి వచ్చేసరికి ఆర్థిక స్థితిబాగోలేదనే సాకుతో దాటవేస్తున్నారని ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత 2015 నుండి చెల్లించిన నాలుగు విడతల డిఏలు ప్రతిసారీ 13 నెలల కాలం తర్వాతనే అమలు చేశారు.

**CPS రద్దు మా చేతుల్లో లేదు :**

రాష్ట్రంలో 1,86,000మంది పైగా ఉన్న CPS ఉద్యోగులు, ఉపాధ్యాయులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. CPS రద్దు కోసం ఫ్యాప్టో నియోజకవర్గ ధర్నాలు, ఛలో అసెంబ్లీ నిర్వహించాయి. అసెంబ్లీలో చర్చకు వచ్చింది. పెన్షన్ సాధన సమితి ఏర్పడి పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చింది.

కాని ప్రభుత్వం నుండి స్పందన లేకపోగా CPS రద్దు తమ పరిధిలో లేదు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదని ప్రకటించారు. రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వంలో కూడా భాగస్వామిగా ఉన్నది. CPS రద్దు చేసేందుకు నిర్ణయించి, పిఎఫ్ఆర్‌డిఏతో ఒప్పదం రద్దు చేసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

రూ.398/- జీతాలతో వెట్టిచాకిరి చేసిన స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్ల సమస్య అనేకసార్లు ఆర్థికమంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి వెళ్ళింది. ఇప్పటికీ లెక్కలు అడగటంతోనే సరిపెడుతున్నారు.

2008 డిఎస్‌సి ఉపాధ్యాయుల 10వ పిఆర్‌సి వేతనాల్లో తమ జూనియర్స్ కంటే తక్కువ వేతనం పొందుతున్నారు. గత మూడున్నరేళ్ళుగా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు.

రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రాంతంలో స్థిరపడిన ఉద్యోగులు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉద్యోగాలు పొంది ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది మిగిలిపోయారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు చర్చించుకుని రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించడంతో వారికి అవకాశం లేకుండాపోతోంది. భార్యభర్తలు కుటుంబాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వ, ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హెల్త్‌కార్డులు ఇప్పటికి ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్సు, మున్సిపల్, గ్రంధాలయంలో ఉద్యోగులందరికీ రాలేదు. గురుకులాలు, మున్సిపల్, ఎయిడెడ్, మోడల్ స్కూలు ఉపాధ్యాయుల సమస్యలతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదు.

ఆయా రంగాల్లో ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేసినప్పటికి మూడున్నరేళ్ళుగా సమస్యలు పేరుకుపోయాయి.

మరల ఎన్నికల హడావిడి మొదలయ్యింది. కేంద్రం, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నారు.

ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలుజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.

# బాలోత్సవం - 2018

## ఇంకొల్లు - ప్రకాశం జిల్లా




ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆశయాలైన అధ్యయనం-అధ్యాపనం-సామాజికస్పృహలలో భాగంగా ప్రకాశం జిల్లాశాఖ అకడమిక్ సెల్ ఆధ్వర్యంలో పర్చూరు నియోజకవర్గం పరిధిలోని ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు, చినగంజాం, మార్టూరు, యద్దనపూడి మరియు జె.పంగులూరు మండల యుటియఫ్ శాఖల సహకారంతో, ఇంకొల్లు మండల కేంద్రంగా, జనవరి 12,13 (2018) తేదీలలో ఇంకొల్లు జెడ్‌పిహెచ్ఎస్ ఆవరణ వేదికగా "బాలోత్సవ-2018" పేరుతో రాష్ట్రంలోనే మొట్టమొదటగా మన యుటియఫ్‌చే నిర్వహించబడినది. మనం పనిచేస్తున్న పాఠశాలలో చదువుచున్న బాలబాలికలకు మన సంఘం ద్వారా ఏమి చేయగలం? అనే ప్రశ్నకి ఆలోచనే ఆచరణ బాలోత్సవం. రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు సకాలంలో ఈ ఆలోచనను ఇంకొల్లు మండలం శాఖ మరియు జిల్లాశాఖ అకడమిక్ సెల్ కన్వీనర్ చిలుకూరి హనుమంతరావు చొరవతో ఆయా మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులతో 2017 డిసెంబర్ 17న తొలి సమావేశం జరిపి బాలోత్సవం-2018గా నామకరణంచేసి, ఘనంగా జరపాలని నిర్ణయించుకున్నారు. అన్ని శాఖలు సమిష్టి బాధ్యతగా పని చేయాలని, కేవలం ఉపాధ్యాయుల నుండి మాత్రమే ఆర్థిక సహకారం తీసుకోవాలని తీర్మానించారు. ఆయా మండలాల శక్తి మేరకు, ఉపాధ్యాయుల శక్తిమేరకు సుమారు రూ.1,20,000/-ల చందాలు స్వీకరించారు. అన్ని శాఖలు సమిష్టిగా పనిచేశాయి. జిల్లాశాఖ సహకరించారు.



2018 జనవరి 12న ఉదయం 9 గంటల నుండి విద్యార్థుల కోలాహలం మొదలైంది. పోటీల వారీగా రిజిస్ట్రేషన్ కౌంటర్లలో విద్యార్థుల నమోదు జరిగినది. 7 మండలాల్లో 40 పాఠశాలల నుండి షుమారుగా 650మంది విద్యార్థులు, 150మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రామవీధులలో ర్యాలీ నిర్వహించినారు. కార్యక్రమాలు ప్రారంభమయ్యేలా జాతీయ పతాకంను ఇంకొల్లు ఎస్ఐ వి.రాంబాబు, యుటియఫ్ పతాకంను జిల్లా అధ్యక్షులు ఎస్.రవి, బాలోత్సవం 2018 పతాకంను కొమ్మోజు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ర్యాలీని జెండా ఊపి జిల్లా ప్రధానకార్యదర్శి పి. రమణారెడ్డి ప్రారంభించినారు. గ్రామవీధులలో జరిగిన బాలోత్సవం నకు ప్రజలనుండి విశేష స్పందన, ఆధరణ లభించినది, ప్రశంశ లందుకున్నది. ప్రారంభసభలో జిల్లా అకడమిక్‌సెల్ కన్వీనర్ అధ్యక్షోపన్యాసం చేయుచూ, మన పాఠశాలల్లో చదివే పిల్లలకు ఆనందమైన, వారికిష్టమైన కార్యక్రమాలు నిర్వహించి, వారిలోని అంతర్గత శక్తులను వెలికితీయుటకు, వారిలోని సృజనకు పదును పెట్టుటకు, పిల్లలలో ఒత్తిడిని తగ్గించుటకు, కనీసం రెండు రోజుల పాటు ఆనందంగా, హాయిగా ఉండి, లేత మనసులు సంతోషంగా గడిపి బాలోత్సవ జ్ఞాపకాలను పదిల పరుచుకోవడానికి, ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని చాటడమే ఈ బాలోత్సవం-2018 యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలను ఉత్సాహపరిచినారు. యుటియఫ్ బాలోత్సవం-2018ని లాంఛనంగా ప్రారంభించినారు. ఈ ప్రారంభ సభలో స్థానిక పాఠశాల హెచ్ఎం మరియు ఇతర పాఠశాలల హెచ్ఎంలు, ఇంకొల్లు ఎంఇఓ పెద్ద సంఖ్యలో బాలబాలికలు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, జిల్లా ఆఫీస్ బేరర్స్, ఆడిట్ కమిటీ కన్వీనర్ మరియు ఆయా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేదికను పంచుకున్నారు. ఇంకొల్లు ప్రధానకార్యదర్శి కె.నాగేశ్వరరావు వందన సమర్పణతో ముగిసింది.

అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. సాంస్కృతిక అంశాలలో పోటీలు ప్రజలను ఆకర్షించాయి. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు బి.వి.రామన్ 'మ్యాజిక్ షో" పిల్లల్ని ఆలోచింపజేసినది, అబ్బురపరచినది.

(తరువాయి 16వ పేజీలో)








# ఉపాధ్యాయుల ఆన్‌లైన్ కష్టాలు



రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొనే దిశగా ఇచ్చిన ఉత్తర్వులను అమలుచేసేందుకు పాఠశాల విద్యాశాఖ చేసే కృషిలో భాగంగా రాష్ట్రంలోని పాఠశాలల్లో అడ్మిషన్లు మొదలు పదవతరగతి పబ్లిక్ పరీక్షల వరకూ అన్ని అంశాలను ఆన్‌లైన్ చేయవలసినదిగా ఎప్పటికప్పుడు ఆయా అంశాలకు సంబంధించి ఉత్తర్వులు విడుదల చేయుచున్నారు. విద్యాశాఖ విడుదల చేసే ఉత్తర్వులు ఉపాధ్యాయ వర్గాలను పెనుఒత్తిడికి గురిచేస్తున్నాయంటే అతిశయోక్తిలేదు. ఒత్తిడితో,పనిభారంతో కొంతమంది ఉపాధ్యాయులు అనారోగ్యం పాలవుతున్నారు.

కంప్యూటర్ నాలెడ్జ్ లేని ఉపాధ్యాయులు నెట్‌సెంటర్ల చుట్టూ తిరుగుతూ వేలాదిరూపాయలు నష్టపోతున్నారు. ఆశ్చర్యకరంగా కొంతమంది ఉపాధ్యాయినులు వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవడం కూడా జరుగుతుంది.



**ఎస్.పి.మనోహర్‌కుమార్**
UTF కృష్ణా జిల్లా అధ్యక్షులు

పాఠశాల సమయంలో ఏ ఉపాధ్యాయుడినైనా ఏంచేస్తున్నారు? అని ప్రశ్నిస్తే వారినుంచి మొదటిగా వచ్చే సమాధానం ' రికార్డులు రాస్తున్నామనో లేక డేటా ఆన్‌లైన్' చేస్తున్నామనో సమాధానం వస్తుంది. క్లాసులో ఉన్నాననో, పాఠాలు చెబుతున్నానో చెప్పాల్సిన ఉపాధ్యాయులు రికార్డులతో, కంప్యూటర్ ఆన్‌లైన్ చేయడంతో కుస్తీపడే ఏర్పడింది. ఉపాధ్యాయులు పాఠశాలల్లో జరిగే మధ్యాహ్న భోజన వివరాలను 'ప్రత్యేక యాప్'ద్వారా ప్రతిరోజూ సమాచారాన్ని పంపించాలి. విద్యార్థి పాఠశాలలో అడ్మిషన్ పొందితే పాఠశాల విద్యాశాఖ సియస్‌సి వెబ్‌సైట్‌లో నమోదుచేయాలి. విద్యార్థికి టి.సి ఇష్యూచేసినా వెబ్‌సైట్‌లో నమోదుచేయాలి. ఇక ఉపాధ్యాయలుకు భారంగా మారిన సిసిఇ విద్యావిధానంలో విద్యార్థుల మార్కులను ఎప్పడికప్పుడు వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. ప్రతి విద్యార్థియొక్క వివరాలను జూలై నెలాఖరునాటికి అప్‌డేట్ చేయాలి. విద్యార్థి ఆధార్ నెంబర్ అందుబాటులో లేకపోతే విద్యార్థికి ఆధార్‌నెంబర్ ఇప్పించేదిశగా ఉపాధ్యాయులే కృషిచేయాల్సిన పరిస్థితి. లేకపోతే పాఠశాల రోల్ సంఖ్యలో ఆధార్ నెంబర్‌లేని విద్యార్థులు నమోదుకారు. పాఠశాలలో జరిగే ప్రతికార్యక్రమంను వాట్స్ఆప్ ద్వారా ఆయా మండల విద్యాశాఖాధికారులకు, డెప్యూటి ఎడ్యుకేషనల్ అధికారులకు ఫోటోలు మరియు సమాచారాన్ని ప్రతిరోజూ పంపించాలి. బయోమెట్రిక్ హాజరు ద్వారా ప్రతిరోజూ ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరును నమోదుచేయాలి. ఉన్నత పాఠశాలల్లో హాజరు నమోదుకే ఉదయం మొదటి పిరియడ్ హరించుకుపోతుంది. నాసిరకం బయోమెట్రిక్ యంత్రాలతో ఉపాధ్యాయులు పడే ఇబ్బందులు వర్ణనాతీతం. పదవ తరగతి నామినోల్స్‌ను సైతం ఆన్‌లైన్‌లోనే సబ్మిట్ చేస్తున్నాం. ఈవిద్యాసంవత్సరం సబ్మిట్ చేసే ఆఖరుతేదీ వరకూ వెబ్‌సైట్ తెరుచుకోని పరిస్థితి ఏర్పడింది. డేటా సరిగా సబ్‌మిట్ కాకపోవడం పదినిమిషాలు పనిచేస్తే 'ఎర్రర్ డేటా' రావడం, విద్యార్థుల ఫోటోలు మరియు సంతకాలు అప్‌లోడ్ కాకపోవడంతో రోజులతరబడి ఆన్‌లైన్ పనిలోనే పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడిపేశారు.

ఇక ఉపాధ్యాయుల వ్యక్తిగత అంశాలు చూస్తే ఉపాధ్యాయుడు సెలవుపెట్టాలంటే ' ఏపి టెల్స్' యాప్ ద్వారా సబ్మిట్ చేయాలి. అలా చేయకుండా పాఠశాలకు సెలవుపెడితే సియస్‌సి నుంచి 'మీరు ఈ రోజు పాఠశాలలో బయోమెట్రిక్ హాజరు నమోదుచేయలేదు ఉపాధ్యాయుల మొబైల్స్‌కు మెసేజ్ లు వస్తున్నాయి. ఈ మెసేజ్‌లు మొదట్లో పాఠశాలకు సెలవురోజుల్లోకూడా రావడం హస్యాస్పదం. ఉపా ధ్యాయులు అరపూట సెలవుపెట్టు కోవాలంటే 'ఏపిటెల్స్' యాప్‌లో అవకాశం లేకపోవడం గమనిస్తే పూర్తిస్థాయిలో యాప్‌ను అభివృద్ధి చేయలేదన్న విషయం అర్థం అవుతుంది. ఇందులో కీలకంగాఉన్న ఒన్‌టైం పాస్‌వర్డ్‌లు ఒక్కోసారి మొబైల్‌కు రావడం లేని పరిస్థితి ఉంది. అదేవిధంగా రూ. 50,000/- పైబడి ఉపాధ్యాయుల మెడికల్ రీయంబర్స్‌మెంట్ ప్రతిపాదనలు పంపించాలంటే తప్పనిసరిగా సియస్‌సి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సిందే. దీనిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకుండానే ఉపాధ్యాయులందరూ ఆన్‌లైన్‌లో పంపించాలనే నిబంధన విధించడం జరిగింది. ఏదో రకంగా నెట్‌సెంటర్ చుట్టూ తిరిగి ప్రతిపాదనలు అన్‌లైన్ చేయగలిగితే వాటిని ఫార్వర్డ్ చేయవలసిన అధికారికి అవగాహన లేక నెలల తరబడి అవి వారివద్దనే పెండింగ్‌లో ఉంటున్నాయి. మన సంఘం ప్రాతినిధ్యం మేరకు రిటైర్డ్ ఉపాధ్యాయులు మాన్యువల్‌గా మెడికల్ రీయింబర్స్ మెంట్ ప్రతిపాదనలు పంపుకునే అవకాశం కల్పించబడింది. ఉపా ధ్యాయులు విదేశాలకు వెళ్లడానికి కావలసిన పాస్‌పోర్టు, అలాగే వీసా కావాలంటే ఆన్‌లైన్‌లో ప్రతిపాదనలు ముందుగా మాన్యువల్‌గా తయారుచేసుకొని సంబంధిత అధికారి వారి సంతకం అనంతరం ఆన్‌లైన్ చేయాలి.

ప్రభుత్వం నిర్దేశించిన దిశగా విద్యాశాఖ డిజిటల్ విధానాల్ని ప్రవేశపెట్టడం హర్షణీయమేకానీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకుండా ఆయా యాప్‌లను విడుదలచేయడం, వీటితో ఉపాధ్యాయులు ఇబ్బందిపడటం జరుగుతుంది. నేటికీ ఉపాధ్యాయులలో ఆండ్రాయిడ్ ఫోన్లను వాడని మరియు ఉపయోగించడం రాని ఉపాధ్యాయులు ఇంకా ఉన్నారు. వీరు తమతోటి ఉపాధ్యాయ సిబ్బందిపైన ఆధారపడి సంబంధిత సమాచారాన్ని పంపుచున్నారు. కంప్యూటర్ సమర్థవంతంగా ఉపయోగించడం రానివారు నెట్‌సెంటర్ల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,ధనాన్ని నష్టపోతున్నారు. పాఠశాలలో కంప్యూటర్ ఉపాధ్యాయులను నియమించకుండా ఉపాధ్యాయులను ఇంత వత్తిడికి గురిచేయడం సమంజసం కాదు.

పాఠశాలవిద్యాశాఖ వెబ్‌సైట్‌లో పాఠశాల లాగిన్‌లోకి వెళ్ళినపుడు, ఆపాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులందరిపేర్లు కూడా ఒక్కోసారి కనపడని పరిస్థితి. ఇలా పేరు మిస్ అయితే మెడికల్ రీయింబర్స్‌మెంట్ ప్రతిపాదనలు, విదేశాలకు వెళ్ళడానికి పాస్‌పోర్టు వీసా ప్రతిపాదనలు పంపుకొనే వీలు లేదు. దానికోసం సంఘం ద్వారా పాఠశాల విద్యాశాఖ ఐటిసెల్‌ను సంప్రదించి సరిచేసుకోవాలి. ఒక్కోసారి ఉపాధ్యాయుల మొబైల్స్ నెంబర్ మారితే వాటినికూడా పాఠశాల విద్యాశాఖలో వెంటనే అప్‌డేట్ చేయించు కోవాలి. సిసిఇ విద్యావిధానంలో విద్యార్థుల మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం. ప్రతిసంవత్సరం పాఠశాలల సమాచారం యూడైస్ ను సైతం ఆన్ లైన్‌లో సమర్పించడం జరుగుతుంది. వీటికి తోడు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన లెక్కలు, విద్యార్థుల ప్రాజెక్ట్ వర్క్, క్లాస్‌రూం వర్క్, ఆరోగ్యటీకాలు, స్వచ్ఛత కార్యక్రమాలు, టాయిలెట్ల స్వేలు, ర్యాలీలు, మండలస్థాయి, జిల్లాస్థాయి సమీక్షా సమావేశాలు, శిక్షణాతరగతులకు హాజరు, జన్మభూమిలో నోడల్ ఆఫీసర్లుగా ఉపాధ్యాయులు, వివిధ కార్యక్రమాల పేరుతో ఆదివారాలు పాఠశాలలను పనిచేయించడం వంటివి ఉపాధ్యాయులను తీవ్ర వత్తిడికి గురిచేస్తున్నాయి.

పాఠశాలలో విద్యాబోధన చేయాల్సిన ఉపాధ్యాయులు రికార్డ్ అసిస్టెంట్‌లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా మారారు. చదువు,చెప్పడం కన్నా బోధనేతర పనులకే సమయం సరిపోవడంలేదు. ప్రభుత్వం ఇలాంటి విధానాలతో అరకొర సాంకేతికతను ప్రవేశపెట్టి అటు ఉపాధ్యాయులకు విద్యార్థులకు విలువైన సమయం వృధాకావడానికి కారణమవుతుంది. పూర్తిస్థాయి సాంకేతికతను అభివృద్ధిచేసిన తరువాతే ఆయా ప్రోగ్రామ్‌లను వినియోగంలోకి తీసుకొనివస్తే అది పాఠశాల విద్యాశాఖ పని మరింత తేలికయ్యే విధంగా ఉంటుంది. వాటిని వినియోగించుకొనే విధానాన్ని కూడా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అలాకాకుండా అరకొర ప్రోగ్రామ్‌లు, యాప్‌లతో సాంకేతికతను వినియోగంలోకి తెచ్చి ఉపాధ్యాయులకు అదేవిధంగా పాఠశాల విద్యాశాఖకు తీవ్రనష్టం తీసుకొస్తుంది.

(14వ పేజీ తరువాయి)

## బాలోత్సవం – 2018

జనవరి 13న రెండవ రోజు కార్యక్రమాలను జిల్లాశాఖ గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయు లు ప్రారంభించారు. క్విజ్, సాంస్కృతిక పోటీలు అంశములు జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో ఏకపాత్రాభినయం పోటీ కొనసాగాయి. సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కె.నరసారెడ్డి నిర్వహణలో 8 పాఠశాలల నుండి విద్యార్థులు స్వయంగా తయారుచేసిన టిఎల్ఎం ను అద్భుతంగా ప్రదర్శించినారు. రెండవ రోజున 125మంది ఉపాధ్యాయులు, 500మంది విద్యార్థులు పాల్గొన్నారు.

– రెండు రోజులలో వ్యాసరచన, వకృత్వం, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను కె.కమలేశ్వర రావు పర్యవేక్షించినారు. ఈ సందర్భంగా ఎస్‌విడివి ప్రసాదు రచించిన బాలోత్సవం గేయం 9వ తరగతి విద్యార్థి రాగయుక్తంగా ఆలాపించి సభికులను ఆకర్షించింది.

– పి.అమరలింగం యుటియఫ్ భావాలను బాల్సోతవంనకు అన్వయించి "పద్యకుసుమాలను" రచించి వేదికమీద విన్పించారు.

– ముగింపు సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, బాలికలందరు అబ్దుల్ కలాం, స్టీఫెన్‌లాంటి మేధావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తేడాను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు స్వేచ్ఛ ఎక్కువ, ఒత్తిడి తక్కువగా వుంటుందని చెప్పారు. ముగింపు సభకు ఇంకొల్లు శాఖ అధ్యక్షులు పి.సత్యనారాయణ స్వాగతం పలుకగా కొమ్మోజు అధ్యక్షత వహించారు.

– ఈ ముగింపు సభలో ఇంకొల్లు ఎంపిపి మెహర్‌తాజ్, ఇంకొల్లు ఎస్ఐ, మాజీ ఎంపిపి ఎం.హనుమంతరావు, ఎఎంసి మాజీ చైర్మెన్ కె.నాయుడమ్మ, టి.సుబ్బారావు, రసూల్, జిల్లాశాఖ యుటియఫ్ నాయకులు, మండలాల కార్యకర్తలు, ఉపాధ్యాయ దాతలు జి.ప్రభాకర్, జె.ప్రభాకరరావు, వి. వీర నారాయణ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేయబడినవి.

### బాలోత్సవం లక్ష్యం!

ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సృజనాత్మ కతను వెలికి తీయడం, వివిధ రకాల టాలెంట్‌ను అభివృద్ధి చేయడం తోపాటు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఉపయోగపడింది.

పాల్గొన్న ఉపాధ్యాయులు, ప్రజలు వారివారి గ్రామాల్లో పాఠశా లల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.

కేవలం పరీక్షల మార్కులు, గ్రేడుల ఒత్తిడితో నడుస్తూ కార్పొరేట్ చదువుకి భిన్నంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో బహుముఖ ప్రావీణ్యం, ఆత్మ విశ్వాసం, మానసిక వికాసం కలిగేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయానేది ఋజువు అయింది.

ఉపాధ్యాయుల్లో ఆసక్తి గలచోట ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని పాఠశాలల్లో జరిగితే ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. యుటియఫ్ దీన్ని విస్తృతంగా నిర్వహించేలా ప్రధాన కర్తవ్యంగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి.



# నేర్చుకోవడంలో స్వేచ్ఛా స్నేహం
## (ఒక సంఘటన)

**పిల్లలు నేర్చుకోవడంలో స్వేచ్ఛ, స్నేహం ఎలా ప్రభావం చూపిస్తాయో ఒక సంఘటన వివరిస్తాను...**

**నే**ను కొత్తగా ఆ స్కూల్లో చేరాను. నెలరోజులైంది. ఒక తల్లి 7 సంవత్సరాల పాపను తీసుకొని నా దగ్గర కొచ్చింది. "సార్! ఈ పిల్ల నా కూతురు. బడికి వెళ్లనంటూ మొండికేస్తున్నది. గత సంవత్సరం నాలుగు రోజులు బడికి వెళ్ళింది. టీచర్ కొట్టిందంటూ బడి మానేసింది. ఎలాగైనా మీరే దీన్ని దారిలో పెట్టాలి" అంటూ దీనంగా అడిగింది.

నేను ఆ పాపను నవ్వుతూ పలకరించాను. "రేపటి నుండి బడికి రా, నేను కొట్టను భయపెట్టను. నీకిష్టంలేకపోతే చదువుకూడా చెప్పను. నీవు ఆడుకొంటూ ఉండవచ్చు. సరేనా"

సరేనంటూ తల ఊపింది. ఆ పాపపేరు మీనా.

మరుసటిరోజు అందరికంటే ముందుగా బడికివచ్చింది. కాని నా క్లాసులో పది నిముషాలు కూడా కూర్చోలేదు. బయటికి వెళ్ళిపోయింది. 5,6 తరగతుల్లో ఉన్న తన అక్కల దగ్గర కూర్చోసాగింది. అప్పుడప్పుడు నా గది ముందు బయట ఒక్కతే అడుకొంటూ నన్ను ఓ కంట గమనిస్తూ ఉండేది. విషయం నాకర్థమయింది. కొట్టనని భయపెట్టనని, ఇష్టమొచ్చినంతసేపు అడుకోవచ్చని నేను చెప్పిన మాటల్లో నిజమెంతో తెలుసుకోడానికి మీనా నన్ను పరీక్షిస్తూ ఉంది. నేను కూడా మీనా పెట్టిన పరీక్షలో ఓడిపో కూడదను కున్నాను. కాని బడిలో ఇతర టీచర్లకు ఇదొక సమస్యగా మారింది.



సి.వి. కృష్ణయ్య
**జనవిజ్ఞాన వేదిక**

''ఇలా పిల్లల్ని స్వేచ్ఛగా వదిలేస్తే ఎలా? క్లాసులో కూర్చోపెట్టుకోండి. లేదా ఇంటికి పంపండి. ఈ పిల్లను చూసి మిగిలిన పిల్లలుకూడా చెడిపోతారు. పిల్లల్ని నెత్తిన ఎక్కించుకొంటున్నారు. మీ క్లాసు గోల భరించలేకున్నాం. నాలుగు తగిలించకుంటే పిల్లలు వింటారా" అంటూ నన్ను ఒత్తిడి చేయ సాగారు. నేను మరో రెండు రోజులు ఆగండి అంటూ బ్రతిమిలాడు కోసాగాను. పదిహేను రోజులైంది. పదహారోరోజు "నాకూ చదువు చెప్పు" అంటూ మీనా నా దగ్గరకొచ్చి కూర్చున్నది – నేను తేటతెలుగు –1 పుస్తకం (జనవిజ్ఞాన వేదిక తయారుచేసిన పుస్తకం) ఇచ్చి చూడమన్నాను. కొద్దిసేపు పుస్తకాన్ని తిరగేసింది. "ఎలా చదువుకోవాలో నేర్పు" అంటూ పుస్తకం నా చేతికిచ్చింది. నేను మొదటి పాఠంలో అక్షరాలు పరిచయం చేసి ఎలా చదవాలో వివరించాను.

'నీ ఇష్టం ఎక్కడ కూర్చుంటావో ఎలా చదువుకొంటావో నాకు మాత్రం పాఠం గడగడ చదివి వినిపించాలి. ఆ పాఠంలో పదాలను నేను చెబితే విని చూడకుండా రాయాలి' అని చెప్పాను.

పుస్తకం తీసుకొని వెళ్ళింది. సాయంకాలానికి మొదటి పాఠం చదివి, తప్పులు లేకుండా రాసింది.

ఇలా ఒక్కో పాఠానికి రెండురోజులు, మూడు రోజులు సమయం తీసుకొని 3 నెలల్లో ఒకటవ వాచకం పూర్తిచేసింది. ఆ పాప వేగాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆ పాపను అలాగే వదిలేసి ఏం జరుగుతుందో పరిశీలించాలని అనుకున్నాను.

నేను రెండో తరగతి వాచకం ఇచ్చాను. సంవత్సరం చివరినాటికి రెండో వాచకంకూడా పూర్తిచేసింది. వేసవి సెలవులు వచ్చాయి. చివరి రోజు పిల్లలందరికి నేను చిన్నచిన్న కథల పుస్తకాలు ఇచ్చాను.

సెలవులు ముగిసాయి. మరుసటి విద్యా సంవత్సరం ప్రారంభ మయ్యింది. రెండో రోజు మీనా తల్లి నా దగ్గరకొచ్చింది.

"సార్ మీనా ఎన్నో తరగతి" అంటూ ప్రశ్నించింది. "మీనా రెండో తరగతే గదా" అని జవాబిచ్చాను. "మీనా రెండో తరగతి వాచకం పూర్తిచేసిందిగదా! అంతేగాదు సెలవుల్లో మీనా తన అక్కల దగ్గరున్న ఐదు ఆరు తరగతుల పుస్తకాలన్నీ చదివింది. అందులో ఉండే విషయాల గురించి అక్కలనడిగితే వాళ్ళు చెప్పేవాళ్ళుకాదు. ఒక్క సంవత్సరం లో మీనా ఇవన్నీ ఎలా నేర్చుకొన్నది" అంటూ ఆశ్చర్యంగా అడిగింది. "ఆసక్తి ఉంటే ఒకటి రెండు సంవత్సరాలలో చదవడం నేర్చుకోవచ్చు. రాయడం పూర్తిగా రాదు. లెక్కలు కూడికలతోపాటు తీసివేతలు గుణకారాలు నేర్చుకోవాలి. సోషల్ సైన్సు పుస్తకాలలో ఉండే విషయాలు అర్థం చేసుకోవాలంటే తగిన వయస్సు ఉండాలి" అని వివరించాను.

మీనా నా దగ్గరే రెండో తరగతిలో కొనసాగింది.

నేను చిన్న చిన్న పుస్తకాలచ్చి వాటిని చదివి అందులో ఉన్న కథలు చెప్పమనేవాడిని – తరగతిలో గలభా భరించలేక చెవ్వులు మూసుకొని, బయటికెళ్ళి ఏకాంతంలో చదువుకొంటూ ఆనందించసాగింది. పిల్లలకు చదువు చెప్పడంలోను లెర్నింగ్ మెటీరియల్ తయారు చేయడంలోనూ నాకు సలహాలిస్తూ ఉండేది.

×××

పై సంఘటనను విశ్లేషించిచూద్దాం. మీనా అంతవేగంగా ఎలా నేర్చుకొన్నది? తరగతి గదిలో నాతోపాటు కూర్చుని ఉన్న పిల్లలకంటే ఎంతో ముదుకు వెళ్ళిపోయింది. ఎందుకని?

నేను ఆ స్వేచ్ఛ ఇవ్వకుండా నిర్బంధంగా నా గదిలో కూర్చో బెట్టుకొని ఉంటే ఏమి జరిగేది? బహుశ బడి మానుకొని ఉండేది.

నిర్బంధంలేదు. భయంలేదు. ఎక్కడైనా కూర్చోవచ్చు. తన ఇష్ట మొచ్చినప్పుడు ఇష్టమైన విధంగా చదువుకోవచ్చు. నా దగ్గర స్నేహంతో కూడిన చనువు ఏర్పడింది. అందుకే నేర్చుకొన్నది. అయినా స్వేచ్ఛ, ఇష్టం, స్నేహం ఉన్నంతమాత్రాన పిల్లలు ఎందుకు చదవాలి?

పిల్లలకు నిరంతరం ప్రతిదాన్ని తెలుసుకోవాలని, జయించాలని ఉంటుంది-సవాళ్ళు స్వీకరించడం వారికిష్టం- ఒక కొత్త విషయాన్ని వాళ్ళముందు ఉంచాం - దాన్ని సవాలుగా స్వీకరిస్తారు - అయితే పిల్లలంతా అలా సవాలుగా స్వీకరించి ఎందుకు నేర్చుకోరు?

వాళ్ళ మీద అనేక రకాలుగా వత్తిడి ఉంటుంది. టీచర్ చెప్పినట్లే వినాలి. టీచర్ చెప్పినప్పుడే వినాలి. ఎక్కడ కూర్చోమంటే అక్కడే కూర్చోవాలి. ఏమి నేర్చుకోమంటే అదే నేర్చుకోవాలి. అంతా పద్ధతిగా జరిగిపోవాలి. ఇది టీచర్‌కు సౌకర్యంగా ఉంటుంది. లోపల పిల్లల మనస్సుల్లో జరుగుతున్న ప్రతిఘటన వ్యతిరేకత గమనించం. పిల్లలు చాలా బలహీనులని వారి ఇష్టాయిష్టాలకు అంత ప్రాధాన్యత ఇవ్వనవసరం లేదని భావిస్తాం. మనం కొన్ని పద్ధతులు రూపొందించుకొన్నాం. వాటిని దాటడానికి అంగీకరించం.

మీనా అంతతొందరగా నేర్చుకోడానికి 7 సం॥ వయస్సు కూడా ఒక కారణం. 6 సం॥ పిల్లలకు టీచర్ చెప్పింది విని అర్థం చేసుకునే శక్తి తక్కువగా ఉంటుంది. ఒక విషయం మీద ఎక్కువసేపు మనస్సు పెట్టలేరు. 1వ తరగతికి 7 సం॥ వయస్సు ఉండడం శాస్త్రీయం. మీనా లాంటి వారు ఎవరో ఒక్కరూ ఇద్దరూ అలా నేర్చుకొంటారేమో గాని అందరికీ అది సాధ్యం అవుతుందా అనే సందేహం రావచ్చు.

నేను చాలామంది పిల్లల్ని గమనించాను. తెలుగురాని ఇంగ్లీషు మీడియం పిల్లలు 3,4 తరగతుల్లో వేగంగా తెలుగు నేర్చుకోగలరు. 6వ సంవత్సరం వయస్సులో ఒక సంవత్సరంలో నేర్చుకొన్న చదువు 7 లేదా 8 సం॥ల పిల్లలు ఒక్క నెలలో నేర్చుకొన్న విద్యార్థులను నేను చాలామందిని చూశాను. ఐదు ఆరు సంవత్సరాల పిల్లలకంటే 8,9 సం॥ల పిల్లలు చాలా త్వరగా నేర్చుకొంటారు. 1,2 తరగతుల్లో వాళ్లపై వత్తిడి తగ్గించి - 8,9 సం॥ వయస్సులో స్వేచ్ఛనిచ్చి స్వయంగా నేర్చుకొనేటట్లు పురికొల్పడం ఉత్తమం.

పిల్లల్ని ఎక్కువసేపు ఒకేచోట కూర్చొండబెట్టడం పిల్లలకు టీచరుకూ ఒకరకమైన హింస. కొద్దిసేపు వాళ్లను అటూ ఇటూ తిప్పుకొని రావడం అవసరం.

అర్థం చేసుకోవడం, నేర్చుకోవడం మనస్సుకు సంబంధించిన విషయాలు. పిల్లలకు, టీచర్లకు మనస్సు ప్రశాంతంగాను ఆనందంగాను ఉండడం చాలా అవసరం.

పిల్లలకు టీచర్లకూ మధ్య చనువూ, స్నేహం ఉంటేనే అది సాధ్యం.

## సిపిఎస్, ఒపిఎస్ మిత్రులారా రండి!

- ఎం.విజయగౌరి, తూర్పుగోదావరి జిల్లా

పల్లవి : సిపిఎస్, ఒపిఎస్ మిత్రులారా రారండీ!
ఫెంక్షన్ సాధన సమితిగా - ఉద్యమించ ఉరకండీ!
మనమంతా ఒకే కులం - అదే ఉపాధ్యాయ కులం
ఐక్యంగా మనమంతా - ఉద్యమించకదిలండీ!

చరణం : ప్రపంచబ్యాంకు షరతులకు - తలవొగ్గిన పాలకులు
కార్పొరేట్ల సేవలకు - కార్పెట్లు పరుస్తూ
ఉద్యోగుల హక్కులు - కాలరాస్తు ఉన్నారు
ఆర్థిక సంస్కరణలు తెచ్చి - పిఎఫ్ఆర్‌డిఎ బిల్లు తెచ్చి
ఉద్యోగులందర్నీ - కలవరపెడుతున్నారు ॥సిపిఎస్॥

చరణం : 2004 నుండి ఫెంక్షన& - నిధులు కోసేసారు
న్యూ ఫెంక్షన్ స్కీము తెచ్చి - సిపిఎస్‌గా ముద్రవేసి
జీవితకాలం పనిచేస్తే - లేదు లేదు ఫెంక్షన్
ఒక్కరోజు ఎమ్ఎల్ఏ అయినా - ఒక్క రోజు ఎమ్‌పి అయినా..
పూర్తికాలం ఫెంక్షనూ ....-మనకు జీవితకాలం టెన్షనూ....
॥సిపిఎస్॥

చరణం : ఫ్రెండ్లీ ప్రభుత్వమంట - సమస్యలన్నీ చర్చిస్తారంటా...
మూడు నెలల కొక్కసారి - సమీక్షలే చేసేస్తారంట
హామీలు కొండెక్కే - డిఎ బకాయిలటకెక్కే
11వ పిఆర్‌సి - మాట నీటి మూటాయే ॥సిపిఎస్॥

చరణం : మొన్న పెద్ద నోట్ల రద్దు - నిన్న వస్తు సేవలపన్ను
నేడు ఎఫ్ఆర్‌డిఐ బిల్లు - డిపాజిటర్ల ఖాతాలకు చిల్లు
మన ఉద్యోగుల భవిష్యత్తు - కార్పొరేట్లకు తాకట్టు
రండి ఉపాధ్యాయులారా! వారిపై మన బాణాలు ఎక్కుపెడ్దాం!
ఉద్యమ తీవ్రతను తెలియచేద్దాం-ఫెంక్షన్ సాధించి తీరుదాం!

---

## బాలోత్సవ గేయం

- ఎస్.వి.దుర్గ వరప్రసాద్, జె.పంగులూరు, ప్రకాశం

పల్లవి : వందనం వందనం యుటియఫ్ గురువులకు అభివందనం
క్రమశిక్షణ, నిబద్ధతను పాటించే యుటియఫ్
అధ్యయనం-అధ్యాపనం-సామాజికస్పృహ కల్గిన యూనియన్ యుటియఫ్

విద్యార్థుల అంతర్గత నైపుణ్యం వెలికితీసే బాలోత్సవం
బాలల్లో ఒత్తిడిని దూరంచేసి ఆనందానికి చేరువుచేసే
బాలోత్సవం ॥వందనం॥

చరణం : వక్తృత్వంతో మాలోని వాక్పటిమను వెలికితీశారు
వ్యాసరచనతో మాలో ఆచనలే రేకెత్తిస్తారు
చిత్రలేఖనంతో రంగుల ప్రపంచాన్ని ఆవిష్కరించారు
క్విజ్ ద్వారా విజ్ఞాన సంపత్తిని బహిర్గతం చేస్తారు
॥వందనం॥

చరణం : ఏక పాత్రల్లో మమ్ము మేము నిరూపించుకుంటాం
నృత్యాలద్వారా మా ఆనందాన్ని అవధులు దాటిస్తాం
॥బాలోత్సవం॥

సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్స్, నాటికలు
ఎన్నెన్నో పోటీలలో ముందుగానిలుస్తాం ॥వందనం॥

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,
ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **నేను ఐటిడిఏ నుండి వేతన రక్షణతో పంచాయితీ రాజ్ పాఠశాలలో డిఎస్‌సి ద్వారా నియమించబడ్డాను. ప్రమోషన్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం, పిఎఫ్ తదితర సౌకర్యాలకోసం నా సర్వీసును ఎలా పరిగణిస్తారు.**

**-పి.గంగాభవాని, ఏలేశ్వరం, తూ॥గో॥**

జవాబు : వేతన రక్షణ పొందిన మీ పాత సర్వీస్ పెన్షన్‌ను లెక్కలోకి తీసుకోబడుతుంది. మిగిలిన అన్ని సౌకర్యాలకు నూతన సర్వీసునే పరిగణలోకి తీసు కుంటారు.

ప్రశ్న : **ఆదాయపు పన్నులో హెచ్ఆర్ఏ, గృహఋణం రెండూ మినహాయింపు పొందవచ్చా?**

**- బి.నాగరాజు, శ్రీకాకుళం**

జవాబు : పొందవచ్చు. అయితే గృహఋణం పొందిన ఇంటిపై వస్తున్న అద్దెను ఆదాయంగా చూపాలి.

ప్రశ్న : **నేను రూ.30,000/- రాజీవ్ గాంధీ ఈక్విటీ సేవింగ్స్ పథకంలో పెట్టుబడి పెట్టాలని అనుకొంటున్నాను. నాకు ఆదాయపు పన్నులో ఎంత మినహాయింపు వర్తిస్తుంది.**

**- బి.నరసింహామూర్తి, కర్నూలు**

జవాబు : ఆదాయపు పన్నుశాఖ సర్క్యులర్ నం.29/2017; తేది.05.12.2017 ప్రకారం 2017 మార్చి 31లోపు ఈ పథకంలో పెట్టిన వారికి మాత్రమే ఆదాయపు పన్ను మినహాయింపు వర్తిస్తుంది. కాబట్టి మీకు మినహాయింపు అవకాశం లేదు.

ప్రశ్న : **ఒక ఉద్యోగి ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్నారు. తన వేతనాదయంతో పాటు ఫ్యామిలీ పెన్షన్ కూడా పన్ను లెక్కించాలా?**

**- వి.ఆర్.కె.రాధాకృష్ణ, తిరుపతి**

జవాబు : లెక్కించాలి. ఫ్యామిలీ పెన్షన్‌ను ఇతర ఆదాయంగా చూపి పన్ను లెక్కించాలి.

ప్రశ్న : **పెన్షనర్లకు హెచ్ఆర్ఏ ఉండదు కదా! అద్దె ఇంట్లో ఉంటున్న పెన్షనర్ రాయితీ పొందగలరా?**

**- బి.సీతారామయ్య, పొన్నూరు, గుంటూరు జిల్లా**

జవాబు : పొందవచ్చు. అతని ఆదాయంలో 10%కన్న ఎక్కువగా చెల్లించిన ఇంటి అద్దె లేదా ఆదాయంలో 25% లేదా నెలకు రూ.5000/-లలో ఏది తక్కువైతే అది ఆదాయపు పన్ను చట్టంనందలి సెక్షన్ 80జిజి క్రింద మినహాయింపు పొందవచ్చు.

ప్రశ్న : **నేను రూ.57,000/-లు మెడికల్ రీయింబర్స్‌మెంట్ పొందాను. దానిని ఆదాయంలో చూపాలా?**

**- పి.సునీత, ఒంగోలు**

జవాబు : ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 17(2)(V) ప్రకారం రూ.15,000/-లు మించిన మెడికల్ రీయింబర్స్ మెంట్ ఆదాయంగా చూపించాలి. మీరు రూ. 42,000/-లు ఆదాయంగా చూపించాల్సి వుంటుంది.

ప్రశ్న : **నేను గృహఋణం తీసుకొని సంవత్సరానికి రూ. 2,00,000/-లు వడ్డీ చెల్లిస్తున్నాను. ఉద్యోగరీత్యా నేను వేరే ప్రాంతంలో ఉండటం వలన నా ఇల్లు అద్దెకు ఇచ్చాను. అద్దెగా నాకు సంవత్సరానికి రూ.48,000/-లు ఆదాయం వస్తోంది. నేను హెచ్ఆర్ఏ కూడా మినహాయింపు పొందాలంటే నా స్వంత ఇంటి ద్వారా నికరంగా రూ.1,52,000/-లు మాత్రమే మినహా యింపు లభిస్తుందని మా డ్రాయింగ్ అధికారి అంటు న్నారు. వాస్తవమేనా?**

**-బి.కె.నాగమునీంద్ర, కర్నూలు**

జవాబు : మీరు మున్సిపల్ టాక్స్ ఎంత కడుతున్నారో తెలుప లేదు. అందుచేత మున్సిపల్ టాక్స్ రూ.5,000/-లు అనుకొంటే క్రింది విధంగా మినహాయింపు వస్తుంది.

| | | | |
|---|---|---|---|
| ఇంటి అద్దె ద్వారా ఆదాయం | : | రూ. | 48,000/- |
| మున్సిపల్ టాక్స్ | : | రూ. | 5,000/- |
| నికర ఆదాయం | : | రూ. | 43,000/- |
| నికర ఆదాయంపై 30% ప్రామాణిక తగ్గింపు | : | రూ. | 12,900/- |
| నికరంగా మీకు లభిస్తున్న ఆదాయం | : | రూ. | 30,100/- |
| చెల్లిస్తున్న వడ్డీ | : | రూ. | 2,00,000/- |
| మీకు లభించే మినహాయింపు | : | రూ. | 1,69,900/- |

ప్రశ్న : **నేను 31.07.2016న ఉద్యోగ విరమణ చేశాను. నాకు 01.08.2016 నుండి 18 సం॥లు స్కేలు రావాలి. రిటైర్మెంట్ మరుసటి రోజు కాబట్టి వచ్చే అవకాశం ఉందా?**

**-కె.బాలస్వామి, గుంటూరు**

జవాబు : జిఓ నం.235 ఆర్థిక; తేది.27.10.1998 ప్రకారం ఉద్యోగ విరమణ చేసిన మరుసటిరోజు ఉండే ఇంక్రిమెంటు మాత్రమే పెన్షన్‌కు లెక్కించ బడుతుంది. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు వర్తించదు.

ప్రశ్న : **గృహఋణం తీసుకొని వున్నాను. ఇంకా ఇంటి నిర్మాణం పూర్తికాలేదు. బ్యాంక్‌లో ప్రతినెల వడ్డీ చెల్లిస్తున్నాను. ఆదాపు పన్ను మినహాయింపులో వడ్డీ చూపించుకో వచ్చునా?**

**-పి.కృష్ణకుమారి, నెల్లూరు**

జవాబు : ఆదాయపుపన్ను నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాతనే వడ్డీ మినహాయింపు వర్తిస్తుంది. అయితే నిర్మాణంలో ఉన్న సమయంలో చెల్లించిన వడ్డీని నిర్మాణం పూర్తిఅయిన తదుపరి 5 సం॥లలో వాయిదాల ప్రకారం చూపించుకొని మినహాయింపు పొందవచ్చు.

## పాఠకులకు గమనిక

ఇ–మెయిల్ (ikyopadhyaya1975@gmail.com) లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.



# ఎస్ఎస్సి మోడల్ పేపర్ల పంపిణీ

గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం, యుటియఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ స్టడీ సెంటర్ డైరెక్టర్ పరసా శ్రీనివాసరావు సౌజన్యంతో 1400మంది టెన్త్ విద్యార్థులకు యుటియఫ్ ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్లను జనవరి 30న ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, వై.శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పంపిణీ చేశారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, ఆగిరిపల్లి, నందిగామ మండలాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం పర్యవేక్షకులు కాట్రగడ్డ రవీందర్ అధ్యక్షత వహించారు. బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే ఐఏఎస్, ఐపిఎస్‌లకు సెలక్టు అవుతున్నా రని తెలిపారు. ఇంట్లో కరెంటు కూడా లేని నిరుపేద కుటుంబంలో పుట్టిన ముత్యాలరాజు కలెక్టర్ కావడం, ఆత్కూరులో సామాన్య కుటుంబంలో పుట్టిన రాజమౌళి సిఎం ముఖ్యకార్యదర్శిగా పని చేయడమే దానికి నిదర్శనమన్నారు. ఈ నెల రోజులూ టెన్త్ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే 10/10 పాయింట్లు సాధించడం ఖాయమన్నారు.

ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ విలువలతోకూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందనే నమ్మకాన్ని పిల్లల తల్లి దండ్రుల్లో కల్పించాలన్నారు. టెన్త్‌క్లాస్‌లో ఉత్తీర్ణత పెంచడానికి యుటియఫ్ స్టడీ మెటీరియల్‌ను అందిస్తోందని, వెనుకబడిన విద్యా ర్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్‌ను అందించిన దాత పరసా శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితానికి టెన్త్ కీలకమని, పాసైతే ఉన్నత చదువులకు వెళ్లేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ ఏకాగ్రతతో చదువు కోవడం, మంచి ఆహారం తీసుకోవడం, తగినంత సమయం నిద్ర పోవడం వంటి పనులు చేయాలని చెప్పారు. తొలుత డాక్టర్ రాజేశ్వరి ఆహ్వానం పలికారు.

**దాత పరసా శ్రీనివాసరావుకు ఎమ్మెల్సీల సత్కారం :**

పేద విద్యార్థులకు విలువైన స్టడీ మెటీరియల్ పుస్తకాలు ఉచి తంగా అందించడానికి కారకులైన వికెఆర్ పూర్వ విద్యార్థి, ఎస్ఎస్ స్టడీ సెంటర్ డైరెక్టర్ పరసా శ్రీనివాసరావును ఎమ్మెల్సీలు నాగేశ్వర రావు, శ్రీనివాసులురెడ్డి, కొడాలి రాజేశ్వరి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు లవకుశ, ఆర్.శ్రీనివాసరావు మెమెంటోను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ ప్రధానకార్యదర్శి ఉమామహేశ్వరరావు, కార్యదర్శి మరీదు వరప్రసాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం సహాయ కార్యదర్శి అనుమోలు వెంక టేశ్వరరావు, ఎస్ఎస్ స్టడీ సెంటర్ డైరెక్టర్ పి.శ్రీనివాసరావు, హెచ్ఎం జెవిడివి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### స్టడీ మెటీరియల్ పంపిణీ

తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం మండలం యుటియఫ్ మండలశాఖ అధ్యక్షుడు మరియు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కత్తుల ఆనందరావు రిపబ్లిక్‌డే సందర్భంగా నరేంద్ర పురం ఉన్నత పాఠశాల 10వ తరగతి 90మంది విద్యార్థులకు యుటియఫ్ ముద్రించిన ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్లను ఉచితంగా అందజేశారు. వారికి మండలశాఖ అభినందనలు తెలిపారు.

### ఎస్ఎస్సి మోడల్ పేపర్లు విడుదల



యుటియఫ్ ఉరవకొండ ప్రాంతీయ కార్యాలయంలో పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటియఫ్ విద్యార్థుల సంక్షేమం కోసం చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నదని, తక్కువ ధరకు లాభాపేక్ష లేకుండా చేస్తున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎం. సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి, ఉరవకొండ, వజ్రకరూరు విడపనకల్లు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సంజీవ, గోపాల్, శేఖర్, అశోక్‌కుమార్, రఘు, శ్రీధర్, కార్యదర్శులు రాజ శేఖర్, శర్మస్, లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, మైలారు లింగ, దస్తగిరి మోహన్‌బాబు, నాగరాజు, శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూలు విడుదల చేయాలి

మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్స్ అమలుచేయడంలో సర్వీసు రూల్స్‌పై మున్సిపల్‌శాఖ కోరిన వివరణలు వెంటనే ఇవ్వాలని విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ గారికి జనవరి 11వ తేదీన ప్రాతినిధ్యం చేయడమైనది.

### సంక్రాంతి సెలవుల్లో తరగతులు రద్దు చేయాలి

రాష్ట్ర వ్యాప్తితంగా పాఠశాలలకు 12.1.2018నుండి 20.1. 2018వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించగా మున్సిపల్ పాఠశాలల్లో సెలవుల్లో కూడా పదవ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని ఎంఏయుడి నుండి వచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని జనవరి 11వ తేదీన మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి కరికాలవలవన్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలలో గుర్తింపులేని ఆసుపత్రులలో అత్య వసరమైన వైద్యం చేయించుకున్న ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు 200పైగా గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నాయి. సదరు బిల్లులు మంజూరు చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు ఏళ్ళతరబడి పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ కదిలాయి. త్వరలో పరిష్కారం కానున్నాయి.

### డిఎస్‌సి 2008 హామీ పత్రాల ఉపాధ్యాయుల వేతన సవరణ చేయాలి

డిఎస్‌సి 2008లో సెలక్టు అయ్యి హామీ పత్రాలతో ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులకు 10వ పిఆర్‌సిలో వేతన స్థిరీకరణలో జరిగిన అన్యాయాన్ని సవరించాలని, కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అర్హత గలిగిన అందరు ఉపాధ్యాయులకు అమలు చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ మరియు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రగారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### అర్ధంజీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్ సౌకర్యం అందరికీ కల్పించాలి.

జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్ ఉపా ధ్యాయులకు అర్ధజీతపు సెలవు నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పిస్తూ ఇచ్చిన జిఓ 148; తేది.21.08.2017ను 04.05.2010 నుండి రిటైర్ అయిన వారికి కూడా అమలు చేయాలని, ఆర్థిక శాఖ అధికారులకు ప్రాతినిధ్యం చేశాము. ఇదే అంశమై కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అందరికీ వర్తింపజేయాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్రగారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

### ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెచ్‌ఆర్ ఎంఎస్‌లో సమస్యలు పరిష్కరించాలి



ఎయిదెడ్ పాఠశాలల సిబ్బంది వివరాలు హెచ్‌ఆర్‌ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయుటలో అనేక ఆటంకాలు ఉన్నాయని వాటిని పరిష్క రించాలని జిఓ 182లో చూపిన విధంగా పోస్ట్ మంజూరు ఉత్తర్వులు అందుబాటులేని వారికి డిఇఓ సర్టిఫికెట్ లేదా సర్వీస్ రిజిస్టర్ ఆధారంగా అప్‌లోడ్ చేయాలని పాఠశాల విద్యా కమీషనర్ కె.సంధ్యారాణి గారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

హెచ్‌ఆర్‌ఎంఎస్‌లో సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని సిఏఓ వనజ గారికి సూచించారు. సిఏఓ గారు డిటిఏ మరియు డిడిఓలతో మాట్లాడి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్స్ షెడ్యూలు విడుదల

మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ షెడ్యూలు రెండుసార్లు వాయిదా పడిందని, ప్రమోషన్స్‌పై డిఎంఏ నుండి అడిగిన వివరణలు వెంటనే క్లారిఫై చేసి, ప్రమోషన్స్ షెడ్యూలు ఇవ్వాలని మున్సిపల్ శాఖ కార్యదర్శి కరికాలవలవన్ జనవరి 24వ తేదీన కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది. ముఖ్యకార్యదర్శి సానుకూలంగా స్పందించి క్లారిఫికేషన్స్ ఇచ్చి నెలాఖరులోగా షెడ్యూలు ఇస్తామని హామీ ఇచ్చారు.

జనవరి 31వ తేదీన షెడ్యూలు విడుదల అయింది.

### ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించాలి

ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌పై కోర్టులో ఉన్న కేసును త్వరగా పరిష్కారం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శిని కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది. కోర్టులో తీవ్రజాప్యం జరిగే పరిస్థితుల్లో పాత పద్ధతిలో అయిన నెలవారీ ప్రమోషన్స్ అమలు చేయాలని కోరడమైనది.


**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ₹ 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ₹ 11,000 |

**ఐక్య ఉపాధ్యాయ చందా రేట్లు**

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - | ₹ 150 |
| అర్ధదశాబ్ది చందా | - | ₹ 650 |
| దశాబ్ది చందా | - | ₹ 1250 |

# పెన్షన్ సాధన సమితి ధర్నాలు



అనంతపురంలో



కడపలో


కృష్ణాలో



కర్నూలు జిల్లా ఆత్మకూరులో


ప॥గో॥ జిల్లా భీమవరంలో



నెల్లూరులో

# సావిత్రిబాయిపూలే జయంతి సభలు


గుంటూరులో


నెల్లూరులో


తూర్పుగోదావరిలో



ప్రకాశం జిల్లా కందుకూరులో


కృష్ణా జిల్లా విజయవాడలో


శ్రీకాకుళం రణస్థలంలో


విజయనగరం జిల్లా గాజులరేగలో


కర్నూలు జిల్లా అప్సరిలో


అనంతపురంలో

# మైనేని వర్ధంతి సభలు




తూర్పుగోదావరిలో




కృష్ణాలో




చిత్తూరులో



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో



అనంతపురంలో



విజయనగరంలో



కడపలో



విశాఖపట్నంలో



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో



నెల్లూరులో

# సిపిఎస్ రద్దుకోసం తాలూకా కేంద్రాలలో ధర్నాలు

**పెన్షన్ సాధన సమితి పిలుపుమేరకు సిపిఎస్ రద్దుకోసం మొదటి దశ పోరాట కార్యక్రమంగా తాలూకా కేంద్రాలలో ధర్నాలు జనవరి 9న విజయవంతంగా జరిగాయి.**

**శ్రీకాకుళం జిల్లా**

పెన్షన్ సాధన సమితి పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎస్ రద్దు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పెన్షన్ సాధన సమితి కన్వీనర్, జిల్లా జెఏసి చైర్మన్ హనుమంతు అధ్యక్షత వహించారు. హనుమంతు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించకపోతే రాబోవు ఎన్నికలలో తగు గుణపాఠం చెబుతామన్నారు. ఫిబ్రవరి 10న జిల్లా కేంద్రాలలో ధర్నా, మార్చిలో ఛలో అసెంబ్లీ నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, పెన్షన్ సాధన సమితి సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంతోపాటు 14 తాలూకా కేంద్రాలలో ధర్నాలు జరిగాయి.

**తూర్పుగోదావరి జిల్లా**

**ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం**

పెన్షన్ ఉద్యోగుల హక్కు అని, అది యాజమాన్యం ఇచ్చే దయాధర్మ భిక్షం కాదని, సిపియస్ రద్దు కోరుతూ పెన్షన్ సాధన సమితి పిలుపు మేరకు జిల్లాలోని రాజోలు, కొత్తపేట, ముమ్మిడివరం, అమలాపురం, మండపేట, రామచంద్రపురం, రాయవరం, రాజమండ్రి, ధవళేశ్వరం, కోరుకొండ, రంపచోడవరం, చింతూరు, జగ్గంపేట, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, తుని, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, అడ్డతీగలలలో ధర్నాలు జరిగాయి. యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు మరియు జెఏసి సెక్రటరీ జనరల్ ఐ. వెంకటేశ్వరరావు కొత్తపేట, ముమ్మిడివరం, అమలాపురం కేంద్రాలలో జరిగిన ధర్నాలలో పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ కాకినాడలోను, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ జగ్గంపేట, పెద్దాపురంలోను, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఏలేశ్వరం, ప్రత్తిపాడులోను, జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు రామచంద్రపురం, మండపేటలోను, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు రాజమండ్రి, కోరుకొండలోను, ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు రాయవరం కేంద్రంలోను జరిగిన ధర్నాలలో పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**భీమవరంలో**

సిపిఎస్ రద్దు కోరుతూ పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో భీమవరం తాలూకా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరానికి ఏపిఎన్‌జిఓ తాలూకా కార్యదర్శి టి.గోపి అధ్యక్షత వహించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి, పెన్షన్ సాధన సమితి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బి.గోపిమూర్తి మాట్లాడుతూ సామాజిక భద్రతగా ఉన్న పెన్షన్ రద్దు చేయడం, ఆర్థిక సంస్కరణలలో భాగంగా జరిగిందన్నారు. ఈ ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ పట్టాభిరామయ్య, పెన్షన్ సాధన సమితి సభ్య సంఘాల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**తెనాలిలో**

సిపిఎస్ రద్దుకోసం పెన్షన్ సాధన సమితి పిలుపుమేరకు తాలూకా స్థాయి ధర్నా తెనాలి ధర్నా చౌక్‌లో జనవరి 9న జరిగింది. ఈ ధర్నాకు ఏపిఎన్‌జిఓ తెనాలి యూనిట్ అధ్యక్షుడు ఎం.మల్లిఖార్జున రావు అధ్యక్షత వహించారు. ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎల్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అయ్యేంత వరకు పోరాటం కొనసాగించాలన్నారు. సిపిఎస్ ప్రవేశ పెట్టటం రాజకీయంగా తీసుకున్న నిర్ణయంకాబట్టి దానిని రద్దు చేయాల్సిన బాధ్యతకూడా రాజకీయ పార్టీలదే అన్నారు. అసెంబ్లీలో సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానం చేయాలన్నారు. ఈ ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు శాంతారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కేదార్‌నాథ్, ఉదయభాస్కర్, బసవేశ్వరరావు, సందీప్, ట్రెజరీ ఉద్యోగుల సంఘం శ్రీనివాసరావు, గంటాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

సామాజిక భద్రతగా ఉన్న పెన్షన్ రద్దు చేయడం తగదని వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ అన్నారు. అనంతపురం ఆర్‌డిఓ కార్యాలయంవద్ద పెన్షన్ సాధన సమితి నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు సికె నాగేంద్రబాబు, ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య మాట్లాడుతూ సిపిఎస్ రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ ధర్నాలో సాయినాథ్ బాబు, ఓబులేసు, జిలాన్, సిద్దన్న, సుబ్బరాయుడు, శేషు, శ్రీనివాసులు, చంద్రమోహన్, నారాయణ, రమేష్, పురుశురాం, బాలాజి వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఉరవకొండలో**

ఉరవకొండలో పెన్షన్ సాధన సమితి నిర్వహించిన ధర్నాలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి, గోపాల్, సంజీవ, రఘు, శేఖర్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**రాయదుర్గంలో**

రాయదుర్గంలో పెన్షన్ సాధన సమితి నిర్వహించిన ధర్నాలో జిల్లా సహాధ్యక్షుడు గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి వెంకటరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గుంతకల్లులో**

సిపిఎస్ రద్దుకోసం జరిగిన తాలూకాస్థాయి ధర్నాలో రాష్ట్ర

# టీచర్ ఒలింపిక్స్ - 2018




జనవరి 12, 13వ తేదీలలో రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల యందు టీచర్ ఒలింపిక్స్ – 2018 జరిగాయి. ఆటల పోటీలు నిర్వహించారు. ప్రారంభ సభ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన ఓ.ఎన్.జి.సి జి.జి.యం పాండే మాట్లాడుతూ ఓ.ఎన్.జి.సి సి.యస్.ఆర్ ఫండ్స్ నుండి ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. క్రీడలకు కూడా ప్రోత్సాహమిస్తామన్నారు. సభలో రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ , జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, యం. విజయగౌరి, టి.వి.జి.జి.ఆర్.ఆర్. చక్రవర్తి, టి. కామేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు, శివాజీ, ఇ.చైతన్య కిరణ్, ఎ.షరీఫ్, టి.జి.వాషింగ్టన్, యం.ఆర్.సి.మోహన్, ఆర్.వి.రమణమూర్తి, వి.సోనీ, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, కె.వి.వి.నాగేశ్వరరావు, యస్.సరోజినీదేవి, యం.వి.సాయిరామ్, యు.వి.సత్యనారాయణ, కె.ఆదిరెడ్డి, యస్.వీరబాబు, కె.వి.ప్రసాద్‌బాబు, జి.వి.శేషగిరి, ఎ.కిశోర్ కుమార్, బి. ఆంజనేయులు, యం.డి.ఆలీమ్ బేగ్, పి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని పాండే, ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు పి. పుల్లయ్య, యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెస్ఎస్ ప్రసాద్ ఆవిష్కరించారు.





కౌన్సిలర్ శ్రీనివాసులు, రాఘవ, చౌడయ్య, మోహన్‌బాబు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**ధర్మవరంలో**

ధర్మవరంలో జరిగిన తాలూకాస్థాయి ధర్నాలో కోశాధికారి జయ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రాం భూపాల్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

**పెనుగొండలో**

సిపిఎస్ రద్దుకై తాలూకా శాఖ ధర్నాలో భాగంగా పెనుగొండలో జరిగిన ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, నారాయణ స్వామి, రవీంద్ర, నబీ తదితరులు పాల్గొన్నారు.

**మడకశిరలో**

మడకశిరలో సిపిఎస్ రద్దుకోసం జరిగిన ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి మారుతీ ప్రసాద్, మాలింగప్ప, రాష్ట్ర కౌన్సిలర& పుల్లన్న పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**తాడిపత్రిలో**

తాడిపత్రిలో జరిగిన తాలూకా స్థాయి ధర్నాలో జిల్లా కార్యదర్శి రఘునారాయణ, శ్రీరాములు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

**కదిరిలో**

సిపిఎస్ రద్దుకై కదిరిలో జరిగిన తాలూకాస్థాయి ధర్నాలో శ్రీనివాసులు, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణదుర్గంలో**

పెన్షన్ సాధన సమితి పిలుపుమేరకు తాలూకాస్థాయిలో సిపిఎస్ రద్దుకోసం జరిగిన ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

**పుట్టపర్తిలో**

సిపిఎస్ రద్దుకోసం పుట్టపర్తిలో జరిగిన ధర్నాలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌నాయుడు, పలు ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

### యు.టి.ఎఫ్ కాలెండర్ ఆవిష్కరణ



జనవరి 10వ తేదీన కాకినాడ యుటిఎఫ్ హోమ్‌నందు నూతన సంవత్సరం సందర్భముగా యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖచే తయారు చేయబడిన కాలెండర్ ఆవిష్కరణ జరిగింది. జిల్లాకు చెందిన ప్రముఖ వ్యక్తుల చిత్రాలతో కాలెండర్ రూపొందించబడింది. ఈ ఆవిష్కరణలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, డి.వి.రాఘవులు, టివిజిజిఆర్.చక్రవర్తి, టి.కామేశ్వరరావు, యస్.జ్యోతిబసు, యం.ఆర్.సి.మోహన్, యస్.యస్.వి.చలపతి, సి.హెచ్.వి.రమణ, పి.సురేంద్ర కుమార్‌లతో పాటు వినాయక్ కేఫ్ అధినేత పాల్గొన్నారు.

# విజయవంతమైన ఫ్యాప్టో ర్యాలీ - ధర్నాలు

**శ్రీకాకుళం జిల్లా**

**ఉద్యోగుల సంక్షేమం మరిచిన సర్కారు**

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సిఎం ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని ఏపి ఫ్యాప్టో ప్రతినిధులు డిమాండ్ చేశారు. నాలుగేళ్ళుగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని మరిచి, కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జనవరి 29న ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ముందుగా ఎన్జీవో హోం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా కమిటీ చైర్మన్ సన్నశెట్టి రాజశేఖర్, ఫ్యాప్టో జిల్లా కమిటీ సెక్రటరీ రెడ్డి మోహనరావు మాట్లాడుతూ నాలుగేళ్లుగా 10వ పిఆర్‌సి పది నెలల బకాయిలు, ప్రస్తుతం మూడు డిఏలు మంజూరుపై ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యం పై ఫ్యాప్టో పోరాటానికి నడుం బిగించిందన్నారు. ప్రభుత్వం దిగొచ్చేవరకూ ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్పొరేట్ అధిపత్యం కోసం స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టాన్ని తీసుకొస్తోం దన్నారు. తమ డిమాండ్లను సమష్టి పోరాటంతో సాధించుకుంటామని హెచ్చరించారు.

ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు కె.వెంకటేశ్వర్లు, కో-చైర్మన్లు కె.భానుమూర్తి, పేడాడ ప్రభాకరరావు, పి.దాలినాయుడు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ కె.అప్పలరాజు, పేడాల క్రిష్ణారావు, గొంటి గిరిధర్, జి.మల్లేశ్, కోశాధికారి ఎం.వి. రమణ, సిహెచ్.వెంకటేశ్వర్లు, డి.సరస్వతి, ఎస్.వి.రమణమూర్తి, జి.బాలజీ, బొడ్డేపల్లి మోహనరావు, కోత ధర్మారావు, బలివాడ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

**సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి**

గత మూడు సంవత్సరాలుగా అనేక ప్రాతినిధ్యాలు చేసినా ప్రభుత్వం సమస్యలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. విజయనగరంలో జనవరి 29న జరిగిన ఫ్యాప్టో ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ధర్నాకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె.శేషగిరి అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లా డుతూ ఈ పోరాటం ఇంతటితో ఆగదని 'ఛలో రాజధాని' నిర్వహి స్తామన్నారు. ధర్నా శిబిరాన్ని ఫ్యాప్టో నాయకులు ఎ.సదాశివరావు ప్రారంభించారు. ఈ ధర్నాలో ఫ్యాప్టో సంఘాల నేతలు బుకారి బాబు, నర్సింహరావు, డి.శ్యామ్, అమరనాధ్, శ్రీనివాసరావు, డి. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ధర్నాకు ముందు ఉపాధ్యా యులు భారీ ర్యాలీ జరిగింది.

**తూర్పుగోదావరి జిల్లా**

**బోధనేతర పనులను బహిష్కరించండి**

**జిల్లా ఫ్యాప్టో ధర్నాలో ఐ.వి. పిలుపు**

ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్న బోధనేతర పనులను బహిష్కరిచాలని యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు మరియు జెఎసి సెక్రటరీ జనరల్ ఐ. వెంకటేశ్వరరావు జిల్లా ఫ్యాప్టో ధర్నాలో ఉపా ధ్యాయులకు పిలుపునిచ్చారు. పాఠశాలల, ఉపాధ్యాయుల, విద్యా రంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనవరి 29న కాకినాడ కలెక్టరేట్ వద్ద జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగింది. ఐ.వి. మాట్లాడుతూ దేశంలో సెక్యులర్ విలువలకు తూట్లు పొడుస్తూ మతతత్వ శక్తులు రెచ్చిపోతున్నాయన్నారు. అలాగే దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతూ సర్వ సత్తాక అనే పదానికి అర్థాన్ని మార్చేస్తున్నా రన్నారు. శాస్త్రీయ విజ్ఞానం స్థానే మూఢనమ్మకాలను పాఠ్యాంశాలుగా బోధించాలని చూస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పాఠశాలలో బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహించే పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి అరియర్స్ చెల్లించాలని, పి.ఆర్.సి కమిటీని ఏర్పాటు చేయాలని, బకాయిపడిన డిఏలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, హామీ పత్రాల టీచర్లకు వేతన వ్యత్యాసాన్ని సవరిస్తూ ఉత్తర్వులు వెలువరించానలి ఆయన డిమాండ్ చేశారు. మునిసిపల్, ఎయిడెడ్ యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, 100% పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని అన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే బడ్జెట్ సెషన్ నందు అసెంబ్లీని ముట్టడిస్తామని అన్నారు. అనంతరం ఫ్యాప్టో ప్రతినిధి బృందం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ నుండి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, యం. విజయగౌరి, టి.వి.జి.జి.ఆర్.ఆర్. చక్రవర్తి, టి.కామేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు, యస్.జ్యోతిబసు, ఇ.చైతన్యకిరణ్, నల్లి విశ్వనాధ్, యం.ఆర్.సి.మోహన్, ఎ.షరీఫ్, ఆర్.వి.రమణ మూర్తి, వి.సోనీ, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, యం.వి.సాయిరామ్, యస్.సరోజినీదేవి, యు.వి.సత్యనారాయణ, యస్.వీరబాబు, ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి**

ఫ్యాప్టో పిలుపు మేరకు జనవరి 29న జరిగిన ధర్నాకు ఫ్యాప్టో చైర్మన్ బి.గోపీమూర్తి అధ్యక్షత వహించారు. రాష్ట్ర పరిశీలకులుగా విచ్చేసిన ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ సిహెచ్.జోసఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఫ్యాప్టో అనేక సార్లు ముఖ్యమంత్రి, మంత్రులను మరియు అధికారులను కలిసి సమస్యలు వివరించి నప్పటికీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోవడం, ఉపాధ్యా యులకు బోధనేతర పనులు అనేక రూపాల అప్పగిస్తూ బోధనకు దూరం చేస్తున్న ప్రభుత్వ విధానాలు విరమించుకోవాలని డిమాండ్ చేసారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ 10 నెలల పిఆర్‌సి బకాయిలు 5400 కోట్లు రూపాయలు రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం వలన 2 వేల కోట్లు వడ్డీ రూపంలో కోల్పోయారని అన్నారు. 398/- మూల వేతనంతో

పనిచేసిన స్పెషల్ టీచర్ సర్వీసు కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. డిఎస్సీ 2018లో 12370 పోస్టులతో పాటు రేషనలైజేషన్‌లో అదనంగా అవసరమని తేల్చిన 7000 పోస్టులు చేర్చాలన్నారు. మున్సిపల్ టీచర్స్ ప్రమోషన్లు వెంటనే చేపట్టాలన్నారు. ఎయిడెడ్ పోస్టుల భర్తీతో పాటుగా ఎయిడెడ్ టీచర్లకు హెల్త్‌కార్డులు వర్తింప చేయాలన్నారు. ధర్నానుద్దేశించి ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఫ్యాప్టోతోపాటుగా ఆందోళనలో పాల్గొంటామని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. సెక్రటరీ జనరల్ బి.ఏ.సాల్మన్‌రాజు, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ ఫ్యాప్టో కో-చైర్మన్ జి.కృష్ణ, కె.నరహరి, డిప్యూటి సెక్రటరీ జనరల్ టి.రాజబాబు, కోశాధికారి జి.వెంకటేశ్వరరావు, ఫ్యాప్టో నేతలు ఎల్.సాయిశ్రీనివాస్, కె.హరిప్రియ, ఝాన్సి విజయకుమారి, ఐ.రాజగోపాల్, డివిఎవి ప్రసాదరాజు తదితరులు ఈ ధర్నానుద్దేశించి మాట్లాడారు. జి.సుధీర్, కె.కన్నయ్య, బద్దా వెంకట్రావు సంఘీభావం తెలిపారు. ధర్నాకు ముందు ఉపాధ్యాయుల భారీ ర్యాలీ జరిగింది.

**గుంటూరు జిల్లా**

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పోరాట కార్యక్రమాన్ని తీవ్రతరం చేస్తామని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. ఫ్యాప్టో పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో జనవరి 29న జరిగిన ధర్నాలో ఆయన ప్రసంగించారు. సభకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాలవలన విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని, మూఢ విశ్వాసాలు పెంపొందించే కార్యక్రమాలు పాఠశాలల్లో చేయడం సరికాదన్నారు. ధర్నా శిబిరాన్ని ఫ్యాప్టో రాష్ట్ర కోశాధికారి జి.శౌరిరాయలు ప్రారంభించారు.

హనుమంతరావు మాట్లాడుతూ డిఎస్‌సి 2008 టీచర్ల సమస్య పరిష్కరించాలని, అర్ధజీతపు సెలవు నగదుగా మార్చుకొనే సౌకర్యం 2010 నుండి వర్తింపజేయాలని కోరారు. ధర్నాలో ఎన్.రఘురామి రెడ్డి (ఏపిటిఎఫ్), ఆర్.బుర్రియ్య (ఆర్‌యుపిపి), జిల్లా ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ వి.వి.శ్రీనివాసరావు, ఫ్యాప్టో సంఘాల నేతలు ఏవి.రామారావు, కె. నాగమల్లేశ్వరరావు, కె.బసవలింగారావు, ఎమ్‌వి ప్రసాద్, పి. సాంబయ్య, ఎమ్.సుబ్బారావు, ఎస్.రామచంద్రయ్య, కె.వీరాంజనేయులు, సిహెచ్.పద్మావతి, ఎన్‌జిఓ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

### విజయవంతమైన ఫ్యాప్టో జిల్లా ధర్నా

రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు జనవరి 29న నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా ఫ్యాప్టో చైర్మన్, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్. నవకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు పూర్తైనా ఏ ఒక్క సమస్య పరిష్కరించక పోగా కొత్త సమస్యలు సృష్టిస్తుందని పాఠశాల విద్యా వ్యవస్థను కాపాడుకోవడానికి, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మహిళా ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో సమీకరించాలని పిలుపునిచ్చారు. నవకోటేశ్వరరావు మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాల విద్యావ్యవస్థను ప్రభుత్వమే దివాల తీయిస్తుందని, ఆ విధంగా కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, సహాధ్యక్షులు వి.రమాదేవి, కోశాధికారి వి.వి.శేషులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరి, టి.వాసుదేవరావు, జిల్లా కార్యదర్శులు ఎం.కుమారస్వామి, ఎస్. బాబు, బి.వెంకటేశ్వర్లు, ఎన్‌కె నూమాయిష్, ఎంఇ అచ్చయ్య, బి. శివప్రసాదరావు, ఎ.విజయకుమారి, పి.సుభాషిణి, ఎస్.మస్తాన్, పి. మాధవ, ఎన్.మధుసూధనరావు, రాష్ట్ర కౌన్సిలర్లు డి.గోపాల్, ఇ. తిరుపతయ్య, ఫ్యాప్టో సంఘాల నేతలు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

### సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకునే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఫ్యాప్టో నాయకులు హెచ్చరించారు. జనవరి 29న జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఏపి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ధర్నా నిర్వహించింది. ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకుడు పాండురంగవరప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు కేటాయించడంతో తరగతి గదిలో బోధన కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా సెక్రటరీ జనరల్ సోమశేఖరనాయుడు మాట్లాడుతూ ప్రైవేటు సంస్థల అకడమిక్ క్యాలెండర్లను ప్రభుత్వ సంస్థల్లో అమలు చేయడం విద్యారంగానికి పెనుముప్పుగా అభివర్ణించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహంకూడలి వరకు ర్యాలీ నిర్వహించి డిఇఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ సహదేవనాయుడు, ఫ్యాప్టో నాయకులు గంటా మోహన్, సరోత్తమరెడ్డి, చంద్రశేఖర నాయుడు, తులసీనాథం నాయుడు, ముత్యాలరెడ్డి, రమణ, రవీంద్రనాధరెడ్డి, నిర్మల, చెంగల్రాయమందడి, వెంకటముని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీ ముట్టడి

రాష్ట్రంలోని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించక పోతే రాబోయే రోజుల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ హెచ్చరించారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో జనవరి 29న జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. జిల్లా చైర్మన్ హెచ్.తిమ్మన్న అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్‌లో వున్నాయని తెలిపారు. మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ ధర్నాలో

వివిధ సంఘాల నేతలు జి.బసవరాజు, జె.సుధాకర్, ఎస్.ఇస్మాల్, మాణిక్యరాజు, జి.వెంకటేశ్వర్లు, కె.రాజు, మధుసూదనరెడ్డి, కె.కృష్ణ, శ్రీదేవి, నాగమణి, చంద్రశేఖర్, జి.నాగేశ్వరరెడ్డి, కమలాకరణ్, నరసింహులు, రంగన్న, తిమ్మప్ప, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ, ధర్నా విజయవంతం**

ఫ్యాప్టో పిలుపుమేరకు జనవరి 9న అనంతపురంలో ధర్నా సాగింది. ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కార్పొరేటీకరణ చేయడానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదని, రాయితీల గూర్చి పట్టించుకోవడము లేదని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వము చిత్త శుద్ధితో ప్రయత్నించడము లేదన్నారు. మొదటి పిఆర్‌సి 1958లో వేసిందని ఇప్పటికి 5 సం॥లకొక పిఆర్‌సి ప్రకారం 13వ పిఆర్‌సి రావాలని, కాని ప్రభుత్వాలు 11వ పిఆర్‌సికి ఇప్పటికి కమిటీ వేయ లేదని, ఆ ప్రకారం 2 పిఆర్‌సిలు నష్టపోయారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా బకాయిపడ్డ 2 డిఏలను ఇవ్వాలన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్‌వివి రమణ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పగించరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ మున్సిపల్, కెజిబివి, మోడల్ స్కూళ్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కె.నరసింహారెడ్డి, వేణు గోపాలరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు గోవింద రాజులు, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, రామప్పచౌదరి, అనిల్‌కుమార్, ప్రమీళ, దేవేంద్రమ్మ, ఓబులేసు, అశ్వర్ధ నారాయణ, మాలింగప్ప, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు శీనా, మహబూబ్‌ఖాన్, అహబులేసు, బండయ్య, రఘు, శేఖర్, నాయుడు, సిద్దన్న, చంద్ర మోహన్, చెన్నకేశ, బాబు, భూతన్న, శివయ్య, రామకృష్ణ, సుబ్బ రాయుడు, వేణు, సలావుద్దీన్, నాగేంద్ర, రాజేంద్ర రెడ్డి, హనుమంతప్ప, పురుషోత్తం, నారాయణప్ప, సాదిక్, ఖలీమల్లా, ఫ్యాప్టో నేతలు పాల్గొన్నారు. ధర్నాకు ముందు ర్యాలీ నిర్వహించారు.

## సమస్యలపై ప్రాతినిధ్యాలు

**శ్రీకాకుళం జిల్లా**

**ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి**

ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న ఏకరూప దుస్తులు నేరుగా పాఠశాలలకు చేరవేయవలసి ఉండగా శ్రీకాకుళం అర్బన్ మరియు రూరల్ మండల విద్యాధికారి ఉపాధ్యాయులనే మండల వనరుల కేంద్రంనుండి తీసుకువెళ్ళాలని ఆదేశించడంపట్ల యుటియఫ్ జిల్లా శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. గతంలో ఫిర్యాదు చేసినా మరల పంపిణీతో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా వ్యవహరిస్తున్న విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శి ఎండ ఉమాశంకర్, ఎస్ఎస్ఏ ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం అందజేశారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**విద్యారంగ సమస్యలపై జన్మభూమి గ్రామసభలలో వినతులు**

విద్యారంగ, పాఠశాల సమస్యలపై జన్మభూమి గ్రామసభలలో సఖినేటిపల్లి, రాజోలు, పి.గన్నవరం, అంబాజీపేట, ముమ్మిడివరం, ఐ.పోలవరం, అమలాపురం టౌన్, అనపర్తి, బిక్కవోలు, రామచంద్రపురం టౌన్, కడియం, కోరుకొండ, తాళ్లరేవు, పెదపూడి, జగ్గంపేట, తుని టౌన్, కూనవరం శాఖల ప్రధాన బాధ్యులు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

**భవిష్యనిధి సమస్యలపై సి.ఇ.ఓకి ప్రాతినిధ్యం**

భవిష్యనిధి సమస్యలపై యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావులు ముఖ్య కార్యనిర్వహణాధికారి డి.గోవిందరావుకి ప్రాతినిధ్యం చేశారు. జిల్లా ప్రజాపరిషత్ వెబ్‌సైట్‌ను డిడిఓలే పిఎఫ్ సొమ్ములు క్రెడిట్ చేసేలా అప్‌డేట్ చేయాలని, అలాగే వైద్య ఖర్చులపై లోన్, పార్ట్‌ఫైనల్ సొమ్ములను పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు. సి.ఇ.ఓ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలి**

పశ్చిమగోదావరి జిల్లాలోని ఉపాధ్యాయుల పిఎఫ్ ఋణాలు మంజూరులో జరుగుచున్న జాప్యాన్ని నివారించాలని, పిఎఫ్ ఖాతాలను ఆన్‌లైన్ చేయాలని జిల్లా పరిషత్ సిఇఓకి ప్రాతినిధ్యం చేసినట్లు జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి తెలిపారు. సమస్యలను పరిష్కరిస్తామని సిఇఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లను సత్వరమే మంజూరు చేయాలి**

ఉపాధ్యాయుల వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రేణుకకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. డిఇఓ సంబంధిత సెక్షన్‌లకు మెడికల్ బిల్లులను జాప్యంలేకుండా మంజూరు చేయాలని ఆదేశం చినట్లు, కోడిపందాలకు ఉపాధ్యాయులు దూరంగా ఉండాలని సూచించినట్లు జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి తెలిపారు.

**చిత్తూరు జిల్లా**

**ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిఇఓకి ప్రాతినిధ్యం**

జిల్లా పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ జిల్లాశాఖ జిల్లా విద్యాశాఖాధికారికి జనవరి 24న కలిసి ప్రాతినిధ్యం చేశారు. 2017 బదిలీలలో రిలీవ్ కానివారికి రిలీవ్ చేయాలని, వేసవి సెలవులలో నాన్‌ఇషా పాఠశాలలోని ఉపాధ్యాయుల శిక్షణా కాలానికి ఇఎల్ మంజూరు చేయాలని, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రవాణా భత్యం చెల్లించాలని, పాఠశాలలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, మధ్యాహ్న భోజనంలో గుడ్లు సక్రంగా సరఫరా చేయాలని, మెడికల్ రీయింబర్స్ మెంట్ ప్రతిపాదనలకు తక్షణమే పరిష్కరించాలని కోరారు. డిఇఓ కె.పాండురంగస్వామి సానుకూలంగా స్పందించారు. డిఇఓకి కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి ఎన్.గుణశేఖరరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జివి రమణ, కోశాధికారి పి.రమేష్ నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సోమశేఖరనాయుడు, జిల్లా కార్యదర్శులు చంద్రారెడ్డి, శేఖర్, సునందన్‌రెడ్డి, రాఘవులు, యమ్ రాజేంద్రన్, ఆభూ, మార్కెండేయులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే జయంతి సభలు



**శ్రీకాకుళం జిల్లా**

సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు జనవరి 4న శ్రీకాకుళం లోని ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగాయి. సభకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి అధ్యక్షత వహించారు. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, సీనియర్ నాయకులు కె.రామలక్ష్మి హెచ్‌ఎంలు కె.వెంకటేశ్వరరావు, ఇందిరామణి, జిల్లా కార్యదర్శులు పి.సూర్యప్రకాష్, జి.శారద, బి.ధనలక్ష్మి, హెచ్.అన్నాజిరావు, శిరీష కుసుమ, రమణికుమారి పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి సావిత్రిబాయిపూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.ఇందిరామణిని సత్కరించారు. 80మంది ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం :**

శ్రీకాకుళం జిల్లా ఇచ్చారుపురంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను జనవరి 8న నిర్వహించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను విశాఖపట్నం జిల్లా పరవాడలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలల్లో నిర్వహించారు. మహిళా అభ్యుదయం కోసం సావిత్రిబాయిపూలే పోరాడారని ఈ సమావేశంలో వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వై. జగన్నాధ్‌దాస్, యుటియఫ్ నాయకులు ప్రకాశ్, రామునాయుడు, ఆలీ, శాంతకుమారి, అనిత, నిర్మలాకుమారి, రోజా, చైతన్య, దుర్గా భవాని, విజయకుమార్ పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

జిల్లా వ్యాప్తంగా యుటియఫ్ జిల్లాశాఖ, మహిళా టీచర్ల సబ్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృతంగా సావిత్రిబాయిపూలే జయంతి సభలు నిర్వహించారు. జయంతి సభలు జయప్రదం కావడానికి డిసెంబర్ 31వ తేదీన విజయనగరం జిల్లా కేంద్రంలో మహిళా సబ్ కమిటీ సమావేశం జరిపి సన్నాహక చర్యలు గురించి చర్చించి, కరపత్రాలను ముద్రించి ఆవిష్కరించడం జరిగింది. జిల్లాలో 2 కాలేజీలలో, జిల్లాలో 32 మండల కేంద్రాలలో, 92 హైస్కూల్సులో, 1234మంది మహిళా టీచర్లు, 8300 విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి బొబ్బిలి, సాలూరు, మక్కువ, రామభద్రపురం మండల కేంద్రాలలో జరిగిన సదస్సులలో పాల్గొని సావిత్రిబాయి వారసులం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల బాలికలకు చదువును దూరంచేసే విద్యా సంస్కరణలను ఆపడానికి మరో పోరాటం అవసరం అని అన్నారు. ఆమె ఆదర్శ జీవితం ఆచరించినప్పుడే సమాజంలో మంచి మార్పులు జరుగుతాయన్నారు.

జిల్లా సహాధ్యక్షులు జి.నిర్మల భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో పాల్గొని మాట్లాడారు. సామాజిక కార్యకర్తగా శ్రమించారని అన్నారు. మహిళా సబ్ కమిటీ జిల్లా కన్వీనర్ మాధవీలత దత్తి, రాజేరులలో పాల్గొని ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా టీచర్ల దినోత్సవంగా ప్రకటించాలని అన్నారు. ఉన్నత పాఠశాలల్లో మహిళా టీచర్లకు, విద్యార్థినులకు ఆమె జీవిత చరిత్రపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు.

జిల్లా కార్యదర్శి జి.పార్వతి, సబ్ కమిటీ సభ్యులు శ్రీదేవి, వెంకటలక్ష్మి, శశికళ, జైనాబీ, పద్మజ, నిర్మల, దేవి, ఎరకమ్మ, భరతలక్ష్మి, గీత, జ్యోతి, లక్ష్మి సుజాతలతో పాటు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీని వాసరావు, కె.శేషగిరి, గౌరవ అధ్యక్షులు ఎ.శివవర్మ, జిల్లా ఆఫీసు బేరర్లు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలా ల నాయకత్వం పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**సామాజిక సమస్యలపై**

**మహిళలు చైతన్యవంతంగా స్పందించాలి**

సమాజంలో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనపైనా, ఇతర సామాజిక సమస్యలపైనా మహిళా ఉపాధ్యాయులు చైతన్యవంతం కావాలని, తదనుగుణంగా స్పందించాలని యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు మరియు జె.ఎ.సి సెక్రటరీ జనరల్ ఐ. వెంకటేశ్వరరావు అన్నారు. జనవరి 9న అమలాపురం జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాల యందు యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు మరియు మహిళా సబ్ కమిటీ కన్వీనర్ యం. విజయగౌరి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి మహిళా ఉపాధ్యాయుల సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అధ్యక్షోపన్యాసంలో విజయగౌరి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతోత్సవాలను జిల్లా వ్యాప్తంగా జనవరి 3 తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎన్ అరుణకుమారి, ఎన్.వి.రత్నకుమారి, జిల్లా కార్యదర్శి యస్.సరోజినీ దేవి, మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి అని, ఆమె బాటలో నడవాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర కౌన్సిలర్ బి.సుమశ్రీ కర్తవ్యాలను ప్రవేశ పెట్టారు.

సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కోశాధికారి పెంకే వెంకటే శ్వరరావు, జిల్లా కార్యదర్శులు వి.సోనీ, జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, సీనియర్ నాయకులు కె.సత్య నారాయణ, అమలాపురం పట్టణశాఖ అధ్యక్షురాలు పి.యస్.శిరోమణి, అమలాపురం రూరల్ శాఖ అసోసియేట్ అధ్యక్షురాలు కె.ఎన్.బి.లక్ష్మి పాల్గొన్నారు.

**వి.ఆర్.పురంలో**

యుటియఫ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో వి.ఆర్.పురంలో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.ఎల్.వి.స్వరూప మాట్లాడుతూ నాడు సమాజంలోని వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత సావిత్రిబాయిపూలే అన్నారు. తహసీల్దార్ జివివి ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి స్త్రీ పురుష సమానత్వంకోసం పోరాడిందన్నారు. ఎంపిడిఓ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి గొప్ప దార్శనికులురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు వి.గాంధీబాబు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి సోడే నాగేశ్వరరావు, పి.నాగమణి, పి.కమల, ఎస్.బాయమ్మ, యం.గంగాదేవి, యం.సుబ్బమ్మ, డి.రాములమ్మ, యస్.స్వరాజ్యం, ఎస్.రమణకుమారి, కె.తులసి, కె.వరలక్ష్మి, జి.శశి, కె.చంద్రకళ, యం.సుబ్బలక్ష్మి, యం.సునీత, జోత్స్న, శృతి, బి.శ్రీలక్ష్మి, దుర్గాదేవి, గిరిజ, అష్మ ఫర్వీన్, గుల్షన్, సుధారాణి, విజయకుమారి పాల్గొన్నారు.

**పి.గన్నవరంలో**

పి.గన్నవరం జనవరి 3న సావిత్రిబాయిపూలే జయంతి మండల సహాధ్యక్షురాలు కె.జ్యోతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరయ్యిన యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.విజయగౌరి మాట్లాడుతూ ఉపాధ్యాయురాలుగా, రచయితగా, సంఘ సంస్కర్తగా ఆమె చేసిన సేవలు భావితరాలకు ఆదర్శం అని అన్నారు.

అనంతరం జి.వరలక్ష్మి, జి.ఎస్.పద్మావతిలను 2018 సావిత్రి బాయిపూలే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో సన్మానించారు. టిఎల్ఎం మేళా ప్రదర్శనలో మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన కె.నవ్యదుర్గ, పి.ఎన్.భారతిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు కత్తుల ఆనందరావు, జనరల్ సెక్రటరీ కె.శివరామకృష్ణ, జిల్లా కార్యదర్శి కె.సురేష్‌కుమార్, సావే సత్యం, సిహెచ్.వి. రూపాలక్ష్మి, బి.అచ్చుతాకుమారి, ఎం.లీలా, కె.అమలాదేవి, కె.రాణి తదితరులు హాజపరయ్యారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

మహిళా ఉపాధ్యాయునుల సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏలూరు జనవరి 4న జరిగిన సావిత్రిబాయిపూలే జయంతి వారోత్స వాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టాలని, మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక విశ్రాంతగదులను కేటాయించాలని, బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళా ఉపాధ్యాయినులు బాలికా విద్యకోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా అధ్యక్షులు పి.జయకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.సుధారాణి, కె.విజయలక్ష్మి, మాలతి, షేక్ సుబానిబేగం, కామాక్షమ్మ, వెంకటేశ్వరమ్మ, పూర్ణశ్రీ, రాజ్యలక్ష్మి, అలివేలు మంగతాయారు, అపర్ణ, మేరి ఎలిజిబెత్, ఉషారాణి పాల్గొన్నారు.

**తణుకులో**

సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను తణుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ తణుకు మండలశాఖ ఆధ్వర్యంలో జనవరి 4న నిర్వహించారు. సభకు పాఠశాల హెచ్ఎం అధ్యక్షత వహించారు. మండలశాఖ సహాధ్యక్షురాలు కె.మాధవి, దువ్వ సర్పంచ్ ధనాల ధనలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కాసాని కుమారి, జెడ్‌పిటిసి సభ్యులు ఎబి రాజు, యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు బి.రవి ప్రసాద్, జిల్లా కౌన్సిలర్ ఎం.వి.ఎస్.మాలతి, మండలశాఖ కోశాధికారి ఎం.దేవదత్త, 30మంది ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ మహిళా ఉపాధ్యాయిని ఎస్.జయ ప్రదను సన్మానించారు.

**భీమవరంలో**

సావిత్రిబాయిపూలే జయంతిని భీమవరం యుటియఫ్ కార్యాలయంలో జనవరి 5న నిర్వహించారు. సభకు జిల్లా కార్యదర్శి సిహెచ్ పట్టాభిరామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి, యుటియఫ్ సీనియర్ నాయకులు భూలక్ష్మి, భీమవరం మండలశాఖ సహాధ్యక్షులు బిజెవిడి రాజ్యలక్ష్మి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయ కుమార్, జి.అబ్రహం, టి.సురేష్, క్రాంతి, మణి, సిహెచ్ పద్మ, ఎం.రాజేంద్రబాబు, ఎన్.డివి ప్రసాద్, బి.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**ఎ.కొండూరులో**

యుటియఫ్ ఎ.కొండూరు మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను స్థానిక కెజిబివిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వెంకటలక్ష్మి, అంజలిదేవి, ఉపాధ్యాయినులు రత్నకుమారి, బిజె ఫ్లోరెన్స్, సునీత, జమునాబాయి, కె.వసంత, కె.ఏ.మంగమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు బి.సూర్య జి.ఇస్సాక్, ఎల్.చంటి, సిహెచ్.వి.కృష్ణారావు, అప్పారావు, గోపి, రమేష్, రాము, జి.శ్రీనివాసరావు, నాగేంద్రరావు, డి.శ్రీనివాసరావు, జి.కృష్ణ, బి.కేసు, కె.ఉమాదేవి, ఎ.వి.సత్యమణి, సిహెచ్.విజయ్, సుకన్య, రామారావు, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

మహిళలందరికీ స్ఫూర్తిప్రధాత శ్రీమతి సావిత్రిబాయిపూలే అని డా॥ ప్రసన్నయశశ్వి తెలిపారు. గుంటూరు యుటియఫ్ కార్యాలయంలో జనవరి 3న యుటియఫ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ సభకు జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా॥ ప్రసన్నయశశ్వి మాట్లాడుతూ గతంలో మహిళలు ఇంటికే పరిమితం అయిన రోజుల్లో మహిళా విద్యకోసం కృషి చేయటం సావిత్రిబాయిపూలే ధైర్యసాహసానికి నిదర్శమని తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ చరిత్ర ఎప్పుడూ శ్రమజీవులదేని, గతంలో శూద్రులుగా వున్నవారికి చదువు దూరం

చేసిన సమాజాన్ని ప్రశ్నించి శూద్రులకు విద్య అందించడానికి తీవ్ర కృషి చేసిన సావిత్రిబాయిపూలే నేటి ఉపాధ్యాయులకు ఆదర్శమని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి చదువు ముఖ్యమని భావించి మహిళలకు విద్య అందించడానికి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొనిన ధీరవనిత సావిత్రి బాయిపూలే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డివిజన్ మహిళా కన్వీనర్ కె.వి.స్వరూపరాణి, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటే శ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.పుష్పావతి, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, ఎన్వి జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సత్తెనపల్లిలో**

సత్తెనపల్లి యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జనవరి 11న సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సమావేశానికి సిహెచ్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి కుసుమకుమారి మాట్లాడుతూ సావిత్రి బాయిపూలే జీవితం యువతకు ఆదర్శమన్నారు. జిల్లా కార్యదర్శి సిహెచ్ ఆదినారాయణ మాట్లాడుతూ బాలికా విద్యకు కృషి చేసిన మహనీయురాలు, సమాజంలోని దురాచారాలను ప్రశ్నించిన సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు డి.కిషోర్, ఎమ్.బురాన్, శేషురెడ్డి, పద్మలత, శ్రీనివాస రావు, కె.నరసింహారావు, సలీం, శేఖర్‌బాబు, బుల్లిబాబు, జైనుతాబ్దిన్ తదితరులు పాల్గొన్నారు.

**దాచేపల్లిలో**

యుటియఫ్ దాచేపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో జనవరి 3న సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని స్థానిక యుటియఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు జి.విజయసారధి మాట్లాడుతూ మహిళ ముక్తికోసం సావిత్రిబాయి అవిరళకృషి చేశారన్నారు. ఫ్రెండ్స్ ట్రూ సర్వీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తంగెళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీకి స్వతంత్రత లభిస్తుందని నమ్మి బాలికా పాఠశాలను ప్రారంభించిన ఘనత సావిత్రిబాయికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి యస్.గోపాలరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ ఖాసింపీరా, రాష్ట్ర కౌన్సిలర్ సత్యానందరావు, దమయంతి, స్వరూపా దేవి, మండలశాఖ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, ప్రధానకార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కొల్లిపరలో**

సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని యుటియఫ్ కొల్లిపర మండలశాఖ ఆధ్వర్యంలో జనవరి 4న స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల శాఖ సహాధ్యక్షులు వి.సూర్యకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు మాట్లాడుతూ మహిళా సాధికారికత కోసం కృషి చేసిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అన్నారు. సమస్యల పరిష్కారంకోసం మహిళలు అధిక సంఖ్యలో ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండలశాఖ కార్యదర్శి పి.సుగుణకుమారి మాట్లాడుతూ బాలికలలో డ్రాప్‌అవుట్స్ తగ్గించి బాలికా విద్యను ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా కార్యదర్శి మహమ్మద్ గయాసుద్దౌలా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. జెడ్‌పిటిసి సభ్యులు బి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ మహిళలను చైతన్యంచేసే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు యుటియఫ్‌ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి తోడేటి చంటి, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎమ్.దేవదాసు, పి.నేతాజి, గౌరవాధ్యక్షులు ఎన్.ఆర్.కె.రమేష్, మండల కార్యదర్శులు కె.వి.శ్యామల, టి.శ్రీలత, కోశాధికారి కాలేషా వలి, మండల ఆడిటర్ కె.సాయిబాబు, జిల్లా కౌన్సిలర్ వి.హరిలక్ష్మి కుమారి, ఘంటా కిరణ్, ఎమ్.జయరత్నరాణి, వి.దీపలత, ఆర్.వి. ఎస్.సత్యకుమారి, బండి ప్రభుదాసు, డి.లక్ష్మణ రావు, వి.అరుణ్ కుమార్, శేషారత్నం, హేమ, మనోరమకుమారి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గిరాలలో**

భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం జనవరి 10న దుగ్గిరాల బాలికోన్నత పాఠశాలలో మండలశాఖ సహాధ్యక్షులు కె.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ మహిళా హక్కులను పోరాడ సాధించుకోవాలన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారా సమాజ వికాసం పెరుగుతుందన్నారు. మహిళలు పనిచేసే ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టాలని, బాలికలు శానిటరీ నాప్‌కిన్స్ ఉచితంగా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే గొప్పదార్శనికురాలు అన్నారు. జిల్లా కార్యదర్శి మహమ్మద్ గయాసుద్దౌలా మాట్లాడుతూ భారతదేశం గర్వించదగిన మహిళ సావిత్రిబాయిపూలే అన్నారు. జెడ్‌పిటిసి సభ్యులు యేళ్ల జయలక్ష్మి మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకం వహించాల్సిన గురుతర బాధ్యత ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయినులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి సిహెచ్ భారతీదేవి, యం.ఇ.ఒ.శ్రీనివాసరావు, హెచ్.ఎం.లు వై భారతి, ఎం. ఏడుకొండలు, సీనియర్ నాయకులు బి.ఫాతిమేమేరి, మండల శాఖ అధ్యక్షులు ఎం.ఏసుబాబు, సామ్రాజ్యలక్ష్మి, బాంధవి, అసిమా కుమారి, ఆర్.వి.ప్రసాద్, ఉదయభాను, నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయినులను సన్మానించారు.

**అచ్చంపేటలో**

జనవరి 3న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ అచ్చంపేట మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిజపూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల సహాధ్యక్షురాలు విజయ కమల అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా జిల్లా కార్యదర్శి ఎ.నాగకుసుమకుమారి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధానకార్యదర్శి ఎస్‌కె అహ్మద్, కోశాధికారి

వి.వినీల, రాష్ట్ర కార్యవర్గసభ్యులు యు.రాజశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.లక్ష్మినారాయణ, పాఠశాల మండల మహిళా ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

**ఒంగోలులో**

జనవరి 3న సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఒంగోలు ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో జరిగిన సభకు జిల్లా కార్యదర్శి జి.ఉమామహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యవక్తగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షురాలు పి.రాజసులోచన మాట్లాడుతూ ఆనాటి సాంఘిక దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎదిరించి స్త్రీ విద్యకు, స్త్రీల పురోగతికి సావిత్రిబాయి చేసిన కృషిని శ్లాఘించారు.

మరోవక్త ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ బాలికా విద్యపట్ల ఉపాధ్యాయలోకం ప్రత్యేకశ్రద్ధ చూపవలసిన అవసరం వుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.రవి, జిల్లా ట్రెజరర్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చిన్నస్వామి తమ సందేశాలు ఇచ్చారు. అనంతరం కె.పద్మ వందన సమర్పణ చేశారు. వివిధ మండలాల నుండి ఉపాధ్యాయులు హాజరయినారు.

**మార్కాపురంలో**

మహిళా అభ్యున్నతికి విశేషకృషి చేసిన సావిత్రిబాయిపూలే జీవితం మహిళలకు ఆదర్శమని మార్కాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున అన్నారు. జనవరి 3న స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో యుటియఫ్ మహిళా విభాగం ఆధ్వర్యం లో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సభకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.ఎం.ఝాన్సీపాల్ అధ్యక్షత వహించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.ప్రేమమ్మ మాట్లాడుతూ మహిళలకోసం ఛాందస వాదులను ఎదిరించి అనేక కష్టాలను ఎదురొడ్డి మహిళల కోసం పాఠశాలను నిర్మించిన ధీశాలి సావిత్రి బాయిపూలే అని కొనియాడారు. తర్లుపాడు మండల విద్యాశాఖ అధికారి డి.సుజాత మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయురాలు పనిచేయాలని అన్నారు.

యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కెవిఎస్ శైలజాంబ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే వితంతు వునర్వివాహాలకు, బాల్య వివాహాల అడ్డుకట్ట వేయడానికి, మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండటానికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపేలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసు కోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జె.సరళ, యుటియఫ్ నాయకులు కె.నవరత్నం, ఐ.బేబీరాణి, పి. విజయలక్ష్మి, శైలజ, మహాలక్ష్మి, సూజాతకుమారి, పార్వతమ్మ, కళావతి, వరలక్ష్మి, ధనలక్ష్మి, వి.శ్రీదేవి, హైమావతి, ఖలీమాభాను, శారదాబాయి, జహేదాబేతం, వి.శ్రీరాములు, వెన్నా వెంకటరెడ్డి, పి.మహంతానాయక్, పి.ప్రభాకర్, దండా వెంకటరెడ్డి, ఎన్ఎన్ఎఎల్ రవికుమార్, కె.శ్రీనివాసులు, పి.చలమారెడ్డి, యు.వెంకట్రావు, ఎస్‌కెఎన్ ఖాశింపీరా, ఎన్.చంద్రశేఖర్, సిహెచ్.క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కనిగిరిలో**

దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 7న కనిగిరి యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. మండల శాఖ సహాధ్యక్షులు ఆదిలక్ష్మమ్మ సమావేశానికి అధ్యక్షత వహించారు. హెచ్‌ఎం చాంద్‌బేగం మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకోసం, బాలికా విద్యకోసం కృషిచేసిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో సరోజినిదేవి, సుష్మ, సుబ్బరత్నమ్మ, రత్నకుమారి, స్వప్న, అరుణ, పద్మ, ప్రమీల, వయోలరాణి తదితరులు పాల్గొన్నారు.

**దోర్నాలలో**

సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని దోర్నాల మండల వనరుల కేంద్రంలో యుటియఫ్ మండలశాఖ ఘనంగా నిర్వహిం చింది. కార్యక్రమానికి యుటియఫ్ కార్యదర్శి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.మరియమ్మ, కె.సుధా రాణి, తులసి, మండలశాఖ సహాధ్యక్షులు జె.ఏసురత్నం, వి.శ్రీదేవి, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రామసుబ్బారెడ్డి, ఎమ్. వర్ధన్, జిల్లా కౌన్సిలర్స్ ఎస్.కె.షరీఫ్, రామకృష్ణనాయక్, లావణ్య, సౌజన్య, భషిరున్, సుప్రజ, ఎస్.కె.రేష్మ తదితరులు పాల్గొన్నారు.

**చీరాలలో**

సావిత్రిబాయిపూలే జయంతి యుటియఫ్ చీరాల ప్రాంతీయ కార్యాలయంలో జనవరి 3న నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మహిళా సదస్సుకు రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జానమ్మ అధ్యక్షత వహించారు. చీరాల డిఎస్‌పి వై.ప్రేమకాజల్, డాక్టర్ గంగాదేవి, ఎస్‌టిఓ కె.భాగ్యలక్ష్మి, హెచ్‌ఎం డి.రత్నకుమారి, అడ్వొకేట్ ఆలూరి మణి నాగశయన, పట్టణశాఖ సహాధ్యక్షులు వి.విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి జి.సూరిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ కె.వీరాంజనేయులు, గవిని నాగేశ్వరరావు, కుర్రా శ్రీనివాసరావు, ఎస్‌ఎమ్‌డి ఖాసిం తదితరులు పాల్గొన్నారు. తొలుత మహిళా ఉపాధ్యాయినులకు ఆటలు-పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**నెల్లూరు జిల్లా**

దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాలు జిల్లాలో పలు కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. వాకాడు మండలశాఖ మండల విద్యాశాఖాధికారి బెదిరింపులను ఎదుర్కొని పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను సమీకరించి నిర్వహించారు. రాపూరు, చేజర్ల, ఆత్మకూరు, బుచ్చి, కావలి, బోగోలు, కొండాపురం, పొదలకూరు, గూడూరు, నెల్లూరు, సూళ్ళూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి కేంద్రాలలో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాలలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య, గౌరవాధ్య క్షులు ఎన్.వి.సుబ్బారావు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వర రావు, జిల్లా కార్యదర్శులు పి.సుభాషిణి, వి.జయకుమారి, ఇ.వేణు గోపాల్, ఎల్.కె.నూమాయిష్, బి.వెంకటేశ్వర్లు, ఎస్.కె.మస్తాన్, ఎమ్ కుమారస్వామి, ఎమ్ రామ్మూర్తిరాజు, పి.ప్రసాద్, బి.శివప్రసాదరావు,

పి.మాధవ, ఎమ్‌సి ఆచ్చయ్య, మహిళా కన్వీనర్ కె.హైమవతి, జిల్లా సహాధ్యక్షులు వి.రమాదేవి, జి.జె.రాజశేఖర్, కోశాధికారి వి.వి.శేషులు, వాణి, ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వీరేంద్రనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరి, టి.వాసుదేవరావు, రాష్ట్ర కౌన్సిలర్ వి.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

**వాకాడులో**

భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు యుటియఫ్ వాకాడు మండల ఆధ్వర్యంలో ఎస్ఏఎల్‌సిఇఎఫ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానవక్తలుగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, జిల్లా మహిళా కార్యదర్శి కె.హైమవతి, జిల్లా కార్యదర్శులు ఎ.విజయ కుమారి, ఇ. వేణుగోపాల్, ఎస్‌కె నుమాయిష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జాలాది, కిషోర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చిం చారు. మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.ధనశేఖర్, ఐ.మస్తానయ్య, మండల మహిళా సహాధ్యక్షులు సంపూర్ణమ్మ, గ్రామ పెద్దలు ఎన్. పద్మనాభరెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఎన్.బాబు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వెంకటగిరిలో**

జనవరి 9న వెంకటగిరిలో యుటియఫ్ అసోసియేట్ అధ్యక్షులు ఏ.వి.గీతాంజలి అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పాల్గొని మాట్లాడుతూ చదువు చెప్పితే చంపుతాం అని ఛాందసుల బెదిరింపులు, దాడులను ఎదుర్కొని స్త్రీ జాతికి విద్యా వెలుగుల కోసం ప్రథమ పోరాట పతాకాన్ని ఎగురవేసిన సావిత్రిబాయి మొత్తం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని, ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉద్యమ చైతన్యం పొందాలని మహిళా ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. తెలంగాణా సాయుధ పోరాటానికి తొలి అడుగువేసిన చాకలి ఐలమ్మ, సారా ఉద్యమానికి ఊపిరిపోసిన దుబగుంట రోశమ్మ సాహసాలు నేటి మహిళలకు ఆదర్శాలన్నారు. ఈ సందర్భంగా జయప్రద, వి.వరమ్మ, రత్నప్రభ, బి.జయప్రదలను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.కుమారస్వామి, గీతాంజలి, జగదీశ్వరి, వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**మైదుకూరులో**

సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం మైదుకూరు పట్టణం యుటియఫ్ శాఖ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి టిఎమ్ పద్మలత, ప్రధానోపాధ్యాయిని వెంకట లక్ష్మమ్మ సావిత్రిబాయిపూలే బాలికా విద్యకోసం చేసిన కృషిని వివరించారు. జిల్లా కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ శానిటరీ నాప్‌కిన్స్‌పై జిఎస్‌టి రద్దు చేయాలన్నారు. నేటి యువత సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ నాయకులు రాయప్పరాజు, సత్తార్‌ఫైజి, అబ్దుల్‌కలాం, జిలానీ బాష, ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహా, సద్దాం, శేఖర్, మహిళా సంఘాల నాయకులు దేవి, ఉపాధ్యాయులు సుభద్రమ్మ, రెడ్డి కుమారి, విజయలక్ష్మి, విజయేశ్వరి, అన్నపూర్ణమ్మ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

**కర్నూలు జిల్లా**

**కారుమంచిలో**

యుటియఫ్ ఆస్పిరి మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని కారుమంచి ఎంపిపి ప్రాథమిక పాఠశాలలో జనవరి 3న జరిగింది. సమావేశానికి మండలశాఖ ప్రధానకార్యదర్శి దేవపాల్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప, మండల సహాధ్యక్షులు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 27మంది మహిళా ఉపాధ్యాయినులను సత్కరించారు.

**ఎమ్మిగనూరులో**

దేశప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని యుటియఫ్ ఎమ్మిగనూర్ మండలశాఖ జనవరి 3న నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి మాట్లాడుతూ బాలికల అభ్యున్నతికోసం పరితపించిన వ్యక్తి, సంఘ సంస్కర్త, మూఢాచారాల నిర్మూలనకు కృషిచేసిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. హెచ్ఎం గౌసియాబేగం మాట్లాడుతూ బాలికా విద్యకోసం సావిత్రిబాయిపూలే కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, శకుంతల, రవీణమ్మ, ప్రసన్నకుమారి, సబితావాణి, నీన, దావీదు, నల్లారెడ్డి, పెద్దారెడ్డి, లక్ష్మన్న పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు.

**ప్యాపిలిలో**

యుటియఫ్ ప్యాపిలి మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం జనవరి 3న స్థానిక బాలికోన్నత పాఠశా లలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చంద్రలీలమ్మ, మైమున్నీసాబేగం, ప్రసూనాంబదేవి, లీలావతి, లక్ష్మీదేవిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రఘు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గోనేగండ్లలో**

సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం జనవరి 3న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ నిర్వహించింది. మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జిక్రియా, నరసింహులు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఆదర్శవంతురాలు అన్నారు. ఈ సందర్భంగా ప్రభావతమ్మ, పావని, ధనలక్ష్మి, లక్ష్మీదేవిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మన్సూర్, రాష్ట్ర కౌన్సిలర్

బి.రాఘవేంద్ర, జిల్లా కౌన్సిలర్ శాంతరాజు, కాసయ్యా, నాయక్, సలోమి విశ్రాంతి, అనిత, కృష్ణవేణి, శౌహనాజ్, పుష్పలత, నాగలక్ష్మి పద్మ, పరిమళ, పాల్, రంగన్న, నాగేశ్వరరావు, లక్ష్మణ్, రవి, ప్రకాష్ జనార్ధన్, రామన్, విజయ్, రామచంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**అలువాలలో**

జనవరి 6న అలువాలలోని ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి జయంతి వారోత్సవాలు నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.రాఘవేంద్ర మాట్లాడుతూ బాలికా విద్యకు మహిళా ఉపాధ్యాయులు తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రకాష్, ఉపాధ్యాయులు క్రిష్ణ వేణి, ఉసేని, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

**ఉరవకొండలో**

సివి నగర్ ప్రాథమిక పాఠశాలలో విడపనకల్లు మండల సహాధ్యక్షురాలు లక్ష్మీదేవి అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, నాయకులు సంజీవగోపాల్, శేఖర్, రఘు, గౌతమి, శశికళ, రాధ, సుధారాణి, గాయిత్రి, ఇందుమతి, హేమలక్ష్మిమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

**బుక్కరాయ సముద్రంలో**

జెడ్పిహెచ్ఎస్ సిద్దరాంపురం, హెచ్ఎం రమాదేవి అధ్యక్షతన సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమం జరిగింది. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్వివి రమణయ్య, జిల్లా సహాధ్యక్షులు ఉషారాణి, రోటరీపురం, బుక్కరాయ సముద్రం ప్రధానోపాధ్యాయులు సుమంగళి, లక్ష్మీదేవి, బికెఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి మహబూబ్ఖాన్, మస్తాన్వలి మరియు పాఠశాల ఉపాధ్యాయినులు విద్యార్థులు పాల్గొన్నారు.

**గార్లదిన్నెలో**

సావిత్రిబాయిపూలే జయంతి జెడ్పిహెచ్ఎస్ గార్లదిన్నె హెచ్ఎం సుధా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, రూత్, రాష్ట్ర కౌన్సిలర్ సరళ, పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కృష్ణాపురంలో**

గార్లదిన్నె జెడ్పిహెచ్ఎస్ కృష్ణాపురంలో హెచ్ఎం రామ్కుమార్ అధ్యక్షతన సావిత్రిబాయిపేలే జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరప్ప, ఉపాధ్యాయులు శివరుద్రప్ప, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శేషాద్రి, వీరేశ్వరాచారి, రత్నకుమారి, రేవతి, సమీర, లక్ష్మి, ప్రసన్న తదితరులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తరిమెలలో**

జెడ్పిహెచ్ఎస్ తరిమెల హెచ్ఎం రాధాకృష్ణారెడ్డి అధ్యక్షతన సావిత్రిబాయిపూలే జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో తరిమెల గౌరవాధ్యక్షులు శేషప్ప, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సుజాత, రాజేశ్వరి, మండల ప్రధానకార్యదర్శి రామిరెడ్డి, ఉమాదేవి పాల్గొన్నారు.

**రాయదుర్గంలో**

జెడ్పిహెచ్ఎస్ (బాలికల) రాయదుర్గం హెచ్ఎం రమాదేవి అధ్యక్షతన సావిత్రిబాయిపేలే జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మండల విద్యాశాఖాధికారి నాగమణి, జిల్లాకార్యదర్శి వెంకట్రామిరెడ్డి, హనుమంతరెడ్డి, జీనా, గోపాల్, రమణ, 52మంది మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**పెనుగొండలో**

జెడ్పిహెచ్ఎస్ (బాలికల) పెనుగొండ ప్రధానోపాధ్యాయినులు సరస్వతమ్మ అధ్యక్షతన సావిత్రిబాయిపూలే జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్ మరియు నారాయణస్వామి రవీంద్ర, నబీసాబ్, పాఠశాల మహిళా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

**మడకశిరలో**

సావిత్రిబాయిపూలే జయంతి, గుండమల కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం, ప్రధానోపాధ్యాయురాలు దీప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలింగప్ప, రాష్ట్ర కౌన్సిలర్ నరసింహాప్ప, మండల అధ్యక్షుడు భూతన్న, ప్రధాన కార్యదర్శి జోగప్ప, లలిత, గీతమ్మ, లక్ష్మి, గిరిజమ్మ పాల్గొన్నారు.

**మడకశిరలో**

సావిత్రిబాయిపూలే జయంతి, గుండమల కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం, ప్రధానోపాధ్యాయురాలు దీప అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలింగప్ప, రాష్ట్ర కౌన్సిలర్ నరసింహాప్ప, మండల అధ్యక్షుడు భూతన్న, ప్రధాన కార్యదర్శి జోగప్ప, లలిత, గీతమ్మ, లక్ష్మి, గిరిజమ్మ పాల్గొన్నారు.

**కదిరిలో**

కదిరి పట్టణంలో ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. 20మంది మహిళా ఉపాధ్యాయినులను ఈ సందర్భంగా సన్మానించారు. ఎస్ఎస్సి మోడల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కందికుంట నారాయణమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్, శ్రీనివాసులు, స్థానిక డిఎస్సి దాదాపుగా 150మంది మహిళలు పాల్గొన్నారు.

**పెద్దప్పూరులో**

జెడ్పిహెచ్ఎస్ గార్లదిన్నె, పెద్దపప్పూర్ మండల హెచ్ఎం అబ్దుల్ రహమాన్ అధ్యక్షతన సావిత్రిబాయిపూలే జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘురామయ్య, జిల్లా ఉప విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ, మండల విద్యాశాఖాధికారి మాధవ మరియు శారదా పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు 160 మంది పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

**మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం**

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని, మోడల్ స్కూల్స్‌ని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని మోడల్ స్కూల్స్ ప్రధానకార్యదర్శి బి.సురేష్ అన్నారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో గుంట లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**విజయనగరం జిల్లా**

**మహిళా టీచర్ల సమావేశం**

యుటియఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా టీచర్ల సమావేశం విజయనగరం జిల్లా పరిషత్ మినిస్టీరియల్ రోలులో డిసెంబర్ 31న జరిగింది. సమావేశానికి జిల్లా సహాధ్యక్షులు జి. నిర్మల అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ రాష్ట్రంలో 44%గా ఉన్న మహిళా టీచర్లు ఉద్యమాలలోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళా టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చైతన్యవంతంకావాలని, బాలికా విద్యావృద్ధికి కలుగుతున్న ఆటంకాలను ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి, కోశాధికారి రమేష్ పట్నాయక్, జిల్లా కార్యదర్శి జి.పార్వతి, జె.వి.ఆర్.కె. ఈశ్వరరావు, కృష్ణమనాయుడు, శ్రీదేవి, శశికళ, జైనాబి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మహిళ విభాగం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా రాధాభావాని, కో-కన్వీనర్లుగా మాధవీలత, శ్రీదేవి, జైనాభి, సభ్యులుగా సుజాత, శశికళ, రాజామణి, రామలక్ష్మి, మండల శాఖ సహాధ్యక్షులు ఎన్నికయ్యారు.

**విశాఖపట్నం జిల్లా**

**తూర్పుగోదావరి జిల్లా**

**హైస్కూల్ ఉపాధ్యాయుల సదస్సులు**

హైస్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రత్యేకించి ఒక వేదికపై చర్చించే నిమిత్తం యుటియఫ్ జిల్లా శాఖ జనవరి 3 నుండి 8 వరకు డివిజన్ కేంద్రాలలో సదస్సులు నిర్వహించింది. అమలాపురం లో జరిగిన సదస్సులో రాష్ట్ర పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు విద్యారంగాన్ని నానాటికి అస్తవ్యస్తం చేస్తున్నాయన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు పాల్గొన్నారు. రామచంద్రా పురంలో జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, కాకినాడలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, రాజమండ్రిలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్, పిఠాపురంలో జిల్లా కార్యదర్శి టి.జి.వాషింగ్టన్ పాల్గొన్నారు. ఆయా కేంద్రాలలో జిల్లా సహాధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.చక్రవర్తి, యం.విజయగౌరి, జిల్లా గౌరవాధ్యక్షులు జోగాఅప్పారావు, జిల్లా కోశాధికారి పెంకె వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఎన్.విశ్వనాథ్, జి.వి.రమణ, డి.ఆర్.కె.వర్మ, యస్. జ్యోతిబసు, యం.ఆర్.సి.మోహన్, కె.వి.నాగేశ్వరరావు, వి.సోని, సిహెచ్.వి.రమణ, ఎ.షరీఫ్, జె.రూపస్‌రావు తదితరులు పాల్గొన్నారు. అన్ని డివిజన్‌లలో హైస్కూల్ కమిటీలను ఎన్నుకున్నారు.

**ఎంప్లాయీస్ హోమ్ సకాలంలో పూర్తిచేయాలి**

**సమీక్షా సమేవేశంలో ఐ.వి పిలుపు**

యుటిఎఫ్ తొలి కార్యాలయం మరియు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఎంప్లాయిన్ హోమ్ పునర్నిర్మాణం సకాలంలో పూర్తిచేయాలని, మార్చి నెలలో అమరజీవులు ఎవియస్ మరియు వియస్‌ల వర్థంతి సభల నాటికి ప్రారంభం కావాలని యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు మరియు జె.ఎ.సి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. జనవరి 17వ తేదీన అమలాపురం జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన ఎంప్లాయీస్ హోమ్ సమీక్షా సమావేశంలో మరియు గెట్ టుగెదర్ నందు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, పి.పుల్లయ్య, రెడ్డి వీరాస్వామి, డి.శ్రీరామమూర్తి, అప్పారి ఉమామహేశ్వరరావు, కె.సత్యనారాయణ, రాష్ట్ర బాధ్యులు జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు, జిల్లా బాధ్యులు యం.విజయగౌరి, టి.కామేశ్వరరావు, పెంకె వెంకటేశ్వరరావు, యస్.జ్యోతిబసు, నల్లి విశ్వనాథ్, యం.ఆర్.సి.మోహన్, ఎ.షరీఫ్, కె.వి.వి.నాగేశ్వరరావు, యం.వి.సాయిరామ్, జివి.రమణ, కె.సురేష్ కుమార్, యస్. సరోజినీదేవి, యస్.వీరబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సత్యనారాయణ రాష్ట్ర కౌన్సిలర్ యం.టి.వి.ఎ.యస్.సుబ్బారావు, కోనసీమ శాఖల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హైకోర్టు న్యాయవాది అప్పారి సత్యప్రసాద్ ఆతిథ్యమిచ్చారు.

**కర్తవ్యాలను దిశానిర్దేశం చేసిన**

**ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు**

జనవరి 25, 27, 28వ తేదీలలో జిల్లాలో నిర్వహించిన ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు అమలాపురం ఎంప్లాయిస్ హోమ్ సకాలంలో పూర్తి చేసి మార్చి 25వ తేదీన ప్రారంభించాలని, సిపియస్ వర్క్ షాప్ నిర్వహించాలని, ఫ్యాప్టో జిల్లా ధర్నాను విజయవంతం చేయాలని, స్టడీ సర్కిల్స్ క్రమం తప్పకుండా నిర్వహించాలని, శిక్షణా తరగతులు నిర్వహించాలనే అనేక నిర్ణయాలు, కర్తవ్యాలను బాధ్యులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశాయి.

**అమలాపురం :**

జనవరి 25వ తేదీన అమలాపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, సూర్యనగర్ నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సత్యనారాయణ అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు నివేదికను ప్రవేశపెట్టగా, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ:**

జనవరి 25వ తేదీన కాకినాడ యుటిఎఫ్ హోమ్ నందు జిల్లా గౌరవాధ్యక్షులు జోగా అప్పారావు అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి యస్.యస్.వి.చలపతి నివేదికను ప్రవేశపెట్టగా, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ఉద్యమాన్ని సమీక్షించారు. సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి సి.హెచ్.వి.రమణ, ఐక్యోపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

**రాజమండ్రి:**

జనవరి 25వ తేదీన రాజమండ్రి యుటిఎఫ్ ఆఫీస్ నందు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు యం.విజయగౌరి అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్ నివేదికను ప్రవేశపెట్టగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.అరుణకుమారి ఉద్యమాన్ని సమీక్షించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు యస్.జ్యోతిబసు, ఇ.చైతన్యకిరణ్, యస్.సరోజినీదేవి, యం.శివాజి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట :**

జనవరి 25వ తేదీన జగ్గంపేట యుటిఎఫ్ ఆఫీసు నందు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్. చక్రవర్తి అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్ల కార్యదర్శి యం.వి.సాయిరామ్ నివేదికను ప్రవేశపెట్టగా, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ ఉద్యమాన్ని సమీక్షించారు.

**తుని :**

జనవరి 25వ తేదీన తుని యుటిఎఫ్ ఆఫీస్ నందు జిల్లా కార్యదర్శి ఆర్.వి.రమణమకూర్తి అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి యు.వి.సత్యనారాయణ నివేదికను ప్రవేశపెట్టగా, రాష్ట్ర కౌన్సిలర్ జి.అప్పలనాయుడు ఉద్యమాన్ని సమీక్షించారు.

**రంపచోడవరం :**

జనవరి 25వ తేదీన రంపచోడవరం యుటిఎఫ్ హోమ్ నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.శ్రీమణి అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గసమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి కె.ఆదిరెడ్డి నివేదికను ప్రవేశపెట్టగా, జిల్లా కార్యదర్శి టి.జి.వాషింగ్టన్ ఉద్యమాన్ని సమీక్షించారు.

**రామచంద్రపురం :**

జనవరి 27వ తేదీన పిల్లా మునిసిపల్ హైస్కూల్ నందు జిల్లా కార్యదర్శి యం.ఆర్.సి.మోహన్ అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కుటుంబ సంక్షేమ పథకం సహకార్యదర్శి పి.సురేంద్రకుమార్ నివేదికను ప్రవేశపెట్టగా, జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు ఉద్యమాన్ని సమీక్షించారు.

**చింతూరు :**

జనవరి 28వ తేదీన చింతూరు యుటిఎఫ్ ఆఫీస్ నందు రాష్ట్ర కౌన్సిలర్ కె.భీమయ్య అధ్యక్షతన ప్రాంతీయ కార్యవర్గసమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి యస్.నాగేశ్వరరావు నివేదికను ప్రవేశపెట్టగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వి.ప్రసాద్ ఉద్యమాన్ని సమీక్షించారు.

**ఎఫ్.ఆర్.డి.ఐ బిల్లు - డిపాజిటర్ల ఖాతాలు చిల్లు**

కేంద్ర ప్రభుత్వం శ్రీతాకాల సమావేశాలలో పార్లమెంట్ నందు ప్రవేశపెట్టిన ఎఫ్.ఆర్.డి.ఐ బిల్లు దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకర మైనదని, ప్రయివేటు బ్యాంకింగ్ రంగానికి ఊతమిచ్చేదని, ఖాతాదారులకు భద్రతనివ్వదని స్టడీ సర్కిల్స్‌లో ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. జిల్లాలో జనవరి 27 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు 23 కేంద్రాలో స్టడీ సర్కిల్స్ జరిగాయి.

రాజోలు కేంద్రంలో జిల్లా కార్యదర్శి నల్లి విశ్వనాథ్, మామిడికుదురులో జిల్లా కార్యదర్శి జి.వి.రమణ, పి.గన్నవరంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు, అమలాపురంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, ముమ్మిడి వరంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సత్యనారాయణ, కొత్తపేట, క్లింపూడిలలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, మండపేటలో జిల్లా అధ్యక్షులు డి.వి.రావులు, రామచంద్రపురంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు యం.విజయ గౌరి, రాయరంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వి.నరసారెడ్డి, కాకినాడలో రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, పిఠాపురంలో జిల్లా కార్యదర్శి కె.వి.వి.నాగేశ్వరరావు, పెద్దాపురంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.రూపస్‌రావు, రాజమండ్రిలో జిల్లా కార్యదర్శి యస్.సరోజినీదేవి, కోరుకొండలో జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, రంపచోడవరంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వి.ప్రసాద్ బాబు, చింతూరులో జిల్లా కార్యదర్శి యస్.నాగేశ్వరరావు, కొటనందూరు, రౌతులపూడిలలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, అన్నవరంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి, జగ్గంపేట, ఏలేశ్వరంలలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.హెచ్. యస్.పి.వర్మలు అంశాన్ని వివరించారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**పెన్షన్ సాధన సమితి సమావేశం**

**భీమవరంలో**

భీమవరం తాలూకా పెన్షన్ సాధన సమితి సమావేశం స్థానిక పెన్షనర్ల భవనంలో జరిగింది. సిపిఎస్ రద్దుకోసం పెన్షన్ సాధన సమితి దశలవారీ పోరాటాలకు పిలుపునిచ్చిందని, జనవరి 9న

తాలూకా కేంద్రాలలో, ఫిబ్రవరి 10న జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని, ఫిబ్రవరిలో రాజకీయ పార్టీలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించాలని, మార్చిలో 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర పెన్షన్ సాధన సమితి నిర్ణయించిందని, ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.గోపిమూర్తి, యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య, ఎం.విజయకుమార్, స్టీరింగ్ కమిటీ సభ్యులు టి.గోపి, కె.కామరాజు, జి.కృష్ణ, ఎ.కిషోర్ కుమార్, పెన్షన్ సాధన సమితి సభ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**యుటియఫ్ సిఎల్ బుక్ మరియు డైరీ ఆవిష్కరణ**

నూతన సంవత్సరం సందర్భంగా భీమవరం యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జనవరి 1న యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటియఫ్ భీమవరం మండల శాఖ పంపిణీ చేసే సిఎల్ బుక్ మరియు ఉపాధ్యాయ డైరీలను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కనక దుర్గ, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పి.జయకర్, ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులపై బోధనేతర పనులు భారం తగ్గించాలని, వారికి సంబంధం లేని విషయాలలో వారిని బాధ్యులు చేయవద్దని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికొరకు పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ధర్నాలలో ఉద్యోగులు ఉపాధ్యా యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.వి. నరసింహారావు, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు మల్లుల శ్రీనివాస్, యుటియఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజేశ్వర శర్మ పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

**గుడివాడలో**

**టెట్, డిఎస్‌సిలపై అభ్యర్థులు పూర్తి అవగాహన కలిగి వుండాలి**

టెట్, డిఎస్‌సి రాయబోవు అభ్యర్థులు సంబంధిత సిలబస్‌పై పూర్తి అవగాహన కలిగివుండాలని మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు అన్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో జనవరి 8న యుటియఫ్ నిర్వహించిన టెట్, డిఎస్‌సి అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. టెట్ సిలబస్‌లో వచ్చిన మార్పులు, పరీక్షకు సన్నద్ధం కావలసిన విధానంపై ఆయన అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా కార్యదర్శి బి.గోవర్ధన్, టి.సీతారామయ్య, కె.ఎల్.శ్రీనాథ్, జె. రామ్ తదితరులు పాల్గొన్నారు.

**రెడ్డిగూడెంలో**

**పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు పంపిణీ**

ఉపాధ్యాయుల సంక్షేమం, సామాజిక బాధ్యత రెండు కళ్ళుగా యుటియఫ్ సంఘం పనిచేస్తుందని యుటియఫ్ కృష్ణా జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి అన్నారు. జనవరి 9న కృష్ణాజిల్లా రెడ్డిగూడెం మండలం నాగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌నందు పదవ తరగతి విద్యార్థులకు యుటియఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ సంఘం నీతి, నిజాయితీలకు నిలువుటద్దం లా పనిచేస్తుందనీ, యుటియఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను చదివి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరారు. జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కె.విజయబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే తయారుచేయబడిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల యుటియఫ్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.లక్ష్మీపతి, బిసిహెచ్‌వి సూర్యనారాయణ, ట్రెజరర్ ఇ.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు శివపార్వతి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారించాలి**

ఉద్యోగుల పట్ల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పిన పాలకులు దానికి భిన్నంగా క్రొత్త సమస్యలు సృష్టించబడుతున్నాయని, అలాగే ఉపా ధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో జనవరి 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జరుగు తుందని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కార్యవర్గం జనవరి 21న గుంటూరు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2018 జులై నాటికి 11వ పిఆర్‌సి అమలులోకి రావాల్సివున్న 10వ పిఆర్‌సి అరియర్స్, డిఏలు ఊసేలేకపోవడం, 2008 డిఎస్‌సి హామీ పత్రాల ఉపాధ్యా యుల ఫిక్సేషన్ తేడాలను సరిచేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎయిడెడ్, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని విమర్శించారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పెన్షన్ సాధన సమితి ద్వారా సిపిఎస్ వ్యవస్థను రద్దు చేసేందుకు జరిగే పోరాటాల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. రాష్ట్రకార్యదర్శి సిహెచ్. పద్మావతి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో ఎక్కువుగా వినియోగిస్తూ బోధనా సమయాన్ని తగ్గిస్తూ విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తుందని విమర్శించారు.

రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో పండిత, పిఇటి పోస్టులు వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఎస్‌సిఇఆర్‌టి పరీక్షలలో చేస్తున్న ప్రయోగాలవల్ల విద్యార్థులకు నష్టదాయకంగా వుంటున్నాయని, ఒక ప్రణాళికా బద్ధంగా పరీక్షలు నిర్వహించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కె.నాగ

మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎఫ్ఆర్‌డిఐ పేరుతో భారత ఆర్థిక రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. సమావేశానికి ముందు మైనేని వెంకటరత్నం సంతాప సభ జరిగినది.

ఈ కార్యక్రమంలో ఏ.నాగేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాస రెడ్డి, వినయ్‌కుమార్, దౌలా, వెంకటరెడ్డి, పి.వి.శ్రీనివాస్, షకీలా బేగం, ప్రభాకర్, ఎన్.సుందరరావు, జి.శివపూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**కోటలో**

**కలసికట్టుగా వుందాం - సమస్యలపై పోరాడుదాం**

ఉపాధ్యాయ సంఘాలు కలసికట్టుగా సమస్యలపై పోరాటాలకు సిద్ధంకావాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పిలుపునిచ్చారు. కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జనవరి 26న యుటియఫ్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేయనున్నామన్నారు. పెండింగ్‌లో వున్న పిఆర్‌సి బకాయిల చెల్లింపులో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. 2018 జులైలో వచ్చే పిఆర్‌సి అరియర్స్‌ను కూడా తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సర్వీస్‌రూల్స్ అమలు చేసి, నెలవారీ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. స్పెషల్ నోషనల్ ఇంక్రిమెంట్లు విడుదల చెయ్యాలన్నారు. ఎయిడెడ్ టీచర్లకు రెగ్యులర్ జీతాలిచ్చి హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ డిమాండ్ల పరిష్కారం కోసం జనవరి 29న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలవద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ర్యాలీలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బాబురెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి నవకోటేశ్వరరావు, చంద్రశేఖర్, రహంతుల్లా, పేరారెడ్డి, జనార్దన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**సామాజిక కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులను చైతన్యవంత చేయాలి**

పోరాటాలలో ఉపాధ్యాయులందరూ పాల్గొనేవిధంగా ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. జనవరి 28న నెల్లూరులో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య అధ్యక్షత వహించారు. బాలసుబ్రహ్మణ్యం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్వతంత్ర్య కార్యాచరణ ద్వారా, విద్యావికాస వేదిక ద్వారా పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. నెలకొకసారి స్టడీసర్కిల్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోవటానికి యుటియఫ్ ఐక్య ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్యాప్టో ధర్నాలు విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ మహిళా కమిటీలు ఏర్పాటు చేయాలని, మహిళా సదస్సు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, కోశాధికారి వి.వి.శేషులు, కార్యదర్శి ఎ.మురళీధరరావు, జి.వి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత కుటుంబ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలి**

ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్‌సి బకాయిలు వెంటనే విడుదల చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 12న చిత్తూరు జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి అధ్యక్షత వహించారు. బాబురెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ డిఏ విడుదల చేయాలని, హామీ పత్రాల టీచర్ల సమస్యను పరిష్కరించాలని, స్పెషల్ టీచర్ల సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు కేటాయించరాదని కోరారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి కొనసాగితే ఉపాధ్యాయుల నుండి నిరసన ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్. గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29న జరిగే ఫ్యాప్టో ధర్నాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ, గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ, సహాధ్యక్షులు డి.నిర్మల, ఎన్.రవిప్రకాష్, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసులు, పి. ఉదయలక్ష్మి, జిల్లా ఆఫీసు బేరర్లు దండు రామచంద్రయ్య, రఘుపతి రెడ్డి, కె.వరలక్ష్మి, మధుభాగ్యలక్ష్మి, సిపి ప్రకాష్, కె.సదాశివరెడ్డి, పి.ఆర్.మునిరత్నం, నాగభూషణం, కె.శేఖర్, సాంబశివన్, ప్రభాకర్ నాయుడు, చంద్రారెడ్డి, పద్మజ, రమణ, రమేష్, రామోదర్‌శెట్టి, అక్రంభాషా పాల్గొన్నారు.

**కడప జిల్లా**

**పిఎఫ్ జమలలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పరిషత్**

ఉపాధ్యాయుల పిఎఫ్ మొత్తాలను వారి ఖాతాలలో జమ చేయడంలో కడప జిల్లా పరిషత్‌లో నిర్లక్ష్యం వహిస్తున్నారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా ఆరోపించారు. జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే జమ చేస్తున్నారని, షెడ్యూలు తీసుకురావాలని తిప్పుతున్నారని అన్నారు. పిఎఫ్ ఆన్‌లైన్ చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. సమస్య పరిష్కరించక పోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వి సుబ్బరాజు, జిల్లా కార్యదర్శులు మహేష్, మస్తానయ్య, రామాంజనేయులు, సివి రమణ, మండల నాయకులు వెంకట సుబ్బయ్య, కొండయ్య, నాగరాజు, వీరనారాయణ, శివ కుమార్‌రాజు, మురళి, బాబు, వల్లూరు, చెన్నూరు, పెండ్లిమర్రి, సికె దిన్నె, కడప మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీచర్ల ఫ్లాట్లలో ప్రవేశిస్తే క్రిమినల్ కేసులు పెడతాం

కడప జిల్లా పచ్చాపురం గ్రామ పరిధిలోని ఉపాధ్యాయులకు సంబంధించిన ప్లాట్లలో ఇతరులు ప్రవేశిస్తే క్రిమినల్ కేసులు పెడతామని ఉపాధ్యాయుల హౌసింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మీరాజా విలేకరుల సమావేశంలో తెలిపారు. త్వరలో ఈ ప్లాట్లను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, ఎవరు ఈ ప్లాట్ల జోలికి వచ్చినా సహించమని తెలిపారు.

### తప్పుల తడకగా పదోన్నతుల జాబితా

ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కోసం తయారుచేసిన పదోన్నతుల జాబితా తప్పులతడకగా వుందని, అభ్యంతరాల కోసం గడువును పెంచాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి.లక్ష్మీరాజా అన్నారు. కడప డిసిఇబి పోలులో నిర్వహించిన ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయుల ప్రమోషన్లకు అడిక్వసీ ప్రకటించాలని, 2001లో పదోన్నతులు పొందినవారు విధులలో చేరిన తేదీలను విద్యాశాఖ ఉత్తర్వుల ప్రకారం పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి. సుబ్బరాజు, ఐక్యవేదిక నాయకులు గుర్రయ్య, ఎమ్.శివార్జున, ప్రసాద్ రెడ్డి, ఎస్.ఇక్బాల్, రామకృష్ణమూర్తి, ప్రతాప్‌రెడ్డి, పి.చంద్రశేఖర్, సుదర్శన్, పి.చెంచురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

### సూర్యుడు అగ్నిగోళమా? దేవుడా?

ఖగోళశాస్త్ర వేత్తలు సూర్యుని అగ్నిగోళంగా చెబుతుంటే, సూర్య నమస్కారాలు నిర్వహించాలని అశాస్త్రీయమైన విధానాలను పాఠశాలలో ప్రవేశపెట్టటం తగదని యుటియఫ్ కార్యదర్శి బి. లక్ష్మీరాజా అన్నారు. జనవరి 28న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహించడం ఆపేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

విద్యారంగంలో వస్తున్న మార్పులు, ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో నిర్వహించే సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పిలుపునిచ్చారు. జనవరి 7న కర్నూలులోని మాంటిస్సోరి పాఠశాలలో యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల్లో పింఛన్ సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిఎఫ్ఆర్డిఎ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయు లకు సంబంధించి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. పింఛన్ సాధన సమితి చేపట్టే ఆందోళన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాల న్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

అనంతరం జెవివి రాష్ట్ర నాయకులు ప్రొ॥ రామచంద్రయ్య మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపా ధ్యాయులు, విద్యారంగ సమస్యలపై ఈ నెల 29న ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.నరసింహుడు, డి.రామశేషయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, జిల్లా నాయకులు నాగమణి, మాణిక్యం శెట్టి, ఎం.ఐజయ్య, ఎస్ఎం జయరాజు, రవికుమార్, అబ్దుల్ లతీఫ్, వీరనారాయణరెడ్డి, నీలకంఠ, ముర్తుజావలీ, ఇబ్రహీం, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

### జిల్లా ఉద్యమ తరగతులు

జిల్లాస్థాయి ఉద్యమ తరగతులు కర్నూలు జిల్లా బేతంచర్లలో జనవరి 17,18 తేదీలలో జరిగాయి. ప్రిన్సిపాల్‌గా జె.ఎల్లప్ప వ్యవహరించారు. యుటియఫ్ సీనియర్ నాయకులు ఎన్.నర సింహుడు 'సర్వీస్‌రూల్స్', రమేష్ – జాతీయ అంతర్జాతీయ వర్తమాన సామాజిక అంశాలు, జె.సుధాకర్ – సెలవు నిబంధనలు రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ – సంఘనిర్మాణం గురించి బోధించారు.

## అనంతపురం జిల్లా

### విద్యార్థులకు ఉపయుక్తంగా వున్నాయి

యుటియఫ్ ప్రచురించిన ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయని, జిల్లాలో 10వ తరగతి విద్యార్థులందరికీ విద్యాశాఖ ద్వారా అందిస్తామని అనంతపురం జిల్లా కలెక్టర్ వీర పాండియన్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయనను కలిసిన జిల్లా శాఖకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యా శాఖాధికారి జనార్ధనా చార్యులు యుటియఫ్ కృషిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సి.కె.నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి యస్‌వివి రమణయ్య, జిల్లా కార్యదర్శి కోటేశ్వరప్ప, అనిల్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సాయినాధ్ బాబు, నాగేంద్ర, రామకృష్ణ, శ్రీనివాసులు, శేషు, మహబూబ్‌ఖాన్, వెంకటేశులు, నారాయణప్ప, ఎస్ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రచార కేంద్రాలుగా పాఠశాలలను మార్చడం దారుణం

ప్రభుత్వ పథకాల ప్రచార కేంద్రాలుగా పాఠశాలలను మార్చడం దారుణమని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్ అన్నారు. జనవరి 7న అనంతపురంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యుటియఫ్ కార్యవర్గం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించడం సరికాదన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్య మాట్లాడుతూ సిపిఎస్ ఆందోళనలో పెద్దఎత్తున ఉపాధ్యా యులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు సికె నాగేంద్రబాబు, జయ చంద్రారెడ్డి, అనిల్‌కుమార్, కోటేశ్వరప్ప, మారుతీప్రసాద్, రఘు రామయ్య, మాలింగప్ప, రామప్పచౌదరి, నరసింహప్ప, రూత్, సరళ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి సభలు

**తూర్పుగోదావరి జిల్లా**

**ఘనంగా మైనేనికి నివాళులు**

ఐక్యోపాధ్యా పత్రిక తొలి సంపాదకులు మైనేని వెంకటరత్నం సాహిత్యాభిలాషి అని ప్రముఖ కవి కర్రా కార్తికేయ శర్మ అన్నారు. జనవరి 12వ తేదీన రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల యందు అమరజీవి మైనేని వర్ధంతి సభలో ముఖ్య వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ అధ్యక్షతన ఈ వర్ధంతి సభ జరిగింది. సభాధ్యక్షులు వర్మ మాట్లాడుతూ గత సంవత్సరం మైనేని వర్ధంతికి జిల్లాలో కవితల పోటీ నిర్వహించామని, ఈ సంవత్సరం జిల్లా మహాసభల సందర్భముగా నిర్వహించిన కవితల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్నా మన్నారు.

సాహిత్యం- ప్రజా ఉద్యమాలు అనే అంశంపై ఆయన స్మారకోపన్యాసం చేసారు. తొలుత అమరజీవి మైనేని చిత్రపటానికి ఉద్యమ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, పి.పుల్లయ్యలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా చెన్నుపాటి వర్ధంతి సభ**

డిసెంబర్ 22న పి.గన్నవరం ఆదర్శప్రాథమిక పాఠశాల యందు యుటియఫ్ మండలశాఖ అధ్యక్షులు కత్తుల ఆనందరావు అధ్యక్షతన ఉపాధ్యాయ ఉద్యమనేత అమరజీవి చెన్నుపాటి 50వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా విశ్రాంతి ఉపాధ్యాయుల డివిఎస్ఎస్ఎన్ రాజు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్య ఉపాధ్యాయ లోకానికి చేసిన సేవలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ కె.సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కె.శివరామకృష్ణ, గెద్దం ఆనందరావు, సాకా సత్యం, కె.శ్రీనివాస్, జివిఎంఎం గుప్తా, డి.రామకృష్ణ, జి.శ్రీనివాస్, ఎన్. ఏడుకొండలు, బి.చిట్టితల్లి, సిహెచ్.వి.ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ఆంజనేయులు సేవలు చిరస్మరణీయం**

**సంతాప సభలో నాయకులు**

యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా పనిచేసిన కామ్రేడ్ గుత్తుల ఆంజనేయులు ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయ మని వక్తలు కొనియాడారు. జనవరి 13వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ గుత్తుల ఆంజనేయులు సంతాప సభ జిల్లా శాఖ ఆధ్వర్యములో జనవరి 24వ తేదీన ముక్తేశ్వరం నందు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు మరియు జెఏసి సెక్రటరీ జనరల్ ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాయకుడిగా పనిచేస్తూనే తాను పనిచేస్తున్న పాఠశాలకు కూడా పూర్తి న్యాయం చేసిన ఉద్యమ కారుడు ఆంజనేయులన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ జోగా అప్పారావు, యం.విజయగౌరి, టి.వి.జి.జి.ఆర్. చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, ఎ.షరీఫ్, టిజి.వాషింగ్టన్, కె.వి.వి.నాగేశ్వర రావు, జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, ఎన్.అరుణకుమారి, బేతినీడి శ్రీనివాసరావు, జె.సత్యనారాయణ, ఉద్యమ సీనియర్ నాయకులు రెడ్డి వీరాస్వామి, డి.శ్రీరామమూర్తి, అప్పారి ఉమామహేశ్వరరావు, పి.వి.సూర్య నారాయణ, ఆంజనేయులు, గోసంగి బంగార్రాజు, బి.శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**పాలకొల్లులో**

ఎస్ఆర్ పోలిశెట్టి, మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ జనవరి 12న పాలకొల్లు ఎమ్ఎమ్‌కెఎన్ఎమ్ హైస్కూల్‌లో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా హాజరైన జెఏసి సెక్రటరీ జనరల్, యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వామపక్షాలు మినహా మిగిలిన రాజకీయ పార్టీలన్నీ కలిసి సిపిఎస్ తెచ్చాయని రద్దు చేయాల్సిన బాధ్యత కూడా వారిదేనన్నారు. కార్పొరేట్, షేర్ మార్కెట్‌లకు అనుకూల వైఖరిని రాజకీయ పార్టీలు అనుసరిస్తున్నా యన్నారు. ఉపాధ్యాయులు రాజకీయ అవగాహన పెంచుకొని పోరాటాలకు సిద్ధపడాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ విద్యారంగ సమస్యలు-ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారపోస్తోందని అన్నారు. పోలిశెట్టి, మైనేని ఆశయాలను కొనసాగిం చడానికి కార్యకర్తలు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పోలిశెట్టి సమకాలీకుల వి.శ్రీరామమూర్తి, రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, సహాధ్యక్షులు ఎ.కె.వి.రామభద్రం, పూర్వరాష్ట్ర కార్యదర్శి ఎస్.జయ ప్రభ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శులు ఎం.వెంక టేశ్వరరావు, ఎంఐ విజయకుమార్, వై.శంకరుడు, పి.శివప్రసాద్, సిహెచ్ పట్టాభిరామయ్య, ఎస్.రత్నం రాజు, రాష్ట్ర కౌన్సిలర్లు కె.రాజశేఖర్, వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భీమవరంలో**

అమరజీవి ఎస్ఆర్ పోలిశెట్టి వర్ధంతిసభ స్థానిక యుటియఫ్ డివిజన్ కార్యాలయంలో జనవరి 6న జిల్లా కార్యదర్శి సిహెచ్. పట్టాభి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపిమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ఎస్ఆర్ పోలిశెట్టి ఉపాధ్యాయులకు చేసిన సేవలను, జిల్లాలో సంఘ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.ఐ.విజయ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామ రాజు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు విజయ రామరాజు, సుధాకర్, కెఎస్ఆర్‌సిహెచ్ కుమార్, టి.సురేష్, సాయిరాం, డేవిడ్ రాజు, ఎం.రవితేజ, కె.వి.మల్లేశ్వరరావు, ఎం. శ్రీనివాస్, టి.వెంకటేశ్వరరావు, ఎం.రాజేంద్రబాబు, ఎం.శంక ర్రావు తదితరులు బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కృష్ణా జిల్లా**

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార మాసపత్రిక 'ఐక్య ఉపాధ్యాయ' వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు కా॥ మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ జనవరి 12న విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం చెన్నుపాటిభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణ సుందరరావు అధ్యక్షత వహించగా మైనేని వెంకటరత్నం స్మారకోప న్యాసాన్ని ఆలిండియా ఇన్సురెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపా ధ్యక్షులు కె.వేణుగోపాల్ "సంస్కరణలు-ఉద్యోగులు" అనే అంశంపై ప్రసంగించారు. విద్య, వైద్యం, ఇన్సురెన్స్, బ్యాంకింగ్, ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్‌లైన్స్ వంటి రంగాల్లోనూ సామాజిక దృక్పథం పోయి

కమర్షియల్ లాభాపేక్షతో కార్పొరేటైజేషన్ అయిపోవడం భారత దేశ ఆర్థిక విధానాన్ని మంచిది కాదన్నారు. పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు, ఎఫ్ఆర్‌డిఐ బిల్లులు ప్రభుత్వరంగ సంస్థలపై ప్రజలకు నమ్మకం కోల్పోయేట్లు చేస్తున్నాయని, వీటిని ఎదుర్కోవడానికి ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్లు అందరూ కలిసి రావల్సిన అవసరం ఉందని ఆ దిశగా కృషి చేయాలన్నారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ మైనేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యమాన్ని సమైక్యపరిచి నూతన దిశానిర్దేశం చేసి, మధ్య తరగతి ఉద్యోగుల నిజమైన ప్రతినిధిగా నిలబడ్డ యుటియఫ్ అధికార మాసపత్రిక 'ఐక్యఉపాధ్యాయ' 1975 నుంచి1990 వరకూ ప్రధాన సంపాదకునిగా పనిచేసిన అమరజీవి మైనేని అద్వితీయ పాత్ర పోషించారన్నారు. ఉపాధ్యాయ ఉద్యమానికి పత్రికారంగాన్ని ఊతంగా నిలబడడంలో ఆయన ఘనాపాటి అన్నారు. రచయితగా, వక్తగా, ప్రయోక్తగా, ఉద్యమ పాఠాల బోధ కునిగా, ఉపన్యాసకుడిగా, ఆదర్శ వివాహాలకు ఆచార్యులుగా బహుముఖ ప్రజ్ఞాశాలి మైనేని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్.పి. మనోహర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షురాలు కె.భగీరథి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శులు జి.శాంతకుమారి, సీతా రామయ్య, హరనాధరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.శ్రీనివాసరావు, విజయవాడ సిటి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సైదా, కె. శ్రీనివాసరావు, విజయవాడ రూరల్ ప్రధానకార్యదర్శి రత్నకమల్ బాబు, ఉయ్యూరు ప్రధానకార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, ఇబ్రహీం పట్నం ప్రధానకార్యదర్శి రెడ్‌స్టార్, కంచికచర్ల ప్రధానకార్యదర్శి గంగాధర్, పెనమలూరు, ఇబ్రహీంపట్నం, కంకిపాడు, విజయవాడ రూరల్ మండలాలనుంచి యుటియఫ్ కార్యకర్తలు పాల్గొని అమరజీవి మైనేని వెంకటరత్నంకు నివాళులర్పించారు.

**గుంటూరు జిల్లా**

**తెనాలిలో**

ఐక్యఉపాధ్యాయ వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు మైనేని వెంకటరత్నం వర్ధంతి జనవరి 12న తెనాలిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర సహాధ్యక్షు లు ఎన్.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ యుటియఫ్ వాణిని ఉపాధ్యాయుల వద్దకు తీసుకువెళ్ళే విధంగా మైనేని వెంకటరత్నం ఐక్యఉపాధ్యాయను తీర్చిదిద్దారన్నారు. అభ్యుదయ భావాలతో ఉపాధ్యాయులను చైతన్యవంతం చేసే విధంగా రచనలు చేసేవారన్నారు. మైనేని ఆశయాలను కొనసాగించవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వర రావు, ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ పత్రికను ప్రతి ఉపాధ్యాయుని చెంతకు చేరేవిధంగా కృషి చేయాలన్నారు. తొలుత మైనేని చిత్రపటానికి ఐ.డేవిడ్‌రాజు పుష్పమాలతో నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి శాంతారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కేదార్‌నాథ్, సూర్యప్రకాశరావు, కుర్రా శ్రీనివాస రావు, జి.రజనీకాంత్ రెడ్డి, వెలువోలు సుబ్బారావు, సందీప్, స్మిత్, చాన్‌బాషా, విశ్వనాథం, అహమ్మద్ హుస్సేన్, బసవేశ్వరరావు, కెవిఎస్ఎన్ కోటేశ్వరరావు, శివన్నారాయణ, ఎం.ఏసుబాబు, ఉదయ భాస్కర్, అమరభాస్కర్, హరిబాబు, సురేష్, విజయకుమార్, దేవ దాసు, నేతాజి, ఇస్మాయిల్, మరియదాసు, రవి, ఎన్ఆర్‌కె రమేష్, రాంబాబు, పరిశుద్ధరావు, ఆర్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

మైనేని వెంకటరత్నం వర్ధంతి సభను నెల్లూరులో జనవరి 12న నిర్వహించారు. సభకు జిల్లా అధ్యక్షులు ఎమ్.మస్తానయ్య అధ్యక్షత వహించారు. సీనియర్ నాయకులు టి.కొండాచారి మాట్లాడుతూ "ఆచారి కొండా" అని తనని ఆప్యాయంగా పిలిచేవారని, కార్యకర్తలను ఉత్తేజ పరచడంలోను, తర్ఫీదు ఇవ్వడంలోను ఆయనకు సాటిలేరని ఆయనను ఆదర్శంగా తీసుకొని కార్యకర్తలు పనిచేయాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ తమ శీర్షికలు, వ్యాసాల ద్వారా ఐక్యఉ పాధ్యాయను తీర్చిదిద్దారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, కోశాధికారి వివి శేషులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి ఎమ్.సి.అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్, ఆడిట్ కన్వీనర్ వి.వీరేంద్రనాధ్, సీనియర్ కార్యకర్తలు జి.వి.భాస్కర్, సిహెచ్. రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంతోపాటు గూడూరు, కావలి, సూళ్ళూరుపేట, ఆత్మకూరులలో మైనేని వర్ధంతి సభలను నిర్వహించారు.

**కడప జిల్లా**

విద్యా విషయక మాసపత్రికలలో మేటి పత్రికగా ఐక్య ఉపాధ్యాయను తీర్చిదిద్దిన మహావ్యక్తి మైనేని అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా అన్నారు. జనవరి 12న కడపలో మైనేని వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐక్య ఉపాధ్యాయ పత్రికను ఉపాధ్యాయుల కరదీపికగా, విద్యారంగానికి దిక్సూచిగా మార్చిన ఘనత మైనేనికే దక్కుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సుబ్బరాజు మాట్లాడుతూ విద్య కార్పొరేటీకరణ, కాషాయీకరణలను వ్యతిరేకించి మైనేనికి నివాళి అర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్, వై.మస్తానయ్య, యస్.రామాంజనేయు లు, సి.వి.రమణ, రాష్ట్ర కౌన్సిలర్లు కె.గంగన్న, ఏ.డి.దేవదత్తం, పెండ్లి మర్రి, చెన్నూరు మండల శాఖల అధ్యక్షులు నాగేశ్వరరావు, నారాయణ, కె.నరసింహారావు, ఎస్.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**నందికొట్కూర్‌లో**

నందికొట్కూర్‌లో ఐక్యఉపాధ్యాయ ప్రథమ ప్రధానసంపాదకులు మైనేని వెంకటరత్నం వర్ధంతి నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.ముర్తుజావలి మాట్లాడుతూ వక్తగా, ప్రయుక్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా విశేష సేవలందించిన మైనేనిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వై.తిమ్మప్ప, వెంకటేశ్వర్లు, షంషూర్‌కాన్, జాన్‌క్రిసోస్టం, శ్రీనివాసులు, నీలకంఠం, సుధాకర్, రవికుమార్, స్వర్ణలత, కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

మైనేని వర్ధంతి అనంతపురం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎమ్.సుధాకర్ అధ్యక్షతన జనవరి 12న జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రారంభంనుండి 15 సం॥లు ప్రధాన సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించారని, సాటిలేని మేటి పత్రికగా ఐక్యఉపాధ్యాయ ను తీర్చిదిద్దారని అన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులలో ఉద్యమ చైతన్యం కలిగించే విధంగా ఐక్యఉపాధ్యాయను తీర్చిదిద్దిన వ్యక్తి మైనేని అన్నారు. జిల్లా కార్యదర్శి కోటేశ్వరప్ప, అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో కార్పొరేటీ కరణను వ్యతిరేకించాలని, దానికోసం ఐక్య ఉపాధ్యాయ ద్వారా ఉపాధ్యాయులలో స్ఫూర్తి కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఉషారాణి, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, ఓబులేసు, శేషప్ప, జిలాన్, అపెన్నీబులేసు, రామకృష్ణ, కొండప్ప, నాగేంద్ర, సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. అప్‌గ్రేడేడ్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం
**ఆర్‌సి నం.423/ఏపిఎస్ఎస్ఏ/ఏ10/మైనార్టీ/2017 ఎస్‌పిడి; తేది.08.01.2018**
2. మున్సిపల్ టీచర్ల సీనియార్టీ సమస్యలపై వివరణ ఉత్తర్వులు
**మెమో నం.881534/డి1/2017-2 ఎమ్ఏ & యుడి; తేది.30.01.2018**
3. సమైక్యాంధ్ర సమ్మెకాలానికి సంపాదిత సెలవు నిరాకరణ
**మెమో నం.3957/సర్వీస్-II/2015 విద్య; తేది.01.12.2017**
4. పాఠశాల స్థాయిలో నిర్వహించవలసిన రిజిష్టర్లు
**ఆర్‌సి నం.290/A & I/ 2017 సిఎస్ఇ; తేది.03.01.2018**
5. అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహణ గురించి
**ఆర్‌సి నం.31/A & I/ 2017 సిఎస్ఇ; తేది.08.01.2018**
6. అమ్మకు వందనం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా నిర్వహించాలి.
**ఆర్‌సి నం.31/A & I/ 2017 సిఎస్ఇ; తేది.19.01.2018**
7. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నిధులనుండి పాక్షిక ఉప సంహరణకు మార్గదర్శకాలు
**సర్క్యులర్ నం.పిఎఫ్ఆర్‌డిఏ/2018/40/ఎగ్జిట్; తేది.10.01.2018**
8. పిఎఫ్ తదితర ఫండ్స్‌పై వడ్డీరేటు 7.6 శాతానికి తగ్గింపు
**జిఓ ఆర్‌టి నం.96 ఆర్థిక; తేది.24.01.2018**
9. 01.07.2017 నుండి 31.12.2017 వరకు రిటైరైన / మరణించిన వారికి జిఐఎస్ లెక్కింపు పట్టికలు
**జిఓ ఎంఎస్ నం.3 ఆర్థిక; తేది.26.01.2018**
10. యుటియఫ్ బాధ్యులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం
**జిఓ ఆర్‌టి నం.77 జిఏడి; తేది.11.01.2018**
11. ఎయిడెడ్ పాఠశాలల్లో కారుణ్య నియామకాలు
**జిఓ ఎంఎస్ నం.10 విద్య; తేది.25.01.2018**
12. విద్యాశాఖలో సమస్యలు చర్చించడానికి ఎమ్మెల్సీలతో కమిటీ
**జిఓ ఆర్‌టి నం.4 విద్య; తేది.09.01.2018**
13. మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు మీడియంకు సమాంతరంగా ఇంగ్లీషు మీడియం ఏర్పాటు
**ఆర్‌సి నం.29 సిఎస్ఇ; తేది.01.02.2018**
14. ఎయిడెడ్ ఉద్యోగుల వారసులకు ఎయిడెడ్ పాఠశాలల్లోనే కారుణ్య నియామకాలు ఇవ్వాలి.
**జిఓ ఎంఎస్ నం.11 విద్య; తేది.02.02.2018**
15. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెమ్యూనరేషన్ పెంపుదల
**జిఓ ఎంఎస్ నం.7 ఆర్థిక; తేది.02.02.2018**
16. ట్రిపుల్ ఐటిల్లో అక్రమాలపై కమిటీ ఏర్పాటు
**జిఓ ఆర్‌టి నం.15 ఉన్నత విద్య; తేది.02.02.2018**

## పాఠకులకు గమనిక

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించ రాదని పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉత్తర్వులు యధావిధిగా ప్రచురించడా నికి పోస్టల్ డిపార్టు మెంట్ వారికి, రిజిష్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతి పాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం. **- సంపాదకవర్గం**

### ఇన్వర్టర్ బహూకరణ



**ఆగిరిపల్లి :** స్కూల్ అసిస్టెంట్ ఆగిరిపల్లి అనూరాధ కుమారుడు వీర్ల వంశీ వారి తండ్రి వీర్ల రమేష్ జ్ఞాపకార్థం తిరువూరు యుటియఫ్ కార్యాలయానికి రూ.17,000/-ల విలువైన ఇన్వర్టర్‌ను బహూకరించారు. వంశీని స్థానిక యుటియఫ్ నాయకులు అభినందించారు.

### ప్రింటర్-కం-జిరాక్స్ మిషన్ బహూకరణ



**గంపలగూడెం :** యుటియఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి పోతురాజు శోభన్‌బాబు వారి తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం గంపలగూడెం మండల శాఖ కార్యాలయానికి జనవరి 30న ప్రింటర్-కం-జిరాక్స్ మిషన్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.వసంతరావు, ఎం.రవీంద్రబాబు, రాష్ట్ర కౌన్సిలర్ డి.అపర్ణ, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎం.రామ్, ప్రదీప్, ధర్మరాజు, సాంబశివరావు, రాధాకృష్ణ, కృష్ణయ్య, పి.ఏడుకొండలు పాల్గొని శోభన్‌బాబును అభినందించారు.



గుంటూరు జిల్లా తెనాలిలో టిఎస్ఎల్ఎల్ మల్లేశ్వరరావు

## పెన్షన్ సాధన సమితి



చిత్తూరు జిల్లా తిరుపతిలో పి.బాబురెడ్డి



శ్రీకాకుళంలో కలెక్టరేట్ ఎదుట గొంటి గిరిధర్



తూర్పుగోదావరిలో కెఎస్ఎస్ ప్రసాద్

## జిల్లా కార్యవర్గ సమావేశాలు



గుంటూరులో ఎన్.వెంకటేశ్వర్లు



కృష్ణాలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ



విశాఖపట్నంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి



కర్నూలులో కె.సురేష్ కుమార్



తూ॥గో॥ జిల్లా స్టడీసర్కిల్ సమావేశంలో జి.ప్రభాకరవర్మ



పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం(మం)
కె.ప్రమీల, సె॥గ్రే॥ టీచర్ రిటైర్మెంట్
సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-



యుటియఫ్ కృష్ణా జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ పి.రాందేవ్ గారి
పదవీ విరమణ సందర్భంగా విరాళాలు రాష్ట్ర సంఘానికి రూ.10,000/-
కృష్ణా జిల్లా శాఖకు రూ.10,000/-, మచిలీపట్నం పట్టణ శాఖకు రూ.10,000/-



శ్రీ వి.రామకృష్ణ, రిటైర్డ్ హెచ్ఎం
కృష్ణా జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ
రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-



జంద్రాజుపల్లి మోషే, ఎస్‌జిటి, మం.ప.ప్రా.పాఠశాల
ఉప్పుమాగులూరు బల్లికూరవ (మం) ప్రకాశం జిల్లా వారి
పదవీ విరమణ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-



శ్రీ పి.జయరావు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, కలవకూరు,
అద్దంకి (మం), ప్రకాశం జిల్లా వారి కుమారుని (శరత్,వివేదిత)
వివాహ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2,116/-



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత
కొత్తపల్లి శ్రీలక్ష్మి, ఎస్‌జిటి
ఎంపిపి స్కూల్, మల్లవోలు (HW)
గూడూరు (మం), కృష్ణా జిల్లా
రాష్ట్ర సంఘానికి విరాళం
రూ.2000/-

RNI. No. 25433/75 IKYA UPADHYAYA Dt. of Pub. : 07/02/2018 Dt. of Posting : 11,12/02/2018 No.of Pages : 44 Licence No. D/VJ/159/2018-20


విశాఖలో పి.బాబురెడ్డి

## ఫ్యాప్టో ధర్నాలు


పశ్చిమగోదావరిలో షేక్ సాబ్జీ


తూర్పుగోదావరిలో ఐ.వెంకటేశ్వరరావు


ప్రకాశం జిల్లా ఒంగోలు కొమ్మోజు శ్రీనివాసరావు


కర్నూలులో కె.సురేష్‌కుమార్


శ్రీకాకుళంలో గొంటి గిరిధర్


కృష్ణాలో


గుంటూరులో


చిత్తూరులో ధర్నా

## సావిత్రిబాయిపూలే జయంతి సభలు


ప॥గో॥ ఏలూరులో వి.కనకదుర్గ


విజయనగరం జిల్లా రామభద్రపురంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి


నెల్లూరు జిల్లా వాకాడులో రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి


కడప జిల్లా మైదుకూరులో

To, ____________________________________

________________________________________

________________________________________

________________________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawda-02.
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao